RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ | 03 సెప్టెంబర్ 2025 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:79

# ఉచిత కరెంట్ అంటేనే వైఎస్ పేరు గుర్తుకు వస్తుంది

## వైఎస్ రాజశేఖర్ రెడ్డి మెమోరియల్ అవార్డు ల కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి



రుణ మాఫీ చేసి రుణ విముక్తి కల్పించాం
వరి వేస్తే ఊరే అని గత సీఎం అంటే మేం వరి వేస్తే 500 రూపాయల బోనస్ ఇచ్చాం,చివరి గింజ వరకు కొన్నాం
రాష్ట్రం లో ప్రకృతి వ్యవసాయంకోసం ప్రణాళికలు తయారు చేస్తాం
తెలంగాణ లో కరవు,వలసలను నివారించడం కోసం గోదావరి జలాలను తీసుకు రావడానికి వైఎస్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ను చేపట్టారు
నల్గొండ ఫ్లోరైడ్ సమస్య పరిష్కారం కోసం ఎస్ ఎల్ బీ సీ ని వైఎస్ చేపట్టారు
30 కిలో మీటర్ల సొరంగం తవ్విన తర్వాత పనులు ఆపేశారు
ఎస్ ఎల్ బీ సీ ని మా ప్రభుత్వం పూర్తి చేసి రైతుల కలను నెరవేరుస్తుంది
నా జీవిత ఆశయం రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడమేనని వైఎస్ గతం లో ప్రకటించారు
నేను,వైఎస్ షర్మిల రాహుల్ గాంధీ ని ప్రధాని



సమకాలీన రాజకీయాల్లో అధికారం ఉన్నపుడు మిత్రులు గా వస్తారు..అధికారం పోయాక మాయం అవుతారు
చదువుకునే రోజుల నుండిమరణం వరకు వైఎస్ కి కేవీపీ రామచంద్ర రావు తోడు నీడగా నిలబడ్డారు
రైతుల కోసం,వ్యవసాయం దండగ కాదు పండుగ అని చెప్పడానికి వైఎస్ పని చేశారు
కేవీపీ రామచంద్ర రావు లాగా ఉంటానని కొంతమంది నా దగ్గరకి వస్తున్నారు..
ఈ తరానికి ఒకే వైఎస్,ఒకే కేవీపీ ఉంటారు..వారికి ప్రత్యామ్నాయం లేదు
తప్పులను తన ఖాతాలో,మంచిని వైఎస్ ఖాతాలో కేవీపీ వేసే వారు
సర్వం త్యాగం చేయగల గుణం,సమస్యలను ఎదురుకునే శక్తి కేవీపీ కి ఉంది
దేశం లో ఏ రాష్ట్రం లో ప్రభుత్వాలు ఏర్పాటు చేసినా ఉచిత విద్యుత్ ఇవ్వాల్సిందే అన్నట్లుగా వైఎస్ ప్రభావితం చేశారు
ఉచిత విద్యుత్ పైన తొలి సంతకం చేయడం తో పాటు రైతుల విద్యుత్ బకాయి లను,వారి పైన పెట్టిన కేసు లను వైఎస్ రద్దు చేశారు
2 రూపాయల కు కిలో బియ్యాన్ని రూపాయి కె ఇచ్చారు
ఉచిత కరెంట్ అంటేనే వైఎస్ పేరు గుర్తుకు వస్తుంది
ఫీజు రీయంబర్స్ మెంట్,ఆరోగ్య శ్రీ వంటి పథకాలను ఎవరు అధికారం లోకి వచ్చినా కొనసాగించాల్సి వస్తుంది
తెలంగాణ లో 3.10 కోట్ల మందికి ఉచితం గా సన్న బియ్యం ఇస్తున్నాం
ఇందులో వైఎస్ స్ఫూర్తి ఉంది
అధికారం లోకి వచ్చిన 3 నెలలోనే 2 లక్షల రైతు రుణ మాఫీ చేస్తాం
25,35,694 మంది రైతులకు 20,617 కోట్ల
చేయడం కోసం అవిశ్రాంతంగా పని చేస్తాం
వైఎస్ ముఖ్యమంత్రి గా ఉన్నపుడు ప్రతిపక్ష ఎం ఎల్ ఏ గా అసెంబ్లీ లో బడ్జెట్ పైన ప్రభుత్వాన్ని నిలదీశాను
మొదటి సారి ఎం ఎల్ ఏ అయినప్పటికీ నా విమర్శలకు వైఎస్ సభ లో సమాధానం ఇచ్చారు
కోపం అనే నరం తెగిపోయిందని వైఎస్ చెప్పారు
అధికారం లో ఉన్నపుడు అహంకారం లేకుండా ఆలోచన తో ప్రతిపక్షాలకు వైఎస్ సమాధానం చెప్పారు..

# ముఖ్యమంత్రి చేతుల మీదుగా పేదవారి సొంతింటి కల నెరవేరనుంది..

**గిరిజన ప్రాంతమైన బెండలపాడు చారిత్రక ఘట్టం..**
**పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు..**
**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజాబలం ప్రతినిధి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పేదవారి సొంతింటి కల నెరవేరబోతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

మంగళవారం బెడాలపాడు గ్రామంలో జరగబోయే ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల ఏర్పాట్లను గృహనిర్మాణ శాఖ ఎండి వి. పి. గౌతమ్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యతో కలిసి మంత్రి పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మారుమూల గిరిజన ప్రాంతమైన బెండలపాడు గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రావడం ఒక చారిత్రక ఘట్టం. ఇది గ్రామ ప్రజలకు సంతోషకరమైన మరియు గుర్తుండిపోయే రోజు అవుతుంది. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావడానికి జిల్లా యంత్రాంగంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలి అని సూచించారు.

మంత్రి అధికారులు గృహప్రవేశ వేడుకలను పండుగ వాతావరణంలో, అంగరంగ వైభవంగా నిర్వహించాలన్నారు. సభా ప్రాంగణాన్ని పరిశీలించిన అనంతరం, గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దడంలో ఎలాంటి లోటు లేకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై మాట్లాడుతూ మంత్రి తెలిపారు, మా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి గృహనిర్మాణ శాఖను బలోపేతం చేస్తూ, పేదవారికి న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో ఇళ్లను మంజూరు చేస్తున్నాం. లబ్ధిదారుల ఎంపిక నుండి వారి ఖాతాల్లో నిధుల జమ వరకు మొత్తం ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నాం. ఎక్కడైనా అవకతవకలు జరిగినా వాటిని వెంటనే గుర్తించి, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటివరకు కొందరిని సస్పెండ్ చేయడం, కేసులను ఏసీబీకి అప్పగించడం కూడా జరిగింది అని అన్నారు.

ఇందిరమ్మ ప్రభుత్వానికి ఓటు వేసిన వారికే కాకుండా, రాజకీయాలు, కులం, మతం అనే తేడా లేకుండా ప్రతి పేదవానికి సొంతింటి కల నెరవేరేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ పథకం వల్ల జిల్లాలోనే సుమారు 21,500 కుటుంబాల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు గృహప్రవేశాల సందర్భంగా లబ్ధిదారులను ప్రత్యక్షంగా ఉద్దేశించి మాట్లాడి, వారి సంతోషంలో పాలుపంచుకుంటారు అని మంత్రి పేర్కొన్నారు.

గత ప్రభుత్వం గృహనిర్మాణ శాఖను నిర్వీర్యం చేసి, పేదవారి కలలను దెబ్బతీసింది. కానీ మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గృహనిర్మాణ శాఖను తిరిగి బలోపేతం చేసి, లక్షలాది పేదలకు గృహాల కలను నిజం చేసేందుకు కృషి చేస్తున్నాం" అన్నారు.

ఈ మహత్తర గృహప్రవేశ కార్యక్రమానికి జిల్లా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఇంచార్జ్ మంత్రి వాకాటి శ్రీహరి, ఇతర సహచర మంత్రులు, శాసనసభ్యులు పాల్గొంటారని మంత్రి తెలిపారు. ఈ పరిశీలనలో టీజీ ఐడిసి చైర్మన్ మువ్వ విజయ్ బాబు,ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ నుంచి కవిత సస్పెన్షన్... భగ్గుమన్న 'జాగృతి'

**జూబ్లీహిల్స్ జాగృతి కార్యాలయం వద్ద ఉద్రిక్తత**
**హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి, సంతోష్ రావుకు వ్యతిరేకంగా ప్లకార్డులు**
**కవిత ఏ నిర్ణయం తీసుకున్నా వెంటే ఉంటామన్న జాగృతి నేతలు**



బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేయడం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. పార్టీ నుంచి ఆమెను సస్పెండ్ చేస్తున్నట్టు అధికారిక ప్రకటన వెలువడిన వెంటనే, ఆమె మద్దతుదారులు, జాగృతి కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు.

జూబ్లీహిల్స్‌లోని జాగృతి ప్రధాన కార్యాలయానికి భారీ సంఖ్యలో చేరుకున్న కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. 'జై కవితక్క.. జై జాగృతి' అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఇదే సమయంలో, హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి, సంతోష్ రావులకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ పరిణామంతో జాగృతి కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

ఈ సందర్భంగా జాగృతి నేతలు మాట్లాడుతూ, కవితను పార్టీ నుంచి బహిష్కరించడం వల్ల ఆమెకు ఎలాంటి నష్టం జరగదని అన్నారు. తన తండ్రి కేసీఆర్‌పై సీబీఐ విచారణను ఆమె తట్టుకోలేకపోయారని తెలిపారు. చాలా రోజులుగా కవితను పార్టీకి దూరం చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. సామాజిక తెలంగాణ కోసమే కవిత పోరాడుతున్నారని, బడుగు బలహీన వర్గాలు ఆమె వెంటే ఉంటాయని స్పష్టం చేశారు. కవిత ఏ నిర్ణయం తీసుకున్నా తాము కట్టుబడి ఉంటామని తేల్చిచెప్పారు.

మరోవైపు, ఈ తాజా పరిణామాలపై ఎమ్మెల్సీ కవిత తన సన్నిహితులతో సమాలోచనలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. పార్టీ నిర్ణయం నేపథ్యంలో, తన ఎమ్మెల్సీ పదవితో పాటు పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేయాలని ఆమె నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ అంశాలపై స్పష్టత ఇచ్చేందుకు ఆమె మీడియా ముందుకు వచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

ప్రజాబలం

03 సెప్టెంబర్ 2025 బుధవారం

## సాగు ఎంత పెరిగినా.. రైతు జీవితం బాగుపడదా?

వ్యవసాయ రంగంలో వరుస సంస్కరణలు, రైతు కేంద్రిత చర్యలతో ఈ రంగం స్థిరంగా ఎదుగుదల సాధిస్తూ వరి, గోధుమ, మొక్కజొన్న, వేరు సెనగ, సోయాబీన్ వంటి పంటల్లో రికార్డు ఉత్పత్తిని సాధించింది.వ్యవసాయ మాంద్యం, ఆహార కొరతతో ఇబ్బందులు ఎదుర్కొన్న స్వాతంత్ర్యానంతర భారతావని హరిత విప్లవ ప్రభావంతో ఆహార భద్రత సాధించ గలిగింది. అలాగే ఉద్యాన పంటల ఉత్పత్తి, పశు సంవర్ధన, క్షీర విప్లవం, నీలి విప్లవం వలన భారతదేశం గణనీయ అభివృద్ధి సాధించింది. ప్రపంచ పాల ఉత్పత్తిలో 25 శాతం భాగస్వామ్యంతో అగ్ర స్థానంలో, ఆక్వాకల్చర్‌లో మూడవ స్థానంలో భారత్ కొనసాగుతోంది. 2025లో ప్రపంచంలో రెండవ పెద్ద మత్స్య ఎగుమతి దారుగా మారింది. అయితే సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీ నివేదిక ప్రకారం వ్యవసాయం గిట్టుబాటు కాక 76 శాతం మంది రైతులు సాగును వదలి ఇతర ప్రత్యామ్యాయ ఉపాధి మార్గాలలోకి మళ్లాలని భావిస్తున్నారు. ఇందుకు గల కారణాలు.. ప్రస్తుతం వాతావరణంలో మార్పులు, చీడ పీడల వలన దిగుబడులు తగ్గడం, నానాటికీ ఎగబాకుతున్న సాగు ఖర్చులు, పండించిన పంటకు మద్దతు ధర దక్కని పరిస్థితి, భరోసా కల్పించని ప్రభుత్వ విధానాలు, వెంటాడుతున్న రుణ భారం లాంటి కారణాలు దశాబ్దాల తరబడి వేధిస్తుండటంతో రైతాంగం నష్టాల సాగు కొనసాగించలేక కాడి పడేస్తున్నారు. గడచిన మూడు దశాబ్దాలుగా దేశీయంగా సాగు భూముల నికర విస్తీర్ణం 14 కోట్ల హెక్టార్ల దగ్గరే నిలిచిపోయింది. ఇది మరింత తగ్గే అవకాశం ఉంది. ఎన్ఎస్ఎస్ నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా యాభై శాతం రైతులపై సగటున రూ.74 వేల రుణభారం ఉంది. ఆరుగాలం శ్రమిస్తున్నా ఫలితం లేక, అప్పులు తీర్చే దారి కానక గత పదేళ్లలో లక్ష మందికి పైగా అన్నదాతలు బలవన్మరణం పాలయ్యారు. క్షీణిస్తున్న రైతుల ఆదాయాలు, పెరుగుతున్న గ్రామీణ రుణభారం భారతీయ వ్యవసాయాన్ని వెనక్కి లాగుతున్నాయి. భారత్ సంపన్న రాజ్యంగా ఆవిర్భవించాలన్న భారతావని స్వప్నం నిజం కావాలంటే ముందుగా సుమారు 46 శాతం దేశ జనాభాకు ఉపాధి కల్పిస్తున్న సాగు రంగం లాభసాటి కావాలి. సేద్యం లాభదాయకం అవుతున్న కొద్దీ యావద్దేశం ఆర్థికంగా పురోగమిస్తుంది. ఆర్థిక సర్వే ప్రకారం భారత జీవీఏ (స్థూల విలువ జోడింపు)లో వ్యవసాయ, అనుబంధ రంగాల వాటా 2011-12 నుంచి 2023-24 మధ్య 225 శాతానికి పెరిగింది. గత ఐదేళ్లుగా దేశ వ్యవసాయాభివృద్ధి సగటు రేటు 3.5 శాతం. ఆహార ధాన్యాల ఉత్పత్తి కూడా గణనీయంగా పెరిగింది. కానీ రైతుకు ఒరిగింది మాత్రం శూన్యం. భూమి విలువతో పాటు అన్ని రకాల ఖర్చులు లెక్కించి, ఆ మొత్తానికి 50 శాతం అదనంగా కలిపి కనీస మద్దతు ధర ఇవ్వాలన్న స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయకుండా కేవలం కొన్ని పంటలకు మాత్రమే హేతుబద్ధత లేని ఎంఎస్‌పి ప్రకటించి ప్రభుత్వాలు చేతులు దులుపుకుంటున్నాయి. ద్రవ్యోల్బణానికి తగినట్లు రైతుల ఆదాయాలు పెరగలేదని వ్యవసాయ ఖర్చులు, ధరల కమిషన్ తెలిపింది. ఉపాధి కల్పన, గ్రామీణ జీవనోపాధిలో సాగురంగం కీలకంగా ఉన్న వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడం అత్యంత ఆవశ్యకం. వివిధ వ్యవసాయ ఉత్పత్తుల్లో భారతదేశం అగ్రస్థానంలో ఉన్నప్పటికీ హెక్టారుకు వచ్చే సగటు ఉత్పత్తి, ఉత్పాదకతలో మాత్రం అట్టడుగున ఉంది. జన్యు మార్పిడి పంటలు, ఏఐ సాయంతో ఈ పరిస్థితి అధిగమించి అభివృద్ధి చెందిన దేశాలకు దీటుగా సగటు ఉత్పాదకతను సాధించవచ్చు. వ్యవ సాయంలో తాజా ఆవిష్కరణలు, నూతన వ్యవసాయ విధానాలు, ఫలప్రదమైన నూతన వంగడాల అభివృద్ధి వలన ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునే సామర్థ్యం పెరుగుతోంది. అలాగే సాగులో ఖర్చులను, ప్రతికూలతలను తగ్గించడంలో, వనరుల సమర్ధ నిర్వహణలో అవి కీలక పాత్ర పోషిస్తున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ), డేటా విశ్లేషణ ఇప్పుడు వ్యవసాయ రంగాన్ని కూడా విప్లవాత్మకంగా మార్చుతున్నాయి. మహారాష్ట్రలోని బారామతి రైతులు మైక్రోసాఫ్ట్ కంపెనీతో జతకట్టి ఏఐ సాయంతో ప్రయోగాత్మకంగా చేపట్టిన చెరకు సాగు రైతు లోకానికి మార్గదర్శకంగా మారింది. దీని వలన పెట్టుబడి ఖర్చు సగానికి సగం తగ్గిపోగా దిగుబడి 30 శాతం పెరిగింది. అందుకే సాగు రంగంలో సుమారు 90 శాతం ఉన్న చిన్న కమతాలను డిజిటల్ సేద్యంలోకి తీసుకురావాలి. ప్రస్తుత కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగాన్ని ప్రధాన వృద్ధి చోదకాలలో మొదటిదిగా పేర్కొని ప్రత్యేక కేటాయింపులు చేశారు. ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన పథకం ద్వారా దేశంలో వ్యవసాయంలో వెనుకబడిన వంద జిల్లాలలో సేద్యాన్ని అభివృద్ధి చేయడం ద్వారా 1.7 కోట్ల రైతులకు సహాయపడాలని, వీటి పరిధిలోకి రాని వర్షధార సేద్య ప్రాంతాలకు సాగునీటి సరఫరా, ఆధునిక సాంకేతికతలను అందించడం ద్వారా పంట దిగుమతులను పెంచాలని ప్రభుత్వం లక్ష్యిస్తోంది. దేశీయంగా డెబ్బై రకాలకు పైగా పంటల సాగుకు వీలున్నప్పటికీ 85శాతం భూముల్లో ఇరవై రకాలనే పండిస్తున్నారు. ప్రభుత్వం సాగు పరిశోధనలపై వెచ్చించే ప్రతి రూపాయికి రూ.13.85 ప్రతిఫలం వస్తుందని అనేక అధ్యయనాలు చాటాయి. అయినప్పటికీ ఈ రంగంపై ప్రభుత్వ ఖర్చు తక్కువే. ఏటా రూ.5 లక్షల కోట్ల చొప్పున రానున్న ఐదేళ్లు నిధులు కేటాయిస్తే గాని నిజమైన అభివృద్ధి సాకారమై గ్రామీణుల జీవితాలు మెరుగుప డవన్న ఆర్థిక వేత్తల సూచనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. వ్యవసాయంలో నూతన ఆవిష్కరణలు, నాణ్యమైన పరిశోధనలు, రైతు మద్దతు, పర్యావరణానికి అనుకూలమైన విధానాలతోనే భారతదేశం సమ్మిళిత అభివృద్ధి సాధించి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోగలదు.

# అర్హులైన నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్లు

## మంత్రి గడ్డం వివేకానంద





ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 : అర్హులైన నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్లను అందించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండలం రామకృష్ణాపూర్ ప్రాంతంలో గల ఆఫీసర్స్ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, అధికారులతో కలిసి హాజరై లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్ల పట్టాలను అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్ల పట్టాలు అందజేయడం జరిగిందని తెలిపారు.ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా అర్హులకు అందని రేషన్ కార్డులను ప్రభుత్వం అందించిందని,500 రూపాయలకు రాయితీ సిలిండర్,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు.రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా పథకంలో 20వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేసి పంట సాగుకు ముందే పెట్టుబడి సాయం అందించడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా జిల్లాలో అందుబాటులో ఉందని,సాగు దశకు అనుగుణంగా రైతులకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఫర్టిలైజర్ డీలర్లు రైతులకు కార్యచరణ ప్రకారం యూరియా, ఇతర ఎరువులను అందించాలని, రైతులకు విక్రయించిన వాటికి సంబంధించి రసీదులు చారి చేయడంతో పాటు రికార్డులు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.జిల్లాలో ఇటీవల అక్రమ రవాణా జరుగుతున్న వాహనాన్ని పట్టుకొని కేసులు నమోదు చేయడం జరిగిందని,ఫర్టిలైజర్ డీలర్లు నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులు,సాగు చేస్తున్న భూమి వివరాలు,ఆధార్ అనుసంధానం ప్రకారం అధిక మొత్తంలో యూరియా,ఇతర ఎరువుల కొనుగోలు చేసినట్లయితే వివరాలపై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందని తెలిపారు. రెండు పడక గదల ఇండ్లను అర్హులకు మాత్రమే అందిస్తామని,ఉద్యోగులు,ఇండ్లు కలిగిన వారు,అనర్హులకు కేటాయించడం జరుగదని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు రాని అర్హులైన వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో మాత్రమే ఇల్లు నిర్మించుకోవాలని,బిల్లులు మంజూరు చేసేందుకు సులభతరం అవుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 3 వేల ఇందిరమ్మ ఇండ్లకు 1 లక్ష రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. అనంతరం 230 మంది లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా భీమారం మండల కేంద్రానికి చెందిన తగరపు కావ్య కు మంజూరు చేసిన 10 లక్షల రూపాయల విలువ గల సంచార చేపల విక్రయ వాహనం ప్రారంభించారు. ఇందులో 6 లక్షల రూపాయలు ప్రభుత్వం రాయితీ అందించగా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 4 లక్షల రూపాయల స్వయం సహాయక సంఘాల రుణ సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు.

# మహోన్నత ఆశయంతోఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం



ప్రజా ప్రభుత్వం మహోన్నత ఆశయంతో మానవీయకోణంలో, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల భారీ సంక్షేమ పథకం విజయవంతం చేసేందుకు రాష్ట్రంలోని సిమెంటు, స్టీలు పరిశ్రమలు భాగస్వాములు కావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కోరారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తో కలిసి సిమెంటు, స్టీలు పరిశ్రమల యజమానులు, అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. 22,500 కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించి ఇప్పటికే రాష్ట్రంలో వేగంగా ఇళ్ల నిర్మాణం చేస్తుందని తెలిపారు. స్టీలు సిమెంటు పరిశ్రమలను ఈ రాష్ట్రంలో ఎంతగానో ప్రోత్సహించాం మానవీయ కోణంలో ఆలోచించి ఇందిర ఇళ్ల నిర్మాణానికి స్టీలు, సిమెంటు ధరలు తగ్గించి, భారీ బవంతుల నిర్మాణానికి ఏ విధమైన నాణ్యతతో సిమెంటు, స్టీలు సరఫరా చేస్తారో అందుకు ఏమాత్రం నాణ్యతలో రాజీ పడకుండా ఇందిరమ్మ ఇళ్లకు సిమెంటు, స్టీలు అందించాలని తెలిపారు. పేద కుటుంబాలకు సంబంధించిన సంక్షేమ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత అంటే 10 సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో అమలు అవుతుంది, రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములై చేయూతనివ్వాలని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. పెద్ద , చిన్న అనే అంతరం లేకుండా కంపెనీలన్నీ ఒకే ధరకు సిమెంటు, స్టీలు సరఫరా చేయాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. రాష్ట్రంలో పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నాం, ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పరిశ్రమలు హైదరాబాద్ తో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిస్తున్నాయి భవిష్యత్తులో రాష్ట్రంలో సిమెంటు, స్టీలు ఉత్పత్తులకు భారీ డిమాండ్ ఏర్పడుతుంది, రాష్ట్రంలో సిమెంటు, స్టీలు పరిశ్రమల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని తక్కువ ధరకు, నాణ్యతతో కూడిన సిమెంటు, స్టీలను సరఫరా చేయాలని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో ప్రభుత్వ పథకాలకు సిమెంటు కంపెనీలు అందిస్తున్న ధరను సమావేశంలో మంత్రులు సమీక్షించారు.

4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సుమారు 50 లక్షల మెట్రిక్ టన్నుల సిమెంటు, 27.75 లక్షల మెట్రిక్ టన్నుల స్టీలు అవసరం అవుతుందని అధికారులు పరిశ్రమల యజమానులు, నిర్వాహకులకు వివరించారు.

ప్రభుత్వం మానవీయ కోణంలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రోత్సహం అందించే అవకాశం కలగడం అదృష్టంగా భావిస్తున్నామని సిమెంటు, స్టీలు కంపెనీల యజమానులు, ప్రతినిధులు తెలిపారు. పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో వీలైనంత త్వరగా స్టీలు, సిమెంటు పరిశ్రమల యాజమాన్యాలు, ప్రతినిధులు సమావేశమై ధరలు ఫైనల్ చేస్తామని కంపెనీల ప్రతినిధులు తెలిపారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# బ్యాడ్మింటన్ కేవలం ఆట కాదు, జీవిత పాఠం

### సవాళ్లను ఎదుర్కొనేలా స్ఫూర్తిని నింపే ఉత్తమ గురువు

### గ్లోబల్ స్పోర్ట్స్ హబ్ గా తెలంగాణ

### "యోనెక్స్-సన్ రైజ్ 79వ సౌత్ జోన్ ఇంటర్ స్టేట్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ - 2025" ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు






బ్యాడ్మింటన్ కేవలం ఒక ఆట మాత్రమే కాదని, జీవితానికి ఎన్నో పాఠాలను నేర్పే ఉత్తమ గురువు అనిరాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (బీఏటీ) అధ్యక్షుడు శ్రీధర్ బాబు అన్నరు. రంగారెడ్డి జిల్లా కన్హా శాంతివనంలోని హార్ట్‌ఫుల్‌నెస్ గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో బీఏటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "యోనెక్స్ - సన్ రైజ్ 79వ సౌత్ జోన్ ఇంటర్ స్టేట్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ - 2025" ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. కోర్టులో పడిన ప్రతిసారీ లేచి నిలబడే షటిల్ జీవితంలో మనకు ఎదురయ్యే సవాళ్లను అధిగమించడానికి మనకు గొప్ప స్ఫూర్తినిస్తుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ప్రకాష్ పదుకొనె, పుల్లెల గోపీచంద్, పీవీ సింధు, సైనా నెహ్వాల్, సాత్విక్, చిరాగ్, శ్రీకాంత్ వంటి దిగ్గజ క్రీడాకారులు బ్యాడ్మింటన్లో మన దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటారని కొనియాడారు. అలాంటి గొప్ప క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని కేవలం పాయింట్ల కోసం మాత్రమే కాకుండా, దేశం కోసం ఆడాలని యువ క్రీడాకారులకు సూచించారు. మీ క్రమశిక్షణే అసలైన కోచ్ అని, నిరంతర పరిశ్రమే అసలైన స్పాన్సర్ అని, ఆత్మ విశ్వాసం, గెలవాలనే పట్టుదలే మీ అసలైన బలం అని వారికి మార్గ నిర్దేశం చేశారు. తెలంగాణను గ్లోబల్ స్పోర్ట్స్ హబ్ గా మార్చేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. అత్యుత్తమ క్రీడాకారులుగా ఎదిగేందుకు అవసరమైన అన్ని రకాల ప్రపంచ స్థాయి సౌకర్యాలను రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే కె.శంకరయ్య, టీయూఎఫ్ఐడీసీ ఛైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి, బీఏటీ ప్రధాన కార్యదర్శి, బ్యాడ్మింటన్ నేషనల్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

# జనవరి నుంచి క్వాంటమ్ సేవలు

అమరావతి, సెప్టెంబర్ 2, ఏపీలో తొలి క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు కానుంది. అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌లో ఐబీఎం క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చదరపు అడుగుకు రూ.30 అద్దె చొప్పున ఐబీఎంకు కేటాయిస్తూ ప్రభుత్వ ఐటీ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్న ప్రభుత్వం.. ప్రభుత్వ సంస్థగా దీనిని ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దే దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందులో భాగంగా అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటు కోసం సీఆర్డీఏ ఇప్పటికే 50 ఎకరాల స్థలం కూడా కేటాయించింది. ప్రభుత్వ సంస్థగా అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ (ంఖిఅఅ) ఏర్పాటు కానుంది. తాజాగా ఏక్యూసీసీలో ఐబీఎం క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చదరపు అడుగుకు రూ.30లు అద్దె చెల్లించేలా ఏపీ ప్రభుత్వం రాయితీపై ఐబీఎం సంస్థకు భూములు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. దీనికి బదులుగా ఐబీఎం సంస్థ 4 ఏళ్ల పాటు ఏడాదికి 365 గంటల ఫ్రీ కంప్యూటింగ్ టైమ్‌ను ప్రభుత్వానికి కేటాయించనుంది.ఈ కంప్యూటింగ్ టైమ్‌ను ప్రభుత్వ సంస్థలు, విద్యాపరమైన అంశాలకు కేటాయిస్తారు. ఈ మేరకు ఏపీ ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్.. తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు అమరావతి క్వాంటం వ్యాలీ లో 2000 చదరపు అడుగుల్లో.. 133 క్యూబిట్, 5కె గేట్స్ క్యాంటం కంప్యూటర్‌ను ఐబీఎం సంస్థ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. మరోవైపు అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌లో వివిధ శాఖల అధికారులను బోర్డు డైరెక్టర్లుగా ప్రభుత్వం నియమించింది. అమరావతిని టెక్నాలజీ హబ్‌గా మార్చా?లనే ఉద్దేశంతో అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్నారు.రూ.4,000 కోట్లతో అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. 2026 జనవరి నాటికి క్వాంటం వ్యాలీ కార్యకలాపాలు ప్రారంభించేలా ప్రణాళికలు రచిస్తున్నారు. దీని ద్వారా 15 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. జాతీయ క్వాంటం మిషన్‌లో భాగంగా అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్నారు. ఇందులో ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలు ప్రభుత్వానికి సహకారం అందించనున్నాయి. ఎల్‌అండ్‌టీ సంస్థ మౌలిక సదుపాయాలు కల్పిస్తే.. హైబ్రిడ్ కంప్యూటింగ్ సొల్యూషన్లు, క్యాంటం కంప్యూటింగ్ సేవలను టీసీఎస్ అందిస్తుంది. ఐబీఎం సంస్థ దేశంలోనే అత్యంత వేగవంతమైన క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుచేస్తుంది.

# ఆడుదాం ఆంధ్రలో 40 కోట్లు లూటీ

తిరుపతి, సెప్టెంబర్ 2, మాజీ మంత్రి రోజా( అరెస్టు తప్పదా? వారం రోజుల్లో ఆమె అరెస్టు ఉంటుందా? కూటమి నేతలు చెబుతున్న మాటల్లో నిజం ఎంత? ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో ఇదే చర్చ నడుస్తోంది. శాప్ చైర్మన్ గా ఉన్న రవి నాయుడు అనే నేత రోజా అరెస్టు ఉంటుందని ప్రకటన చేశారు. వారం రోజుల్లో ఆమె అరెస్టు తప్పదని ఆయన చేసిన ప్రకటన ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. వైసిపి హయాంలో జరిగిన 'ఆడుదాం ఆంధ్రా' పోటీల్లో భారీ అవినీతి జరిగిందన్నది కూటమి ప్రభుత్వం అనుమానం. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే దీనిపై విజిలెన్స్ విచారణ కూడా చేపట్టింది. అన్ని జిల్లాల నుంచి వివరాలు సేకరించింది. అయితే పోటీల నిర్వహణ, క్రీడాకారుల నజరానాలు, క్రీడా పరికరాలకు కొనుగోళ్లలో భారీ అవకతవకలు జరిగినట్లు విచారణలో తేలింది. దీనికి బాధ్యులను చేస్తూ మాజీమంత్రి ఆర్కే రోజాతో పాటు అప్పటి శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి చుట్టూ ఉచ్చు బిగించే ప్రయత్నంలో ఉంది కూటమి. తప్పకుండా మాజీ మంత్రి రోజా అరెస్టు ఉంటుందని ఎప్పటినుంచో ప్రచారం ఉంది. అయితే ఇప్పుడు ఆ సమయం ఆసన్నం అయినట్లు తెలుస్తోంది. దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో విచారణ పూర్తయింది. 40 కోట్ల రూపాయల అవినీతి జరిగినట్లు విజిలెన్స్ ఎంక్వైరీలో తేలినట్లు సమాచారం.అయితే మహిళా నేతగా ఉన్న రోజా అరెస్టు విషయంలో కూటమి ప్రభుత్వం అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే వైసిపి హయాంలో చాలా దూకుడుగా ఉండేవారు రోజా. నోటికి ఎంత వస్తే అంత మాట్లాడేవారు. ఈ క్రమంలోనే ఆమెపై ఒక రకమైన నెగిటివ్ ప్రభావం కూడా ఉంది. ఆమె తీరుపై ప్రజల్లోనే భిన్నాభిప్రాయం ఉంది. అందుకే ఆమె అరెస్టు విషయంలో ఎటువంటి ఇబ్బందులు వచ్చే అవకాశం లేదని.. ప్రజల్లో నెగిటివ్ అనేది ఉండదని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అయితే రోజా అరెస్టు జరిగితే వైసిపి దానిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సిద్ధపడుతోంది. కానీ కూటమి ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రాలో ప్రతి జిల్లాలో జరిగిన అవినీతిని పక్కా ఆధారాలతో బయట పెట్టేందుకు అన్ని రకాల సన్నాహాలు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.వాస్తవానికి తన విషయంలో అరెస్టు ఉండదని రోజా భావించారు. మహిళా నేతగా తనవరకు వస్తే కూటమి ప్రభుత్వంపై నెగిటివ్ వస్తుందని అంచనా వేసుకున్నారు. కానీ ఆడుదాం ఆంధ్రాలో రోజా అవినీతిని కళ్లకు కట్టినట్లు ఆధారాలతో చూపించి.. అరెస్టు చేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది.

అయితే విజిలెన్స్ నివేదికను ఆధారంగా చేసుకుని ఏసీబీ కేసు నమోదు చేసి అరెస్టు చేస్తారా? లేకుంటే సిఐడి ద్వారా అరెస్టుకు చర్యలు తీసుకుంటారా? అనేది తెలియాల్సి ఉంది. రోజాను అరెస్టు చేయాలంటే ముందుగా గవర్నర్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే ఆమె మాజీ మంత్రి కాబట్టి. అయితే రోజా విషయంలో కొద్ది రోజులపాటు ప్రభుత్వం ఆలోచన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

## రేవంత్ మాట వరుసకు అన్నారా? సీరియస్ అన్నారా ?

## సోషల్ మీడియాలో వైసీపీ లోల్లి

విజయవాడ, సెప్టెంబర్ 2, హైదరాబాద్ తెలంగాణకు అడ్వాంటేజ్ అయితే.. ఏపీకి అమరావతి లయబులిటీ అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. ఏపీలో ఉన్న పోటీ వాతావరణంపై మాట్లాడుతూ ఆయనీ వ్యాఖ్యలు చేశారు. అలాగే చంద్రబాబు చాలా సీనియర్ అన్న అర్థంలో వ్యాఖ్యలు చేశారు. అలాగే నారా లోకేష్ చాలా జూనియర్ అని... తన వయసు కూడా తనకు అడ్వాంటేజ్ అని రేవంత్ రెడ్డి ఇంటర్వ్యూలో చెప్పారు. రేవంత్ ఇంటర్వ్యూలోని మిగతా అంశాలు పెద్దగా వైరల్ కాలేదు కానీ ఈ క్లిప్ మాత్రం వైరల్ అయింది.అమరావతి విషయంలో ఎప్పటికప్పుడు పూర్తి స్థాయిలో వ్యతిరేకంగా ఉండే వైసీపీ ఈ అవకాశాన్ని అంది పుచ్చుకుంది. అమరావతి ఏపీకి లయబలిటీ అని రేవంత్ కూడా చెప్పారని ప్రచారం చేస్తున్నారు. అదే సమయంలో చంద్రబాబు వయసు అయిపోయిందని.. లోకేష్ మరీ జూనియర్ అని కూడా చెబుతున్నారు. వైఎస్ఆర్‌సీపీ సోషల్ మీడియా కార్యకర్తలందరూ ఈ వీడియోను వైరల్ చేస్తున్నారు. అమరావతి విషయంలో రేవంత రెడ్డి వ్యాఖ్యలు చేయడాన్ని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కూడా జీర్ణించుకోలేకపోతున్నారు. కారణం ఏదైనా రేవంత్ రెడ్డి అంటే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కాస్త అభిమానం చూపిస్తారు. సోషల్ మీడియాలో తెలంగాణలో ఏ లీడర్ కు మద్దతు పలకాల్సిన ప్రస్తావన వస్తే ఖచ్చితంగా రేవంత్ కే మద్దతు పలికేవారు. అలాంటిది ఇప్పుడు ఆయన అమరావతిపై అవసరం లేకపోయినా వ్యాఖ్యలు చేయడం, చంద్రబాబు , లోకేష్ పై నా వ్యాఖ్యలు చేయడం జీర్ణించుకోలేకపోతున్నారు. అమరావతికి వాతావరణం అనుకూలం కాదని రేవంంతత్ అన్నారు. అమరావతికి తుపాన్లు వస్తాయి హైదరాబాద్ కు రావని రేవంత్ ఉద్దేశం కావొచ్చున్న అభిప్రాయం వినిపిస్తోంది. అయితే తాపునులు వచ్చే ప్రాంతాలలో నగరాలు అభివృద్ధి చెందవా అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఈ వివాదం ఇంతటితో ఆగిపోతుందా.. ఆయా పార్టీల నేతలు కూడా జోక్యం చేసుకుని పెద్దది చేసుకుంటారా అన్నది ఇప్పుడు రాజకీయవర్గాలకూ ఆసక్తికరంగా మారిన అంశం.

# సొంతంగా నేతలను ఎన్నుకొనే ప్రయత్నం

విజయవాడ, సెప్టెంబర్ 2, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మరోసారి అధికారంలోకి వస్తామని భావిస్తున్నారు. ఆయనకు జిల్లాల పర్యటనలో వచ్చి స్పందన చూసి మరోసారి అధికారం తనదేనని భావిస్తున్నారు. ఈసారి సర్వేలను నమ్ముకున్నట్లు కనిపించడం లేదు. సర్వేలు, ఐప్యాక్ వంటి సంస్థల వంటి వాటిని నమ్ముకుని నట్టేట మునిగామని జగన్ బలంగా విశ్వసిస్తున్నారు. అందుకే సొంతంగా తానే జగన్ నియోజకవర్గాల నేతలను ఎంపిక చేసే విషయంపై దృష్టిపెట్టారు. అయితే జగన్ పై కోటరీ ప్రభావం ఎక్కువగా ఉంటుందని ఇప్పటికీ పార్టీలో విమర్శలు వినిపిస్తున్నాయి. జగన్ ఓటమి తర్వాత కూడా కోటరీ నుంచి బయట పడలేకపోతున్నారని కొందరు నేతలు బాహాటంగానే చెబుతున్నారు. కోటరీని వదిలి వాస్తవ విషయాలను తెలుసుకుని అందుకు అనుగుణంగా నియోజకవర్గాలకు నాయకత్వాలను ఎంపిక చేయాలని కోరుతున్నారు.ముందుగా కార్యకర్తల అభిప్రాయాన్ని తెలుసుకోవాలని కూడా అనేక మంది నేతలు కోరుతున్నారు. నేతలు చాలా మంది ఓటమి తర్వాత ఏడాది నుంచి నియోజకవర్గాల్లో ఉండటం లేదు. కార్యకర్తలకు కూడా అందుబాటులో ఉండటం లేదు. దీంతో గత ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయిన నాయకులపై కార్యకర్తలు గుర్రుగా ఉన్నారు. ఐదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పటికీ తమను పట్టించుకోని నేతలు, ఓటమి తర్వాత కూడా తమకు అందుబాటులో ఉండటం లేదని క్యాడర్ అనేక నియోజకవర్గాల్లో అసంతృప్తిగా ఉంది. అయితే కూటమి పార్టీలను వ్యతిరేకిస్తూ, జగన్ పై అభిమానంతోనే ఇంకా జెండా పట్టుకుని ఉన్నామని, స్థానిక నేతలను చూసి కాదని సోషల్ మీడియాలో వారు పోస్టులు పెడుతున్నారు. వైఎస్ జగన్ కూడా నేతలను దగ్గరకు తీసుకుంటే కార్యకర్తలు దూరమయ్యే అవకాశాలున్నాయి. ఎందుకంటే స్థానిక నాయకత్వంపై క్యాడర్ కు నమ్మకం లేకపోగా బాగా అసంతృప్తి ఉంది. కోటరీ మాత్రం గత ఎన్నికల్లో పోటీ చేసిన వారినే ఇన్ ఛార్జులుగా నియమించాలని, వారికే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వాలని వత్తిడి తెస్తే మళ్లీ మోసం వస్తుందన్న కామెంట్స్ రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం జగన్ చేయాల్సింది కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటుచేయడం. వారిని సముదాయించడం. తిరిగి వారిని ఉత్తేజపర్చడం. ఇప్పటికే వైసీపీ సోషల్ మీడియా ఒకింత యాక్టివ్ అయింది. అయితే క్యాడర్ మరింతగా పార్టీ కోసం పనిచేయాలంటే జగన్ నేతలతో కాదు.. క్యాడర్ తో మమేకం కావాలని అంటున్నారు. మరి జగన్ ఈ దిశగా ఆలోచన చేస్తారా? లేదా? అన్నది చూడాలి.

## 12 గంటల పాటు తిరుమల శ్రీవారి ఆలయం మూసివేత

చంద్రగ్రహణం కారణంగా సెప్టెంబర్ 7వ తేదీ సాయంత్రం 3.30 నుంచి మరుసటిరోజు తెల్లవారుజామున అనగా సెప్టెంబర్ 8వ తారీఖు 3 గంటల వరకు తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయాన్ని సుమారు 12గం పాటు మూసివేయనున్నారు.సెప్టెంబర్ 7వ తేదీ ఆదివారం రాత్రి 9.50 గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమై సెప్టంబర్ 8న సోమవారం వేకువజామున 1.31 గంటలకు పూర్తవుతుంది. సాధారణంగా గ్రహణ సమయానికి 6 గంటల ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీ. సెప్టంబర్ 8న ఉదయం 3 గంటలకు సుప్రభాతంతో ఆలయ తలుపులు తెరిచి శుద్ధి, పుణ్యహవచనం నిర్వహిస్తారు. అనంతరం తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహించనున్నారు. కాగా ఉదయం 6 గంటలకు శ్రీవారి దర్శనం భక్తులకు పునః ప్రారంభవుతుంది.సెప్టంబర్ 7న ఆర్జితసేవలు రద్దుచంద్రగ్రహణం కారణంగా సెప్టంబర్ 7వ తేదీ ఆదివారం ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

# 7న గ్రహణం...ఆలయాల మూసివేత

తిరుమల, సెప్టెంబర్ 2, ఈ నెలలో రెండవ చివరి చంద్ర గ్రహణం ఏర్పడనుంది. ఈ గ్రహణం భారత దేశంలో కనిపించనున్న సంగతి తెలిసిందే. దీంతో గ్రహణ సూతక కాలం ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం భక్తుల కోసం ఒక కీలక ప్రకటన చేసింది. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సెప్టెంబర్ 7, 2025న చంద్రగ్రహణం కారణంగా మూసివేయబడుతుందని టీటీడీ ప్రకటించింది. ఆలయ పరిపాలన ప్రకారం సెప్టెంబర్ 7న మధ్యాహ్నం 3:30 గంటలకు శ్రీవారి ఆలయం ముసివేయనున్నారు. చంద్ర గ్రహణం వీడి ఆలయాన్ని సంప్రదాయం ప్రకారం శుద్ధి కర్మలను చేసిన తర్వాత సెప్టెంబర్ 8, 2025న తెల్లవారుజామున 3:00 గంటలకు తిరిగి తెరవనున్నట్లు ప్రకటించారు.హిందూ సంప్రదాయాల ప్రకారం సూర్య, చంద్ర గ్రహణాల సమయంలో దేశవ్యాప్తంగా ఉన్న దేవాలయాలు మూసివేస్తారు. ఎందుకంటే గ్రహణ సమయం పూజలు నిర్వహించడానికి అశుభకరమైనదిగా భావిస్తారు. భారతదేశంలోని పవిత్ర ఆధ్యాత్మిక క్షేత్రంలో ఒకటైన తిరుమల తిరుపతి ఆలయం ఈ ఆచారాన్ని ఖచ్చితంగా పాటిస్తుంది. ఈ కాలంలో ఆలయంలో శ్రీవారి దర్శనం, అన్ని రకాల సేవలు నిలిపివేయబడతాయి. చంద్రగ్రహణం ముగిసిన తర్వాత? ఆలయ పూజారులు పుణ్యహవచనం (శుభ్రపరిచే ఆచారాలు), ఇతర వేద ఆచారాలను నిర్వహించి భక్తుల కోసం ఆలయాన్ని తిరిగి తెరుస్తారు. గ్రహణం తర్వాత శుద్ధి కర్మలు పూర్తయిన వెంటనే ఆలయంలో అన్ని సాధారణ సేవలు, దర్శనాలు తిరిగి ప్రారంభమవుతాయి.తిరుమల ఆలయం ముసి వేయనున్న నేపథ్యంలో ఈ సమయంలో శ్రీవారి దర్శనం కోసం ఏర్పాటు చేసుకున్న వేలాది మంది భక్తులపై ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు. సవరించిన సమయాలకు అనుగుణంగా యాత్రికులు తమ దర్శనాలను తిరిగి షెడ్యూల్ చేసుకోవాలని, అందుకోసం అధికారిక వెబ్ ని సందర్శించి ఆలయ దర్శన సమయం గురించి సమాచారం తెలుసుకోవాలని అధికారులు కోరారు. సెప్టెంబర్ 8 తెల్లవారుజామున భారీ సంఖ్యలో భక్తులు శ్రీవారి దర్శనం కోసం వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్న టీటీడీ సిబ్బంది అందుకు అనుగుణంగా ప్రత్యేక చర్యలు తీసుకునేందుకు సిద్ధం అవుతుందని ఆలయ అధికారులు చెప్పారు,తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర ఆలయం ప్రపంచంలోనే అత్యధికంగా భక్తులు సందర్శించే పుణ్యక్షేత్రాలలో ఒకటిగా ఉంది. ప్రతి నెలా లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. గ్రహణ సమయంలో తాత్కాలికంగా ఆలయం మూసివేయడం వలన అసౌకర్యం కలిగినప్పటికీ ఆలయ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడటానికి ఈ చర్యలు చాలా కీలకమని అధికారులు చెబుతున్నారు. సెప్టెంబర్ 7 వ తేదీ 2025 చంద్రగ్రహణం భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో కనిపిస్తుంది. దేశవ్యాప్తంగా అనేక ఇతర దేవాలయాలు కూడా గ్రహణ సమయంలో ఆలయాలను మూసివేస్తారు.

# పవన్ జాతీయ ఆలోచనలు..

# సోషల్ మీడియాలో సెటైర్లు

కాకినాడ, సెప్టెంబర్ 2, జనసేన పార్టీ జాతీయ పార్టీ అవుతుందని ప్రకటించి పవన్ కల్యాణ్ మరో బీఆర్ఎస్ గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నట్లే ఉంది. కేసీఆర్ కూడా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలోకి వచ్చి తర్వాత అత్యాశతో జాతీయ పార్టీగా మార్చారు. తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్రసమితిగా పేరు మార్చి 2023 ఎన్నికల్లో చేతులు కాల్చుకున్నారు. జనం ఓడించారు. ఇప్పుడు పవన్ కల్యాణ్ కూడా ముందు ఆంధ్రప్రదేశ్ లో పార్టీని విస్తరణపై దృష్టి పెట్టాల్సిన సమయంలో పవన్ కల్యాణ్ కూడా తాను జాతీయ పార్టీ అవుతుందని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో సెటైర్లు వినిపిస్తున్నాయి. అసలు కొన్ని జిల్లాల్లో పార్టీకే దిక్కులేని పరిస్థితుల్లో జాతీయ పార్టీగా ఎలా మారుతుందని ప్రశ్నిస్తున్నారు. పవన్ కల్యాణ్ జనంలోకి పెద్దగా వెళ్లలేరు. ఆయనకు అభిమానుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఆయన మిగిలిన రాజకీయ పార్టీల అగ్రనేతల తరహాల్లో రోడ్ షోలు, ప్రజల్లోకి వెళ్లడం వంటివి చేయలేరు. ఆయనను తాకాలని ఫ్యాన్స్ తపించిపోతుంటారు. గతంలోనూ అనేక సమయంలో పవన్ కల్యాణ్ జనంలోకి వచ్చినప్పుడు ప్రమాదాలు జరిగాయి. ఒక సమయంలో ఆయనను కూడా అభిమాని నెట్టివేయడంతో కారుపై నిల్చున్న పవన్ కల్యాణ్ పడిపోయారు.

ఇలాంటి ఘటనల తర్వాత ఆయన ఇంటర్నల్ మీటింగ్ లు, బహిరంగ సభలకు మాత్రమే పరిమితమయ్యారు. దీంతో పాటు ఆయన ఎక్కువగా పర్యటనలు చేయడానికి కూడా సుముఖత చూపరు. అవసరమైన సమయంలో తప్పించి జనంలోకి రారన్న విమర్శలు పవన్ కల్యాణ్ పై ఉన్నాయి. 2014లో జనసేన పార్టీ పెట్టిన తర్వాత 2019 ఎన్నికల్లో తొలిసారి కమ్యునిస్టులు, బీఎస్పీలతో కలసి పోటీ చేసి సింగిల్ స్థానం కూడా సాధించలేకపోయారు. అయితే 2024 ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఏర్పడటంతో 21 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ, రెండు పార్లమెంటు నియోజకవర్గాల్లో గెలిచి హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ సాధించారు.

కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పోలిస్తే ఆయన ప్రజలలోకి వెళ్లడం తక్కువ సార్లే అని చెప్పాలి. గెలిచిన ఏడాది తర్వాత విశాఖలో పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకూ గెలిచిన నియోజకవర్గాల్లోనే అయన పర్యటించలేదు.ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో జనసేన కు బూత్ లెవెల్ కమిటీలు లేవు. ఈ పరిస్థితుల్లో పవన్ కల్యాణ్ జాతీయ పార్టీ అని చెప్పడంపై పలువురు సోషల్ మీడియా వేదికగా ఎద్దేవా చేస్తున్నారు.మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడులో తమను కోరుకుంటున్నారని, తనను అభిమానించే వారేనని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. తనకు సిద్ధాంతాలను ఉన్నాయని వాటి ప్రకారమే తాను జనసేన పార్టీని జాతీయ పార్టీగా మలుస్తానని ఆత్మవిశ్వాసంతో పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. అయితే అక్కడ పార్టీలను కాదని మీకు అండగా నిలిచే అవకాశం లేదన్నది కూడా వాస్తవం. అయితే ముందు పొరుగున ఉన్న తెలంగాణలో కనీసం పోటీ చేయలేని పరిస్థితుల్లో ఉండి, అభిమానులు, కులానికి సంబంధించిన వాళ్లు అత్యధికంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ లోనే సొంతంగా ఎదగలేని, పోటీ చేసినా గెలవలేని పరిస్థితుల్లో ఉన్న పవన్ కల్యాణ్ జాతీయ పార్టీ అని చెప్పి చేతులు కాల్చుకోవడమేనని అంటున్నారు. ముందు ఆంధ్రప్రదేశ్ లో జనసేను బలోపేతం చేయాలని పార్టీ నేతలే ఆఫ్ ది రికార్డుగా చెబుతున్నారు. అత్యాశకు, అనవసర రాద్ధాంతాలకు పోయి పార్టీని జాతీయ పార్టీగా మలచి అసలుకే ఎసరు తెచ్చుకోవద్దని హితవు కూడా పలుకుతున్నారు.

దసరా తర్వాత త్రిశూల్ విధానం

విశాఖ వేదికగా నిర్వహించిన సేనతో సేనాని సభలో జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ బలోపేతానికి దసరా తర్వాత త్రిశూల వ్యూహం అనుసరిస్తామని తేల్చి చెప్పారు. పార్టీ పెట్టినప్పటి నుంచి ఎన్నో సమస్యలను బయటికి తీసుకొచ్చినట్లు గుర్తు చేశారు. 10 ఏళ్లపాటు తనను తాను పరీక్షించుకుని పార్టీ పెట్టినట్లు తెలిపారు. పార్టీ పెట్టినప్పుడు తనతో ఉన్నవారు.. కొన్ని సమస్యలు రాగానే వెళ్లిపోయారని.. ఒక ఐడియాలజీ ఉన్నవారు మాత్రమే ఇప్పటికీ తన వెంట ఉన్నారని తెలిపారు.

పార్టీని జాతీయ పార్టీగా మార్చేందుకు.. జనసేన నేతలకు మరింత స్థైర్యం, స్థిరత్వం ఉండాలని పేర్కొన్నారు. పార్టీకి తగిలిన దెబ్బలు.. మరింత రాటుదేల్చాయని.. ఎన్ని కష్టాలు వచ్చినా నిలబడ్డాం కాబట్టే ఇప్పుడు ప్రజలకు మేలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వీరమహిళల సేవలను పవన్ గుర్తు చేసుకున్నారు. పార్టీని ఏ సిద్ధాంతాలు, నిబద్ధతతో పెట్టామో ఇప్పటికే అలాగే ఉన్నట్లు చెప్పుకొచ్చారు.జనసేన పార్టీని మరింత ఉన్నతస్థితికి తీసుకువెళ్లేందుకు దసరా పండగ తర్వాత త్రిశూల కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. జనసేన కార్యకర్తల గుర్తింపు.. నాయకత్వం, భద్రత కోసం ఈ త్రిశూల కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీలోని క్రియాశీల సభ్యుడినిపార్టీ సెంట్రల్ కమిటీ నేతలతో అనుసంధానమయ్యేలా కమిటీ వేస్తామని చెప్పారు. రాజకీయాలంటే.. బిజినెస్, డబ్బు సంపాదిన కాదని పవన్ కళ్యాణ్ అన్నారు. జనసేన పార్టీ కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం, స్థిరత్వం రావాలని పవన్ కళ్యాణ్ సూచించారు. అలా ఉన్నప్పుడే ప్రాంతీయ పార్టీగా ఉన్న జనసేన.. జాతీయ పార్టీగా ఎదుగుతుందని వెల్లడించారు. 2019లో తాను పోటీ చేసిన రెండు చోట్లా ఓడిపోయిన తర్వాత.. తాను రాజకీయాల్లో వెనక్కి వెళ్లిపోతానని అందరూ భావించారని పేర్కొన్నారు.ఆ ఒక్క ఓటమితో దశాబ్దకాలం సినిమాలపై దృష్టి సారించలేకపోయానని.. అయినా తట్టుకొని నిలబడ్డామని.. ఆ కారణంగానే ప్రస్తుతం రికార్డు స్థాయి విజయం సాధించి.. అధికారంలోకి రాగలిగామని పవన్ కళ్యాణ్ తెలిపారు. అధికారం చేతిలో ఉన్నప్పటికీ.. కాంట్రాక్టులు తీసుకోలేదన్నారు. జనసేన పార్టీ లక్ష్యం రాష్ట్రం, దేశం అభివృద్ధే అని తేల్చి చెప్పారు. జనసేన నేతలందరికీ ఐడియాలజీతో పాటు వ్యూహాలు కూడా ఉండాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.పార్టీ పెట్టినపుడు ఉన్న కొందరు వ్యక్తులు.. కొన్ని చిన్న చిన్న సమస్యలు వచ్చాయని పారిపోయారని.. తన ఐడియాలజీతో ఉన్నవారే ఇప్పటికీ తనతో నడుస్తున్నారని పవన్ కళ్యాణ్ వివరించారు. ఎలాంటి ఆలోచన, భావన లేకుండానే పార్టీలు పెట్టేస్తామా అని ప్రశ్నించారు. నిస్వార్థంగా పనిచేస్తున్నామని.. అందుకే మంచి ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. 2019-2024 మధ్య జనసేనను అనేక రకాలుగా బాధలు పెట్టారని.. అయినా ప్రధానమంత్రిని గానీ, హోంమంత్రిని గానీ సాయం అడగలేదని.. ఆనాడు కేంద్ర పెద్దల సాయం అడిగేకంటే పార్టీని మూసేసుకోవడమే బెటర్ అనుకున్నానని పవన్ కళ్యాణ్ చెప్పారు.జనసేన వీరమహిళలు పేరంటాలకు వెళ్లాలని అదే సమయంలో పోరాటాలు కూడా చేయాలని జనసేనాని పిలుపునిచ్చారు.

ప్రజలు బాగుండాలని కోరుకుంటామని.. అందుకు ఎంతదూరమైనా వెళ్తామని చెప్పారు. జనసేన భవిష్యత్తును ప్రజలు చూశారని.. సినిమా హీరోల లోపల కూడా రగిలే అగ్నిగుండాలు ఉంటాయని వెల్లడించారు. కమ్యూనిస్ట్, సోషలిస్ట్ అనే చైనా, రష్యా వంటి దేశాల రాజకీయాల్లో ఎన్నో మార్పులు వచ్చాయని తెలిపారు. ఇస్లామిక్ పాటించే అరబ్ దేశాల్లో నివసించే మహిళలకు డ్రైవింగ్ హక్కులు కూడా వచ్చాయని గుర్తు చేశారు. కాలం మారుతున్న కొద్దీ.. మనుషులు, సిద్ధాంతాలకు మార్పులు తథ్యమని చెప్పారు.

## నాగార్జునసాగర్ ప్రాజెక్టు్కు పెరిగిన వరద

నల్గొండ నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద పోటు పెరిగింది. దాంతో అధికారులు 26 క్రస్ట్ గేట్లు ఎత్తివేసారు. ( 14లీ5, 12లీ10 ) క్రస్ట్ గేట్ల ద్వారా 2,78,160 క్యూసెక్కులు దిగువకు నీటిని విడుదల చేసారు. ఇన్ఫ్లో 3,27,831లక్షల క్యూసెక్కులు. ఔట్ఫ్లో 3,27,831 లక్షల క్యూసెక్కులు. పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు. సాగర్ ప్రస్తుత నీటిమట్టం 586.00 అడుగులు.

## సిబిఐకి అప్పగించి మంచి పని చేసారు

సికింద్రాబాద్.. కాళేశ్వరం ప్రాజెక్టు పై విచారణను సిబిఐ కు అప్పగించడం పై మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు.కాళేశ్వరం విచారణ కేసును సిబిఐకి అప్పగించి మంచి పని చేశారన్నారు పిసి ఘోష్ కమిషన్ ఒక తప్పుల తడక అని,కాంగ్రెస్ వాళ్లకు విచారణ చేతకాదని తేలిందన్నారు.కాళేశ్వరం అంశాన్ని సీబీఐ విచారించి అవినీతిని వెలికి తీస్తుందన్న పూర్తి విశ్వాసం ఉందని ధీమా వ్యక్తం చేశారు.

# కైలాసగిరిలో పొడవైన గాజు వంతెన...


విశాఖపట్టణం,సెప్టెంబర్ 2, ఏపీలో పర్యాటక రంగం అభివృద్ధికి అనేక ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ క్రమంలోనే దేశంలోనే అతి పొడవైన గాజు వంతెన ఏపీలో ఏర్పాటువుతోంది. విశాఖపట్నం సిగలో మరో మణిహారంలా కైలాసగిరి వద్ద గ్లాస్ స్కైవాక్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసుకుంది. త్వరలోనే ఈ గాజు వంతెన పర్యాటకులకు అందుబాటులోకి రానుంది. 50 మీటర్ల పొడవుతో ఉండే ఈ వంతెనపై తిరుగుతూ ప్రకృతి ప్రేమికులు సాగర తీరం అందాలను వీక్షించవచ్చు.పర్యాటక రంగం అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. హోమ్‌స్టేలు, ఎయిర్‌డ్రోమ్స్ వంటి వినూత్న ఆలోచనలు చేస్తోంది. మరీ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వరంగా ఉన్న సముద్ర తీరాన్ని పర్యాటక రంగం అభివృద్ధికి ఉపయోగించుకునేందుకు ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. తీర ప్రాంతాలను టూరిస్ట్ స్పాట్‌లుగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఉంది. ఈ నేపథ్యంలోనే సముద్ర తీర ప్రాంతం వెంబడి పర్యాటక పరంగా అనే అభివృద్ధి పనులు చేపడుతున్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బెస్ట్ టూరిస్ట్ స్పాట్ ఏంటంటే ఠక్కున చెప్పేమాట .. విశాఖపట్నం. అలల జోరు.. సాగర హోరుతో సాగర తీరం విశాఖ పర్యాటకులను కట్టిపడేస్తూ ఉంటుంది. అలాంటి విశాఖపట్నం సిగలో త్వరలోనే మరో మణిహారం చేరనుందిభారతదేశంలోనే అత్యంత పొడవైన గాజు వంతెన విశాఖపట్నంలో నిర్మిస్తున్నారు. దీని నిర్మాణం కూడా పూర్తైంది. రెండు నుంచి మూడు వారాల్లో ఈ గ్లాస్ బ్రిడ్జిని ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. విశాఖలో పర్యాటకాన్ని ప్రోత్సహించడంలో భాగంగా.. దేశంలోనే అతి పొడవైన కాంటిలివర్ గ్లాస్ స్కైవాక్ వంతెనను కైలాసగిరి వద్ద నిర్మిస్తున్నారు. కైలాసగిరి వద్ద టైటానిక్ వ్యూపాయింట్‌కు సమీపంలో 50 మీటర్ల పొడవుతో ఈ గ్లాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేస్తున్నారు. ప్రకృతి సౌందర్యం, సముద్రపు అందాలను ఆకాశం నుంచి వీక్షించేలా.. ప్రకృతి ప్రేమికులకు, సాహస ప్రియులకు, ఈ గ్లాస్ స్కైవాక్ బ్రిడ్జి మరిచిపోలేని, మరపురాని అనుభవాన్ని అందించనుంది.మరోవైపు కైలాసగిరి గాజు వంతెన నిర్మాణాన్ని 2024లో ప్రారంభించారు. ఇందుకోసం సుమారుగా ఆరు కోట్లు ఖర్చు చేస్తున్నట్లు అంచనా. ఈ వంతెన అందుబాటులోకి వస్తే మన దేశంలోని అతి పొడవైన కాంటిలివర్ గ్లాస్ స్కైవాక్ వంతెనగా రికార్డులకు ఎక్కుతుంది.ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో ఈ గాజు వంతెనను నిర్మిస్తున్నారు. విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఎంఆర్డీఏ)తో పాటు కొన్ని ప్రైవేట్ సంస్థలు ఇందులో పాలుపంచుకున్నాయి. ఈ గాజు వంతెనపై ఒకేసారి 40 మంది వరకూ నిల్చుని ప్రకృతి అందాలు ఆస్వాదించేలా నిర్మిస్తున్నారు.మనదేశంలో అత్యంత పొడవైన గాజు వంతెనగా ప్రస్తుతం కేరళలోని వాగమోన్ గ్లాస్ బ్రిడ్జి ఉంది.

దీని పొడవు 40 మీటర్లు. అయితే కైలాసగిరి స్కైవాక్ వంతెన అందుబాటులోకి వస్తే.. విశాఖపట్నం గాజు వంతెన ఆ రికార్డులను బద్ధలు కొట్టనుంది. దేశంలోనే పొడవైన గాజు వంతెనగా నిలుస్తుంది.

# వైసీసీకి తలనొప్పిగా మారిన వైస్ ప్రెసిడెంట్ ఎలక్షన్

గుంటూరు, సెప్టెంబర్ 2,  జగన్మోహన్ రెడ్డికి సరికొత్త చిక్కు వచ్చి పడింది. అది ఉపరాష్ట్రపతి అభ్యర్థి విషయంలో. ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ఎన్డీఏ, ఇండియా కూటమి అభ్యర్థులు బరిలో ఉన్నారు. అయితే జగన్మోహన్ రెడ్డి అనూహ్యంగా ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు తెలిపారు. భారతీయ జనతా పార్టీ అడిగిందో లేదో.. ఆ తరువాత రోజునే మద్దతు ప్రకటించేశారు. ఇలా మద్దతు ప్రకటించిన తరువాత.. మరో అభ్యర్థి మద్దతు కోరే అవకాశం లేదు. కానీ ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి జగన్మోహన్ రెడ్డికి ఫోన్ చేసి మద్దతు కోరారు. అయితే తాము ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ఇచ్చామని జగన్మోహన్ రెడ్డి ముఖం మీదే చెప్పినట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించుకుంది. అయితే ఇది ఎంత మాత్రం సీఎం జగన్మోహన్ రెడ్డి సామాజిక వర్గానికి సాహసించడం లేదు. ఏ ప్రాతిపదికన జగన్మోహన్ రెడ్డి ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ఇస్తారు అంటూ.. షర్మిల లాంటి నేతలు కూడా ప్రశ్నించడం ప్రారంభించారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఇది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రాణ సంకటమే.మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విషయంలో స్తబ్దుగా ఉండిపోయారు రెడ్డి సామాజిక వర్గం నేతలు. 2014, 2019 ఎన్నికలతో పోల్చుకుంటే.. 2024 ఎన్నికల్లో రెడ్డి సామాజిక వర్గం మనసు మారింది. దానికి కారణం లేకపోలేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేస్తే ఆ స్థాయిలో గుర్తింపు దక్కలేదు అన్నది రెడ్డి సామాజిక వర్గం బాధ. సరైన పదవులు ఇవ్వలేదు. ఆర్థికంగా చేయూతనివ్వలేదు. రెడ్డి సామాజిక వర్గంలో ఆ నలుగురు నేతల తప్ప మిగతా వారికి ప్రాధాన్యం లేకుండా పోయింది. వైసిపి రాజకీయాల కోసం తమను తక్కువ చేయడం పై రెడ్డి సామాజిక వర్గంలో ఒక రకమైన అసంతృప్తి వ్యక్తం అయింది. ఆ అసంతృప్తి ఎన్నికల్లో ప్రభావం చూపింది.మరోవైపు తెలంగాణలో సైతం జగన్మోహన్ రెడ్డి అనుసరించిన వైఖరిపై రెడ్డి సామాజిక వర్గం ఆగ్రహంగా ఉంది. రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు. అప్పుడే ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి కనీస స్థాయిలో కూడా స్పందించలేదు. కనీసం అభినందనలు కూడా తెలపలేదు. సాటి సామాజిక వర్గం నేత తెలంగాణకు సీఎం అయితే జగన్మోహన్ రెడ్డి సహించుకోలేకపోయారన్న అంశం తెలంగాణలో రెడ్డి సామాజిక వర్గంలోకి వెళ్ళింది. అక్కడ తమ సామాజిక వర్గం అధికారాన్ని చేపడితే.. కనీసం మద్దతు ఇవ్వకపోగా.. కెసిఆర్ కు ఇవ్వడం ఏమిటనే ప్రశ్న వినిపించింది. అయితే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో గెలుస్తుందని సంకేతాలు రావడంతో.. హైదరాబాదులో సెటిల్ అయినా ఏపీ రెడ్డి సామాజిక వర్గం కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపింది. కానీ రేవంత్ గెలిచాక ఆయన విషయంలో జగన్ అనుసరించిన వైఖరి రెడ్డి సామాజిక వర్గానికి ఎంత మాత్రం నచ్చలేదు. ఆ ప్రభావం 2024 ఎన్నికలపై పడింది. అంతకుముందు ఎన్నికలకు మాదిరిగా జగన్ కు అండగా నిలవలేదు రెడ్డి సామాజిక వర్గం.తెలంగాణకు చెందిన మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఇండియా కూటమి అభ్యర్థిగా ప్రకటించారు. అయితే ఈ ప్రతిపాదన చేసింది మాత్రం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. కానీ సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో దిగలేదు. ఇండియా కూటమిగాను ప్రకటించనూ లేదు. కేవలం ఇండిపెండెంట్ గానే పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. అటువంటి వ్యక్తి నేరుగా ఫోన్ చేసి మద్దతు కోరితే.. చేయలేమని జగన్ తేల్చి చెప్పడం విశేషం. దీనిపై రెడ్డి సామాజిక వర్గం ఆగ్రహంగా ఉంది. అందుకే ఉపరాష్ట్రపతి ఎన్నిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందులు తెచ్చి పెట్టినట్లు అయింది. చూడాలి ముమ్ముందు పరిణామాలు ఎలాంటి పరిస్థితులకు దారితీస్తాయో..

# శనివారపు పేట కాజ్వే మూసివేత






ఏలూరు సోమవారం అర్ధరాత్రి తమ్మిలేరు లో వరద నీరు పెరుగుతూ ఉండడంతో ఏలూరు త్రీ టౌన్ ఎస్ఐ రాంబాబు సిబ్బందితో కలిసి శనివారపు పేట కాజ్వే ను బార్కెడ్ల తో మూసి వేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాంబాబు మాట్లాడుతూ శనివారం పేట నుండి వచ్చే వాహనాలు అమీనాపేట నుండి వెళ్లే వాహనాలు రాకపోకలు నిలిపివేశామని తెలిపారు. వరద నీరు తగ్గుముఖం పట్టగానే రాకపోకలు పునరుద్ధరిస్తామని ఆయన స్పష్టం చేశారు

# అమెరికా ఆవల ప్రపంచం

గత ఏడాది కజాన్‌లో జరిగిన సమావేశంతో పోలిస్తే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ల మధ్య తియాంజిన్‌లో జరిగిన తాజా మీటింగ్ స్నేహపూరిత వాతావరణంలో జరిగింది.షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సమావేశం సందర్భంగా జరిగిన ఈ సమావేశాన్ని చరిత్రాత్మకమని చెప్పలేకపోయినప్పటికీ, దీనికి వేరే ప్రాముఖ్యత ఉంది.అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ ఏకపక్ష నిర్ణయాలు, సుంకాల యుద్ధాన్ని ఎదుర్కొంటున్న సమయంలో ఇద్దరు నాయకులు సమావేశమయ్యారు.సంబంధాలను సమతుల్యం చేసుకోవడానికి జాగ్రత్తగా చేసిన ప్రయత్నంగా ఈ సమావేశాన్ని చాలామంది చూస్తున్నారు.ఉమ్మడి ప్రకటనలో, భారత్, చైనాలు అభివృద్ధిలో భాగస్వాములని, ప్రత్యర్థులు కాదని పేర్కొన్నారు. విభేదాలు వివాదాలుగా మారకూడదని కూడా కోరుకున్నారు.2020లో గల్వాన్ ఘర్షణల నుంచి కొనసాగుతున్న ఉద్రిక్తత నేపథ్యంలో ఇప్పుడు నమ్మకం కలిగించే ప్రయత్నం జరిగింది.ఇద్దరు నాయకులు వాణిజ్యం, సరిహద్దు గురించి మాత్రమే కాకుండా బహుళ ధ్రువ ఆసియా, బహుళ ధ్రువ ప్రపంచం విస్తృత దృక్పథంపై కూడా దృష్టిపెట్టారు.ట్రంప్ టారిఫ్ యుద్ధం కారణంగా భారతదేశం పరిమిత ఆప్షన్ల మధ్య పరిష్కారం కోసం తహతహలాడుతోంది.రష్యా నుంచి తక్కువ ధరలకు చమురు కొంటున్నందుకు శిక్షగా భారత్‌పై అదనపు సుంకాలను అమెరికా సమర్థించుకుంటోంది.నిజానికి, ఈ చర్యలు భారతదేశాన్ని అమెరికా ఉనికి లేని యురేషియా వేదికల వైపుకు తీసుకెళ్తున్నాయి.ఆర్థిక రంగంలో చూసుకుంటే లోటును తగ్గించడం, వాణిజ్యాన్ని పెంచడంపై చర్చలు మరింత ఆశావహంగా కనిపిస్తున్నాయి. వీటిపై నిర్దిష్టమైన చర్చలు జరగలేదుగానీ చైనాతో వ్యాపారం చేయడానికి భారత్ సిద్ధంగా ఉందనే రాజకీయ సందేశం కచ్చితంగా ఉంది.వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని ప్రస్తావిస్తూ, మూడో దేశ అభిప్రాయం అన్న భావనను తిరస్కరిస్తూ చైనాతో సంబంధాలను అమెరికా ఒత్తిడికి లోబడి నిర్ణయించబోమన్న సందేశాన్ని యూఎస్‌కు భారత్ ఇచ్చింది.తియాంజిన్‌లో ప్రధాని మోదీ, జిన్‌పింగ్, వ్లాదిమిర్ పుతిన్ ఒకే వేదికపై కలిసి కనిపించినప్పుడు, ఈ ఫోటో కేవలం ఎస్‌సీఓ హాల్‌కు మాత్రమే పరిమితమయిందిగా భావించలేం.ఇది భారతదేశానికి చాలా ముఖ్యమైన సమయం.

కొన్ని రోజుల కిందటే, ట్రంప్ భారత ఎగుమతులపై 50 శాతం సుంకాలను విధించారు. మరో వైపు యూఎస్ ఫెడరల్ అప్పీల్ కోర్టు ఈ సుంకాలు చెల్లవని, చట్టవిరుద్ధమని తెలిపింది. అయినప్పటికీ కేసు సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతున్నందున అవి అమలులో ఉంటాయి.ఈ సందర్భంలో, అమెరికా ఆంక్షలు, ఒత్తిడికి లక్ష్యంగా మారిన జిన్‌పింగ్, పుతిన్‌తో కలిసి ఒకే వేదికపై మోదీ కనిపించడానికి ప్రాముఖ్యత ఉంది.ట్రంప్ సుంకాలు చాలా అసహజమైనవని, మోదీ-జిన్‌పింగ్-పుతిన్ తియాంజిన్‌లో ఒకే వేదికపైకి రావడం అమెరికాకు సమాధానం అని, ముగ్గురూ కలిసి అమెరికా విధానాల వల్ల ఏర్పడిన ఒత్తిడిని బలంగా ఎదుర్కోనే అవకాశం ఉంటుంది.ఏడు సంవత్సరాల తర్వాత ప్రధాని మోదీ చైనా వెళ్లారు. ఇది ఒక ప్రాంతీయ సమావేశంలో పాల్గొనే కార్యక్రమం మాత్రమే కాదు.జిన్‌పింగ్‌తో జరిగిన ద్వైపాక్షిక సమావేశం సంబంధాలను సమతుల్యం చేసుకోవడానికి ఒక అవకాశాన్ని కల్పించింది. అదే సమయంలో, భారత్‌కు అమెరికా ఆవల భాగస్వాములు, ఇతర మార్గాలు ఉన్నాయని చూపించడానికి ఒక వేదికను ఎస్‌సీఓ సమావేశం అందించింది.ఎస్‌సీఓను నియంతృత్వ దేశాల గ్రూప్‌గా అమెరికా చూస్తుంటుంది. కానీ భారత్, ఇతర సభ్య దేశాలు దీనితో ఏకీభవించవు.భారత్‌కు, దాని ప్రాముఖ్యత మరోలా ఉంది. భారత్ వైపు నుంచి చూస్తే రష్యా, చైనా, మధ్యాసియా దేశాలు, అలాగే ఇరాన్ కూడా ఒకే టేబుల్ వద్ద కూర్చునే వేదిక.చైనాను భారత్ ప్రత్యర్థిలా కాకుండా భాగస్వామిగా చూడాలనే సందేశాన్ని పంపడానికి ఈ శిఖరాగ్ర సమావేశాన్ని చైనా ఉపయోగించుకుంది.స్థిరత్వం గురించి తరచుగా జరిగే చర్చలు మరింత విశ్వసనీయ సంబంధంగా మారగలవా అన్న విషయంలో భారత్‌కు ఈ సమావేశం ఒక పరీక్ష లాంటిది.భారత్‌లోని ప్రజలు వాస్తవాన్ని అర్థం చేసుకున్నారు. సరిహద్దు వివాదం ఇంకా పరిష్కారం కాలేదు. చైనాతో భారతదేశానికి 99 బిలియన్ ( సుమారు 8 లక్షల 72 వేల 470 కోట్లు) డాలర్ల వాణిజ్య లోటు రాజకీయంగా తలనొప్పిలా మిగిలిపోయింది. అయినప్పటికీ ఎంత కష్టమైనా సరే... చర్చలు అవసరమని భావిస్తున్నారు.ఆరు దేశాల చిన్న గ్రూప్‌గా ప్రారంభమైన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) ఇప్పుడు పది సభ్య దేశాలు, ఇద్దరు పరిశీలకులు, 14 చర్చా భాగస్వాములతో కూడిన సమూహంగా ఎదిగింది.ప్రస్తుతం ఇది ప్రాంతీయ సంస్థకు సంబంధించి అతిపెద్ద భౌగోళిక ప్రాంతానికి, ప్రపంచంలో ఎక్కువమంది జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తోంది.వివిధ దేశాలు ఎలా కలిసి పనిచేయవచ్చో ఎస్‌సీఓ ప్రపంచానికి చూపిస్తోందని ఆయన అంటున్నారు. ఇది ఇంకా పూర్తి కానప్పటికీ, దేశాలు కలిసి వస్తే పరస్పర సహకార పరిస్థితిని బలోపేతం చేయవచ్చనడానికి ఇది రుజువని ఆయన అన్నారు.ఈ సమీకరణంలో రష్యా పాత్ర తక్కువేం కాదు. రష్యా నుంచి భారత్ చౌకైన ముడి చమురును ఎక్కువగా కొనుగోలు చేసే దేశంగా మారింది. ఇలా చేయడం ద్వారా, భారత్ తన పౌరులను ద్రవ్యోల్బణం నుంచి కాపాడింది.ఈ సంవత్సరం రష్యా అధ్యక్షుడు పుతిన్ భారతదేశాన్ని సందర్శించనున్నట్టు కూడా వార్తలు వస్తున్నాయి. ఇది రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది.భారత్‌కు సంబంధించి రష్యా కేవలం చమురు, ఆయుధాల సరఫరాదారు మాత్రమే కాదు. ఇది స్వయంప్రతిపత్తికి చిహ్నం. నరేంద్ర మోదీ ప్రభుత్వం అమెరికాకు తలవంచకుండా తన సంబంధాలలో సమతుల్యతను కాపాడుకోగలదనడానికి కూడా ఇది రుజువు. నరేంద్ర మోదీ, వ్లాదిమిర్ పుతిన్, జిన్‌పింగ్ కలవడం కచ్చితంగా ఒక ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది. అయినప్పటికీ రక్షణ, సాంకేతికత, పెట్టుబడి రంగాలలో అమెరికాపై భారత్ ఆధారపడటం కొనసాగుతుంది.మోదీ గతంలో కంటే ఎక్కువగా సమతుల్యతను పాటిస్తున్నారు. ఏదైనా నిర్ణీత ఫార్మాట్‌కు పరిమితం కావడానికి నిరాకరిస్తున్నారు."అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే, నరేంద్ర మోదీ, జిన్‌పింగ్ మధ్య అనధికారిక సమావేశ వ్యవస్థను తిరిగి ప్రారంభించాలి. తద్వారా ద్వైపాక్షిక సంబంధాలు వ్యూహాత్మకంగా మారగలవు" అని ప్రొఫెసర్ అహ్మద్ అన్నారు.మిత్రదేశాలను మరింత సంతృప్తిపరిచేందుకు ఆయన అమెరికా ప్రభావాన్ని పణంగా పెడుతున్నారు. అమెరికాలో భారీగా పెట్టుబడులు పెట్టాలని ఒత్తిడి రావడంతో జపాన్ వాణిజ్య ఒప్పందం కోసం చర్చలను విరమించుకుంది.ఇది అమెరికాకు సాంప్రదాయకంగా మిత్రదేశాలుగా ఉన్నవి కూడా ఇప్పుడు దానిని వ్యతిరేకించడం ప్రారంభించాయన్నదానికి నిదర్శనం.ప్రత్యామ్నాయాలు ఉన్నాయని నిరూపించినందుకు మోదీకి క్రెడిట్ ఇవ్వాలా? భారతదేశం అమెరికాను వదిలిపెట్టడం లేదు. ఇప్పటికిప్పుడైతే అది జరగదు. రెండు దేశాల మధ్య భాగస్వామ్యం చాలా విస్తృతమైనది, లోతైనది.తమ ముందున్న సవాలు ఒకవైపు ఉండడం కాదు, తన అభీష్టానికి అనుగుణంగా వ్యవహరించడానికి అనువైన వాతావరణాన్ని సృష్టించుకోవడమని నరేంద్ర మోదీ ప్రభుత్వానికి తెలుసు.స్నేహితుల నుంచి దూరం కావడం ద్వారా అమెరికా పతనాన్ని వేగవంతం చేసిన అధ్యక్షుడిగా డోనల్డ్ ట్రంప్‌ను చరిత్ర గుర్తుంచుకుంటే, ఏ ఒక్కశక్తికి తలవంచుండా భారత్ స్వతంత్రంగా వ్యవహరించే స్వేచ్ఛను కాపాడిన నాయకుడిగా మోదీని గుర్తుంచుకుంటుంది.

# మోదీ జీఎస్టీ సంస్కరణలు ఊరటనిస్తాయా?

ముంబై, సెప్టెంబర్ 2, భారత దేశ ఎదుగుదలను అగ్రరాజ్యం అమెరికా ఓర్వలేకపోతోంది. ముఖ్యంగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అయితే గుండెల్లో దడ మొదలైంది. దీంతో ఎలాగైనా భారత్‌ను దెబ్బ కొట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఈ క్రమంలోనే అనేక విధాలుగా ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేశారు. మోదీని లొంగదీసుకోవాలని భావించారు. కానీ కుదరకపోవడంతో ఇప్పుడు ఆర్థికంగా దెబ్బకొట్టేందుకు టారిఫ్‌లు విధించారు. 50 శాతం టారిఫ్‌ల ప్రభావం భారత ఎగుమతులపై తీవ్రంగా పడింది. అయితే భారత్ ఇది తాత్కాలికమే అని భావిస్తోంది. ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తోంది. ఈ క్రమంలో తక్షణ నష్టం జరుగకుండా ప్రధాని నరేంద్ర మోదీ జీఎస్టీ సంస్కరణలు చేపట్టారు. అయితే ఇవి ఏమేరకు ఊరటనిస్తాయి అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా నుంచి చమురు కొనుగోళ్ల కారణంగా భారత ఉత్పత్తులపై 50% టారిఫ్స్ విధించామని చెప్పారు. అయితే మనకన్నా ఎక్కువ దిగుమతి చేసుకుంటున్న చైనా జోలికిమాత్రం వెల్లడం లేదు. టారిఫ్‌ల ప్రభావంతో భారత్‌లోని టెక్స్‌టైల్స్, ఆభరణాలు, లెదర్, సీఫుడ్ వంటి రంగాల్లో సుమారు 60 బిలియన్ డాలర్ల ఎగుమతులు దెబ్బతినే ప్రమాదం ఉంది. ఈ రంగాలు శ్రామిక?ఆధారితమైనవి కావడంతో లక్షలాది ఉద్యోగాలు ప్రమాదంలో పడ్డాయి.ఈ క్రమంలో టారిఫ్స్ ప్రభావాన్ని తగ్గించేందుకు మోదీ సర్కారు జీఎస్టీ సంస్కరణలను ప్రకటించింది. రెండు స్లాబుల జీఎస్టీ వ్యవస్థ (5%, 18%)ను ప్రవేశపెట్టి, దీపావళి నాటికి పన్ను భారం తగ్గించనున్నారు. ఈ సంస్కరణలు దేశీయ వినియోగాన్ని పెంచి, జీడీపీని 0.6% ఉత్తేజితం చేయవచ్చని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. అయితే, ఈ చర్యలు ఎగుమతి రంగంలో నష్టాలను పూర్తిగా భర్తీ చేయలేవని నిపుణులు హెచ్చరిస్తున్నారు.టారిఫ్‌ల కారణంగా టెక్స్‌టైల్స్, ఆభరణాల వంటి శ్రామిక?ఆధారిత రంగాల్లో ఉద్యోగ నష్టాలు తప్పవు. సూరత్, నోయిడా, తిరుప్పూర్ వంటి ఎగుమతి కేంద్రాల్లో లక్షలాది ఉద్యోగాలు ప్రమాదంలో ఉన్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఆర్థికవేత్త సాక్షి గుప్తా జీడీపీ 6% కంటే తగ్గవచ్చని, నిరుద్యోగం పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఎన్డీఏ సర్కారు ముందున్న సవాళ్లలో ఎగుమతి నష్టాలను భర్తీ చేయడం, శ్రామిక రంగాలను కాపాడటం, దేశీయ వినియోగాన్ని పెంచడం ప్రధానమైనవి. వాణిజ్య ఒప్పందాల ద్వారా యూరోప్, ఆఫ్రికా, ఆసియా మార్కెట్లలో విస్తరణ, ఎస్ఈజెడ్ సంస్కరణలు, ఎగుమతి ప్రోత్సాహకాలు అవసరం.ఇదే సమయంలో మోదీ "స్వదేశీ" ఉద్యమాన్ని ప్రోత్సహిస్తూ, దేశీయ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ వ్యూహం దీర్ఘకాలంలో ఆత్మనిర్భర భారత్‌ను నిర్మించగలదు. కానీ తక్షణ ఎగుమతి నష్టాలను భర్తీ చేయడం కష్టం. రష్యాతో వాణిజ్యాన్ని కొనసాగించేందుకు భారత్ నిర్ణయం దౌత్యపరమైన సవాళ్లను తెచ్చిపెడుతోంది.

# రెండు పడవల పై జగన్ కాళ్లు

విజయవాడ, సెప్టెంబర్ 2,  ఎప్పటికయ్యేది ప్రస్తుతమో.."ఈ సామెతను రాజకీయ నాయకులు నిత్యం పాటిస్తూనే ఉంటారు. పైకి విలువలు.. ఇంకా ఏవేవో పాఠాలు చెబుతారు గాని.. వాళ్ల వరకు వచ్చేసరికి అవన్నీ ఏవి పట్టించుకోరు. జస్ట్ కార్యకర్తల్లో ఆగ్రహాన్ని పెంచడానికి.. సోషల్ మీడియాలో యుద్ధాలు చేసుకోవడానికి తప్ప నాయకుల మాటలు మిగతా విషయాల్లో ఎప్పుడూ ఒక స్టాండ్ మీద ఉండవు. అలా ఉంటే మనదేశంలో రాజకీయాలు ఇలా ఎందుకుంటాయి.. ఇక రాష్ట్రాల్లో అయితే మరి ఘోరం. ప్రాంతీయ పార్టీల్లో అయితే మరింత అధ్వానం. ఇప్పుడు ఈ చర్చ ఎందుకంటే.. ఆగండాగండి అక్కడికే వస్తున్నాం.ప్రస్తుతం మన దేశంలో ఉపరాష్ట్రపతి స్థానానికి ఎన్నికలు జరుగుతున్నాయి కదా.. ఎన్డీఏ కూటమి అభ్యర్థిని నిలబెట్టింది. పోటీగా ఇండియా కూటమి కూడా కేంద్రీకృత న్యాయ వ్యవస్థలో కీలకంగా పనిచేసిన వ్యక్తిని బరిలో ఉంచింది.. రెండు పార్టీల మధ్య పోటీ హోరాహోరిగా సాగే అవకాశం కనిపిస్తోంది. ఇండియా కూటమి అంత సులువుగా ఉపరాష్ట్రపతి పదవిని ఎన్డీఏ కూటమికి ఇచ్చేలాగా కనిపించడం లేదు. రాహుల్ గాంధీ బీహార్ లో బిజీగా ఉన్నప్పటికీ ఉపరాష్ట్రపతి వ్యవహారాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. పైగా హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో అధికారంలో ఉండడంతో గెలుపు మీద ఇండియా కూటమి ఆశలు పెట్టుకుంది. ఇండియా కూటమిలోని భాగస్వామ్య పార్టీలు పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళ, జమ్ము కాశ్మీర్, ఇంకా కొన్ని రాష్ట్రాలలో అధికారంలో ఉన్నాయి . అలాంటప్పుడు గట్టి పోటీ ఇవ్వాలని కాంగ్రెస్ ఆధ్వర్యంలోని భాగస్వామ్య పార్టీల కూటమి భావిస్తోంది.ఎన్డీఏ కూటమి ఏ అవకాశాన్ని కూడా ఇండియా కూటమికి ఇవ్వద్దు అన్నట్టుగా వ్యవహరిస్తోంది. ఇందులో బాగానే నేరుగా కేంద్ర హోమ్ శాఖ మంత్రి రంగంలోకి దిగి మంతనాలు జరుపుతున్నారు. ఇప్పటికే వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు.. ప్రతిపక్ష నేతలతో మాట్లాడుతున్నారు. ఏపీలో అధికారంలో లేకపోయినప్పటికీ రాజ్యసభలో వైసిపికి చెప్పుకోదగిన స్థాయిలోనే ఓట్లు ఉన్నాయి. పార్లమెంటు స్థానాలు కూడా ఉన్నాయి. అలాంటప్పుడు ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ వేసే ఓట్లు కీలకంగా ఉండబోతున్నాయి. అందువల్లే జగన్ ను ఎన్డీఏ నేతలు సంప్రదించినట్టు వార్తలు వస్తున్నాయి. అయితే ఇదే విషయాన్ని జగన్ అధికారికంగా ప్రకటించారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి జగన్ కు ఫోన్ చేశారు. దానికి ఆయన ఎన్డీఏ నేతలు తమతో మాట్లాడారని.. వారికి మాట కూడా ఇచ్చానని.. ఇలాంటప్పుడు మద్దతు ఇవ్వడం సాధ్యం కాదని స్పష్ట చేసినట్టు జగన్ పేర్కొన్నారు. ఇదే విషయాన్ని వైసిపి అధికారిక సోషల్ మీడియా ప్రకటించింది.. అంతేకాదు ఇక్కడ జగన్ ను సర్వ పరిత్యాగి గా ప్రకటించింది. "జగన్ కు వ్యక్తిగతంగా సుదర్శన్ అంటే చాలా గౌరవం. న్యాయ వ్యవస్థ ద్వారా సుదర్శన్ రెడ్డి ప్రజలకు అపరమైన సేవలు అందించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇవ్వలేకపోతున్నందుకు అన్యదా భావించవద్దని జగన్ బాధపడుతున్నారు. రాజ్యాంగ పరిరక్షణకు, ప్రజాస్వామ్యస్ఫూర్తి ని కాపాడేందుకు సుదర్శన్ రెడ్డి విశేష కృషి చేశారు. అయితే ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థిగా ఆయనకు మద్దతు ఇవ్వకపోవడం పట్ల జగన్ బాధపడుతున్నారని" వైసిపి అధికారిక సోషల్ మీడియా సన్నాయి నొక్కులు నొక్కింది.ప్రజాస్వామ్య పరిరక్షణకు.. ప్రజల సమస్యల పరిష్కారానికి సుదర్శన్ రెడ్డి కృషి చేశారని జగన్ చెబుతున్నప్పుడు.. కచ్చితంగా ఆయనకు మద్దతు ఇవ్వచ్చు కదా.. ముందుగానే ఎన్ డి ఏ నాయకులు సంప్రదింపులు జరిపారని చెబుతున్న జగన్.. ఇదే విషయాన్ని ఎందుకు బయటకు చెప్పలేదు. సుదర్శన్ రెడ్డి ఫోన్ చేసిన విషయాన్ని గొప్పగా చెప్పుకున్న జగన్.. ఎన్డీఏ నేతలు తనతో మాట్లాడిన మాటలను మాత్రం చెప్పలేకపోయారు. దీనిని బట్టి మద్దతు ఇస్తానని ముందుగానే జగన్ క్యాంప్ నుంచి సంకేతాలు వెళ్లాయని.. దానికి ఎన్ డి ఏ నేతలు కూడా సుముఖత వ్యక్తం చేశారని.. పైగా కేసుల భయం కూడా ఉంది కాబట్టి.. తప్పనిసరి పరిస్థితుల్లో జగన్ ఎన్ డి ఏ అభ్యర్థికి జై కొట్టారని టిడిపి నేతలు అంటున్నారు. ఒకవేళ ఇండియా కూటమి అభ్యర్థికి గనుక జగన్ మద్దతు ఇస్తే పరిస్థితి మరో విధంగా ఉండేదని.. ఈ పరిస్థితిని గమనించి జగన్ ఎన్ డి ఏ కు ప్లేట్ ఫిరాయించారని టిడిపి నేతలు ఆరోపిస్తున్నారు. తను జైలుకు వెళ్లకుండా ఉండడానికి రెండు పడవల ప్రయాణం చేస్తున్నారని టిడిపి నేతలు దుయ్యబడుతున్నారు.

# రేవంత్ మాస్టర్ మైండ్

## సీబీఐకి అప్పగించడం ద్వారా బీజేపీ కోర్టులోకి బాల్
## కాళేశ్వరం టెన్షన్ తో గులాబీ దళం



హైదరాబాద్, సెప్టెంబర్ 2, కాళేశ్వరం కేసు కేంద్ర దర్యాప్తు సంస్థ చేతిలోకి వెళ్ళింది. కేంద్ర దర్యాప్తు సంస్థ చేతిలో కొన్ని వేల కేసులు ఉన్నాయి. ఇప్పటికే జగన్ అక్రమస్తుల కేసు సంవత్సరాలుగా పెండింగ్లోనే ఉంది. ఆయన కూడా బెయిల్ మీదనే ఉన్నారు. వివేక హత్య కేసు కూడా ఇంతవరకు తేలలేదు. ఇవే కాదు ఇంకా చాలా కేసుల్లో కూడా సిబిఐ అడుగులు అంత వేగంగా లేవు. సిబ్బంది కొరత కూడా కేంద్ర దర్యాప్తు సంస్థను తీవ్రంగా వేధిస్తోంది. ఇదే సమయంలో కాళేశ్వరం కేసు సిబిఐ చేతిలోకి వెళ్ళింది.. ఈ కేసు ఇప్పుడు తేలుతుందా? ఇప్పటికిప్పుడు శిక్ష పడుతుందా? అనే ప్రశ్నలు పక్కన పెడితే.. తెలంగాణ ముఖ్యమంత్రిని గులాబీ పార్టీ తక్కువ అంచనా వేసింది. ఇప్పటికీ కూడా రేవంత్ తమను ఏమీ చేయలేరనే ధీమాలోనే గులాబీ పార్టీ ఉందివాస్తవానికి తెలంగాణ ముఖ్యమంత్రి తన రాజకీయ భవిష్యత్తును మొత్తం తమ పార్టీ మీదనే నిర్మించుకున్నాడనే విషయాన్ని గులాబి నేతలు విస్మరిస్తున్నారు.. పింకు పార్టీ ప్రెసిడెంట్, వర్కింగ్ ప్రెసిడెంట్ వ్యవహరించిన తీరు వల్లే ఆయన ఒక్కసారి గా తెలంగాణలో హీరో అయిపోయాడు. కెసిఆర్ కు ప్రత్యామ్నాయ నాయకుడిగా ఎదిగాడు.. కాంగ్రెసులో గొప్ప గొప్ప నాయకులు ఉన్నప్పటికీ కొడంగల్ శాసనసభ్యుడిని అధిష్టానం ముఖ్యమంత్రి ని చేయాలని భావించిందంటే.. అతని స్టామినా ఏమిటో అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు చూస్తున్న రాజకీయ ప్రణామాలను పరిశీలిస్తే తెలంగాణ సీఎం సాధారణ రాజకీయ నాయకుడిగా కాకుండా అసాధారణ వ్యక్తిగా ఎదుగుతున్నట్టు అర్థమవుతుంది. కేంద్ర దర్యాప్తు సంస్థ విషయంలో ప్రతిపక్షాలు భయపడి సాధారణ సమ్మతిని కూడా రద్దు చేశాయి. ఇలాంటి స్థితిలో ధైర్యంగా జీవో నెంబర్ 51 ను వెనక్కి తీసుకున్నాడు తెలంగాణ ముఖ్యమంత్రి. కేంద్ర దర్యాప్తు సంస్థల నుంచి తనను తాను.. తన పార్టీని కూడా రక్షించుకోగలను అనే ధీమా అతడిలో ఉంది. ఒక రకంగా ఇది రాహుల్ వల్ల కూడా కాలేదు. రాహుల్ లాంటి వ్యక్తి కేంద్ర దర్యాప్తు సంస్థలను నిందిస్తున్న వేళ.. తెలంగాణ సీఎం వేసిన అడుగులు ఆశ్చర్యకరం. రేవంత్ కంటే కూడా ఢిల్లీలో బలం ఎక్కువగా ఉన్న నాయకుడిగా చంద్రబాబు పేరు గడించాడు. అటువంటి వ్యక్తి కూడా కేంద్ర దర్యాప్తు సంస్థ విషయంలో 2019లో జాగ్రత్త పడితే.. రేవంత్ మాత్రం ఏ మాత్రం భయం లేకుండా వ్యవహరిస్తున్నాడు.. కేంద్ర దర్యాప్తు సంస్థ కాళేశ్వరం విషయంలో ముందుకు వెళితే.. ఒకవేళ అక్కడే ఆగిపోతే తెలంగాణ ముఖ్యమంత్రికి వచ్చే ఇబ్బంది లేదు. అంతేకాదు రాజకీయంగా ఆయనకు అనేకంగా లాభాలు ఉన్నాయి. ఒకవేళ అనుకున్న పలుకుబడితో కేసీఆర్ నిర్దోషి అని చెప్పించుకున్నప్పటికీ.. తన దగ్గర ఉన్న ఆధారాలను తెలంగాణ ముఖ్యమంత్రి మొహమాటం లేకుండా బయటపడతాడు.ఇటీవల నేషనల్ సర్కిల్స్ లో జరిగిన చర్చ ప్రకారం.. కేంద్రంలో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలకు ఏ స్థాయిలో పట్టు ఉందో.. తెలంగాణ ముఖ్యమంత్రి కి కూడా అదే స్థాయిలో పట్టు ఉంది. ఇటీవల పార్లమెంటు ఎన్నికల్లో మైండ్ గేమ్ ను ప్రదర్శించిన తెలంగాణ సీఎం.. గులాబీ పార్టీకి ఒక్క సీటు కూడా రాకుండా చేశాడు. చాలామంది అనుకుంటున్నట్టుగా తెలంగాణ త్రీ గోర్జెస్ విషయంలో తెలంగాణ సీఎం టార్గెట్ అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి కాదు. ఇప్పటికీ అతడు రక్షణాత్మక ధోరణిలోనే ఉన్నాడు.. ఒకవేళ ఈ కేసులో ఆయనను అరెస్ట్ చేసే అవకాశం ఉన్నప్పటికీ.. ఆయన దానిమీద దృష్టిసారించలేదు. గులాబీ పార్టీపై సానుభూతి పెంచడం ఎందుకు అన్నట్టుగానే తెలంగాణ ముఖ్యమంత్రి వ్యవహరించినట్టు తెలుస్తోంది.. అందువల్లే అత్యంత తెలివిగా బంతిని కేంద్రం కోర్టులో వేశాడు. ఈ కేసును కేంద్ర దర్యాప్తు సంస్థకు ఇచ్చే విషయంలో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, వేం నరేందర్ రెడ్డి కి మినహా మిగతా ఎవరికి కూడా సమాచారం లేదు. అంతేకాదు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను కూడా తెలంగాణ ముఖ్యమంత్రి అత్యంత సీరియస్ గా తీసుకున్నాడు. అజహారుద్దీన్ కు ఉన్నట్టుండి ఎమ్మెల్సీ ఇచ్చాడు. ఒకరకంగా ఇది గులాబీ పార్టీకి రేవంత్ ఇచ్చిన మాస్టర్ స్ట్రోక్. అజహారుద్దీన్ కు టికెట్ ఇస్తే దివంగత ఎమ్మెల్యే భార్యను బరిలోకి దింపి గెలుద్దామని.. తద్వారా రేవంత్ పరిపాలనను ప్రజలు తిరస్కరిస్తున్నారని గులాబీ పార్టీ ప్రచారం చేద్దామనుకుంది. కానీ ఆ ప్రచారానికి చెక్ పెట్టాడు రేవంత్.. అంతేకాదు మాజీ క్రికెటర్ కు ఎమ్మెల్సీ ఇచ్చి.. గడచిన ఎన్నికల్లో ఓడిపోయిన నవీన్ యాదవ్ కు టికెట్ కన్ఫామ్ చేశాడు. స్థూలంగా చెప్పాలంటే కాళేశ్వరం ఇప్పట్లో తేలకపోవచ్చు.. కాకపోతే గులాబీ పార్టీ ఒకప్పటి మాదిరిగా ఒకప్పటి మాదిరిగా పనిచేయలేదు. అది తెలంగాణ ముఖ్యమంత్రి వేసిన స్కెచ్.

# 500 కోట్ల తో కింది బజార్ చెరువు మహబూబ్ సాగర్ సుందరీకరణ



సీఎం రేవంత్ రెడ్డి తో త్వరలో శంఖుస్థాపన

కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ లతో కలిసి సమీక్ష నిర్వహించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జగ్గారెడ్డి

వచ్చే వినాయక చవితి , బతుకమ్మ పండుగ ల లోపు పనులు పూర్తి చేయాలని నిర్ణయం

....HMDA, మున్సిపల్ , ఇరిగేషన్, RWS అధికారులతో కలెక్టరేట్ లో టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జగ్గారెడ్డి , కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యం లో రివ్యూ సమావేశం

.... మహబూబ్ సాగర్ సుందరీకరికరణ కు చేపట్టబోయే పనులకు సంబంధించి వీడియో ను , PPT ని ప్రదర్శించిన HMDA అధికారులు

... 500 కోట్ల తో మహబూబ్ సాగర్ ను అభివృద్ధి చేసేందుకు ప్రాజెక్ట్ రూపకల్పన చేసినట్లు కలెక్టర్ కు వివరించిన %ఎవీణా% అధికారులు

.... మహబూబ్ సాగర్ చెరువు మధ్యలో భారీ శివుడి విగ్రహం ఏర్పాటు

... బయట నుండి వచ్చే డ్రైనేజీ వాటర్ నేరుగా మహబూబ్ సాగర్ లో కలవకుండా ఏర్పాటు

.... రానున్న ఇరవై ఐదు సంవత్సరాల కు సరిపోయేలా 23.5 mld ట్రీట్ మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసేలా డిజైన్ ను సిద్ధం చేసినట్లు కలెక్టర్ కు వివరించిన అధికారులు

.... భవిష్యత్తు అవసరాల కు తగ్గట్టుగా ట్రీట్ మెంట్ ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచుకునేలా ప్రణాళిక సిద్దం చేయాలని అధికారులకు కలెక్టర్ కు సూచన

.... మహబూబ్ సాగర్ నీటి నాణ్యత పెంచేలా చర్యలు

.... మహబూబ్ సాగర్ ను టూరిజం , రిక్రియేషన్ సెంటర్ గా మార్చేలా ప్రాజెక్ట్ కు రూప కల్పన

.... నేషనల్ హైవే నుండి, ఐఐటి పక్క నుండి మహబూబ్ సాగర్ వరకు 100 ఫీట్ ల లింక్ రోడ్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్దం చేసినట్లు కలెక్టర్ కు వివరించిన జగ్గారెడ్డి

.... ప్రాజెక్ట్ రెండో దశలో. 65 కోట్ల తో డీషిల్టింగ్ చేసే లా ప్రణాళిక ఉందని వివరించిన HMDA అధికారులు

.... చెరువు మధ్యలో ఉన్న సోమేశ్వర ఆలయం అభివృద్ధి

.... మహబూబ్ సాగర్ కట్ట వెడల్పు, సైకిల్ ట్రాక్ , రెండు లేన్ల బీటీ రోడ్ ఏర్పాటు

.... 20 కోట్ల శివుడి విగ్రహం, విగ్రహం వరకు కేబుల్ బ్రిడ్జి ఏర్పాటు

.... వాచ్ టవర్ ఏర్పాటు

.... 9 కోట్ల తో సంగమేశ్వర ఆలయ అభివృద్ధి

.... ప్రాజెక్ట్ రెండవ దశ లో ఐ లాండ్ లు, వాటర్ థీమ్ పార్క్ , బోటింగ్ డెక్ ఏర్పాటు

.... 9 కోట్ల తో బతుకమ్మ ఘాట్, చిల్డ్రన్ ప్లే ఏరియా ఏర్పాటుకు ప్రాజెక్ట్ లో రూపకల్పన

.... ఫిజికల్ హ్యాండీ క్యాపడ్ , వృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్

.... మహబూబ్ సాగర్ అభివృద్ధి కోసం ల్యాండ్ అక్విజేషన్ కోసం రైతుల నుండి భూమి నీ తీసుకునే సమయం లో ప్రైవేట్ మార్కెట్ రేట్ ను పరిగణలోకి తీసుకొని ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్డీవో ను కోరిన జగ్గారెడ్డి

.... అనంతరం కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ , సంబంధిత శాఖల అధికారులతో కలిసి మహబూబ్ సాగర్ ను పరిశీలించిన జగ్గారెడ్డి

.... కట్ట మీద తిరుగుతూ కలెక్టర్ కు గతం లో తాను చేసిన పనులను వివరించిన జగ్గారెడ్డి

.... నిధులు లేకుంటే తన స్వంత డబ్బులు యాభై లక్షల రూపాయల తో మున్సిపల్ డ్రైనేజీ వాటర్ కలవకుండా, సోమేశ్వర ఆలయం చేరుకునేలా రోడ్ నిర్మాణం చేపట్టినట్లు కలెక్టర్ కు వివరించిన జగ్గారెడ్డి



# నగరంలో యుద్ధ ప్రాతిపదికన రోడ్ సేఫ్టీ డ్రైవ్

## డ్రైవ్ లో భాగంగా నేటి వరకూ 11,159 గుంతలను పూడ్చివేత
## ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తున్న కమిషనర్ ఆర్ వి కర్ణన్



**హైదరాబాద్, ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 02:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోడ్డు భద్రత చర్యలలో భాగంగా గుంతల పూడ్చివేత పనులు, క్యాచ్ పిట్ రిపేర్లు, కవర్ రీప్లేస్మెంట్లు, సెంట్రల్ మీడియన్ మరమ్మతులు నిరంతరంగా కొనసాగుతున్నాయి.

సోమవారం కృష్ణా నగర్, నాంపల్లి బంజారాహిల్స్, ఎర్రమంజిల్, జూబ్లీహిల్స్, మచ్చ బొల్లారం, లకిడికపూల్, జవహర్పూర లలో డ్రైవ్ చేపట్టారు. కొత్త సీసీ రోడ్ల నిర్మాణం తో పాటు గుంతల పూడ్చివేత క్యాచ్ పిట్ లకు రిపేర్ చేశారు. సెప్టెంబర్ 2 నాటికీ నగరంలో మొత్తం 13,790 గుంతలు గుర్తించడం జరిగింది. వాటిలో 11,159 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది. నిన్నటి వరకు 10,962 గుంతలను పూడ్చివేయగా, ఇవాళ ఒక్కరోజే 197 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది. ఇప్పటి వరకు 549 క్యాచ్ పిట్స్ రిపేర్లు, 313 కవర్ రీప్లేస్మెంట్లు, 12 సెంట్రల్ మీడియన్ మరమ్మతులు పూర్తి అయ్యాయి.

జోన్ల వారీగా వివరాలు:

ఎల్.బి.నగర్ జోన్లో 2,945 గుంతలు గుర్తించగా, 2,477 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది.

చార్మినార్ జోన్లో 2,315 గుంతలు గుర్తించగా, 1,916 గుంతలను పూడ్చడం జరిగింది.

ఖైరతాబాద్ జోన్లో 1,840 గుంతలు గుర్తించగా, 1,462 గుంతలను పూడ్చడం జరిగింది.

శేరిలింగంపల్లి జోన్లో 1,938 గుంతలు గుర్తించగా, 1,302 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది.

కూకట్పల్లి జోన్లో 2,025 గుంతలు గుర్తించగా, 1,790 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది.

సికింద్రాబాద్ జోన్లో 2,727 గుంతలను గుర్తించగా, 2,212 గుంతలను పూడ్చడం జరిగింది. జీహెచ్ఎంసీ అధికారులు ప్రజలకు ఇబ్బందులు లేకుండా రోడ్డు మరమ్మత్తు పనులు వేగంగా పూర్తిచేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశించారు.

# 2వేల 200 కోట్లతో ఆలయాలకు మాస్టర్ ప్లాన్

హైదరాబాద్, సెప్టెంబర్ 2, తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రధాన ఆధ్యాత్మిక క్షేత్రాలను అభివృద్ధి చేయడానికి భారీ ప్రణాళికలను రూపొందిస్తోంది. భవిష్యత్తులో పెరగనున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ ప్రణాళికలను అమలు చేయనుంది. దేవాలయాల విస్తరణ, మౌలిక సదుపాయాల కల్పన కోసం దేవాదాయ శాఖ రూ. 2,202.35 కోట్ల వ్యయాన్ని అంచనా వేసింది. ఇందులో బాసర, భద్రాచలం, జోగులాంబ సహా 8 ప్రధాన దేవాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించనున్నారు. ధర్మపురిలోని లక్ష్మీనర్సింహస్వామి, మేడారంలోని సమ్మక్క సారలమ్మ ఆలయాల అంచనా వ్యయంపై స్పష్టత రావాల్సి ఉంది.తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన మహాలక్ష్మి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కారణంగా రాష్ట్రంలోని దేవాలయాలకు వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతమున్న సౌకర్యాలు సరిపోకపోవడంతో ఈ మాస్టర్ప్లాన్ అవసరం అని ప్రభుత్వం భావించింది. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకట్రావు ఈ అభివృద్ధి ప్రణాళికలను తయారు చేస్తున్నారు. ఈ ప్రణాళికల్లో భాగంగా రహదారుల విస్తరణ, పార్కులు, ట్రాఫిక్ నిర్వహణ, అన్నదాన కేంద్రాలు, అగ్నిమాపక సేవలు, క్యూలైన్ కాంప్లెక్స్లు, బ్రహ్మోత్సవాలలో సాంస్కృతిక కార్యక్రమాల కోసం వసతులు కల్పించనున్నారు.బాసర జ్ఞాన సరస్వతి దేవస్థానాన్ని నాలుగు దశల్లో రూ. 189.10 కోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందించి, ముఖ్యమంత్రి ఆమోదం కోసం పంపించారు. వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవస్థానాన్ని నాలుగు దశల్లో రూ. 696.25 కోట్లతో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానాన్ని మూడు విడతల్లో రూ. 350 కోట్లతో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయింది, కలెక్టర్ నుంచి తుది ప్రతిపాదనలు అందాల్సి ఉంది.ఇవే కాకుండా, రాష్ట్రంలోని ఇతర దేవాలయాలకు కూడా మాస్టర్ప్లాన్లు సిద్ధమవుతున్నాయి. ఈ ప్రణాళికల అమలుతో భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది. ఈ అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణను ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మార్చడంలో దోహదం చేస్తాయని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టుల పురోగతిపై మరిన్ని వివరాలు త్వరలో వెలువడే ఛాన్స్ ఉంది.

# లోకల్ కండిషన్స్ ఫాలో అవ్వాల్సిందే

హైదరాబాద్, సెప్టెంబర్ 2, తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్ను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక రిజర్వేషన్ విధానం అమల్లో ఉంది. ఇది స్థానిక, స్థానికేతర విద్యార్థుల మధ్య సమాన అవకాశాలను కల్పించడానికి రూపొందించబడింది. ముఖ్యంగా వైద్య విద్య చదవాలనుకునే వారికి సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో చదివిన వారు మాత్రమే స్థానికులుగా పరిగణించబడతారని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పు ప్రకారం నాలుగేళ్ల విద్యను రాష్ట్రంలోనే అభ్యసించాలి. ఇది వరకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను చీఫ్ జస్టిస్ బీఆర్ గవాన్ నేతృత్వంలోని ధర్మాసనం పక్కన పెడుతూ ఈ సంచలన తీర్పును వెలువరించింది.తెలంగాణలో వైద్య విద్యలో స్థానికతకు ప్రాధాన్యం ఇవ్వాలన్న అంశంపై సుదీర్ఘకాలంగా చర్చ సాగింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 33 ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని ఈ తీర్పులో వెల్లడించింది. దీని వ్ ఎంసీహెచ్, ఎంఎస్, ఎంబీబీఎస్, పీజీ కోర్సుల్లో స్థానిక అభ్యర్థులకే ప్రాధాన్యం లభిస్తుంది.కనీసం నాలుగేళ్లపాటు ఆ రాష్ట్రంలో చదివినవారే స్థానికులుగా అర్హత సాధిస్తారని కోర్టు స్పష్టం చేసింది. దీంతో తెలంగాణలో చదివిన విద్యార్థులకే మెడికల్ కాలేజీల్లో సీట్లు పొందడంలో అధిక అవకాశం ఉంటుంది. ఇతర రాష్ట్రాల అభ్యర్థులు మాత్రం కేవలం ఆల్ ఇండియా కోటా కింద లభించే 15 శాతం సీట్లకే అర్హులు అవుతారు. మిగిలిన 85 శాతం సీట్లు పూర్తిగా స్థానిక విద్యార్థులకే కేటాయించబడతాయి.న్యాయమూర్తుల అభిప్రాయం ప్రకారం వైద్య విద్య ఒక రాష్ట్ర ప్రజల అవసరాలకు అనుసంధానమై ఉంటుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్యుల కొరతను పూరించాలంటే.. స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వడం అవసరమని పేర్కొన్నారు. ఈ తీర్పుతో తెలంగాణలో చదువుకున్న వారికి మెరుగైన అవకాశాలు లభించగా.. ఇతర రాష్ట్రాల విద్యార్థులకైతే ప్రవేశ అవకాశాలు తగ్గిపోతాయి.ప్రస్తుతం తెలంగాణలోని విద్య, ఉద్యోగాల్లో 95 శాతం సీట్లు స్థానిక అభ్యర్థులకు కేటాయిస్తారు. మిగిలిన 5 శాతం సీట్లు స్థానికేతర విద్యార్థులకు లభిస్తాయి. వీటిలో కూడా స్థానికులు పోటీపడే అవకాశం ఉంటుంది. అయితే.. ఒకటవ తరగతి నుంచి 7వ తరగతి వరకు వరుసగా నాలుగు సంవత్సరాలు ఏదైనా జిల్లాలో చదివితేనే 'లోకల్ క్యాండిడేట్' హోదా వస్తుంది. ఈ నిబంధన ప్రకారం ఎంపికలు జరుగుతాయి. వైద్య విద్యలో 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు తెలంగాణలో చదివిన వారు మాత్రమే స్థానికులుగా పరిగణించనున్నారు.

# హాస్టల్ లను ఆకస్మిక తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 2** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పలు హాస్టల్ లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు బీసీ, ఎస్సీ హాస్టల్ బాలికలు, డిగ్రీ, పీజీ హాస్టల్ లను ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. హాస్టల్ లో నిర్వహించే బోజన సదుపాయాలు, వండే ప్రదేశాలను, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# మర్పల్లి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
## మండల అధ్యక్షులు టి సురేష్ కుమార్




**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్2( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి / మార్కెట్ కమిటీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులుపంపిణీ చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మర్పల్లి మండలఇన్చార్జి టి సురేష్ కుమార్ తెలిపారు మన ప్రియతమ నాయకులు గొప్ప వ్యక్తిత్వం ఉన్న నాయకులు పేదల పెన్నిధి అభివృద్ధి ప్రదాత జనహృదయాల్లో తరగతి ముద్ర వేసి దివికెగిసిన ప్రియతమ నేత స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి పూలమాల ధరించి పూలతో వర్ధంతి తెలిపారు ప్రజల కోసం అహర్నిశలు కష్టపడీ న గొప్ప నాయకుడు డాక్టర్




వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ తెలిపారు ప్రజల సంక్షేమం కోసం108 మరియు పావుల వడ్డీ పేదలందరికీ ఇల్లు పెన్షన్లు ఆరోగ్యశ్రీ జలయజ్ఞం ఇలా అనేక సంక్షేమ పథకాలు ప్రజల కోసం వారు ప్రవేశపెట్టారని మర్పల్లి మండల ఇన్చార్జి టి సురేష్ కుమార్ తెలిపారు వికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ శాసన సభ పతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు 22 మంది నిరుపేదలకు 11 లక్షల 44 వేల 400 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో మర్పల్లి మండల ఇన్చార్జి టి సురేష్ కుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ పసియోద్దీన్ నాగేష్ రవీందర్ అశోక్ రెడ్డి నర్సింలు యాదవ్ ఎం సురేష్ కుమార్ శివ సాయి శ్రీనివాస్ ధర్మ సింగ్ భూపాల్ లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# వేములవాడ లో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** మంగళవారం రోజున వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథంలో నడిపించిన మహా నాయకుడు ఆయనని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడే నైజం ఆయనది. పేదల కన్నీళ్లను తుడిచిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో అమలైన ఫీజు రియంబర్స్మెంట్, ఉచిత విద్యుత్, రైతు కొనుగోలు కేంద్రాల వంటి పథకాలు ఆయనకు ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనంగా నిలిచారని గుర్తు చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి అభివృద్ధి పట్ల చూపిన తపనను వివరిస్తూ 2005 సంవత్సరంలో మల్యాల వద్ద1737 కోట్ల రూపాయలతో ఎల్లంపల్లి ప్రాజెక్టు కోసం కుస్థాపన చేయడం, చందుర్తి చెరువు,ఫాజుల్ నగర్, రుద్రంగి, నాగారం రిజర్వాయర్లు పూర్తి, వేములవాడలో 9 కోట్లతో తాగునీటి ప్రాజెక్టు, నాలుగు జూనియర్ కళాశాలలు, అగ్రహారంలో సైన్స్ వింగ్ మంజూరు వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. విద్య, వైద్యం, సాగునీరు రంగంలో ఆయన అందించిన సేవలు విశేషం అని చెప్పారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి చిరకాల కోరిక రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే అని, నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అదే మార్గాన్ని కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తుందన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన సాగుతుందని పేర్కొన్నారు. వైయస్సార్ ఎక్కడ ఉన్న వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నామని, ఈ తరం యువత ఆయన ఆలోచనల బాటలో నడవాలని, ఆయన అందించిన సేవలు మరువలేనివని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కూరగాయల కొమురయ్య, చిలుక రమేష్, పీర్ మహ్మద్, వలీ మమ్మద్, నాగుల విష్ణు ప్రసాద్, సంఘ స్వామి యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, ముప్పిడి శ్రీధర్, పులి రాంబాబు గౌడ్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం

హైదరాబాద్, సెప్టెంబర్ 2, తెలంగాణను భారీ వరదలు ముంచెత్తాయి. గత కొద్ది రోజుల నుంచి భారీ వర్షాలు పడుతుండటంతో పాటు క్లౌడ్ బరస్ట్ జరగడంతో కొన్ని జిల్లాల్లో నీరు నిలిచిపోయింది. అనేక ప్రాంతాలు నీట మునిగిపోయాయి. ప్రధానంగా మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి, ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో వరద తీవ్రత ఎక్కువగా ఉంది. వరద నీరు ఇంకా తొలిగిపోలేదు. ఇంకా కొన్ని ప్రాంతాలు నీటిలోనే నానుతున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో వరద నీరు తొలిగిపోలేదు. కొద్దిగా శాంతించిన చోట ఇళ్లలో బురద పేరుకుపోయింది. దీంతో వ్యాధుల వ్యాప్తి జరిగే అవకాశముందన్న ఆందోళన వ్యక్తమవుతుంది. కలుషిత నీరు తాగడంతో పాటు దోమల కారణంగా అనేక రకాలైన వ్యాధులు వ్యాపించే అవకాశాలున్నాయని వైద్య నిపుణులు చెబుతన్నారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు మరియు వరదలు తెలంగాణను అతలాకుతలం చేశాయి. నదులు, వాగులు, కాల్వలు ఉప్పొంగాయి. రైల్వే ట్రాక్ లు కూడా కొట్టుకుపోయాయి. పంట పొలాలల్లో ఇసుక మేట వేసింది. ఇళ్లలోకి నీరు చేరి బురద మయంగా మారింది. ఇప్పుడిప్పుడే పునరావాస కేంద్రాల నుంచి ఇళ్లకు బయలుదేరిన వారు కొందరయితే మరికొందరు వరద నీటిలోనే ఇళ్లలోనే కాలం గడుపుతున్నారు. మెదక్ జిల్లాలో రెండు రోజుల పాటు అరవై సెంటీమీటర్ల వర్షపాతం నమోదయిందని వాతావరణ శాఖ చెప్పింది. ఇళ్లూ, వాగులూ ఏకమయ్యాయి. అయితే ఇప్పుడు వరద తగ్గుముఖం పట్టినా వ్యాధుల ప్రమాదం పొంచి ఉందని ఆందోళన అధికంగా ఉందివరదల తర్వాత ఎక్కడైనా వ్యాధులు సులువుగా సంక్రమిస్తాయి.కలుషిత నీటిని తాగడం వల్ల, దోమల కారణంగా అనేక రకాల వ్యాధులు వస్తాయి. అందులోనూ పశువులు కూడా పెద్ద సంఖ్యలో మరణించడంతో జంతు కళేబరాలనుంచి వచ్చే ఇన్ ఫెక్షన్లు కూడా మనుషులకు సోకే ప్రమాదముంది. ప్రజారోగ్యం ఇప్పుడు ప్రమాదంలో పడినట్లయింది. వరద నీరు ఎక్కువ కాలం నిలిచిపోవడం వల్ల దోమల వ్యాప్తితో చికెన్ గున్యా, కలరా, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు సంక్రమించే అవకాశముందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే వరద బాధిత ప్రాంతాల్లో ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, అలాగే రక్షిత మంచినీటిని వరద బాధితులకు కొన్ని రోజుల పాటు అందచేయాలని కోరుతున్నారు. పారిశుద్ధ్యం దెబ్బతినడం, అపరిశుభ్రవాతావరణంతో రోగాలు సంక్రమించే అవకాశముందని చెబుతున్నారు. ప్రభుత్వం ఈ దిశగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

# జిల్లాలో వ్యవసాయ యాంత్రీకరణ అభివృద్ధి దిశగా చర్యలు
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 :** వ్యవసాయ సాగును సులభతరం చేసేందుకు ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా వ్యవసాయ,గ్రామీణ అభివృద్ధి,బ్యాంకింగ్,ఉద్యానవన, పట్టు పరిశ్రమల శాఖల అధికారులతో వ్యవసాయ యాంత్రికరణ,జాతీయ ఆహార భద్రత పథకం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రైతుల శారీరక శ్రమను తగ్గించి వ్యవసాయ సాగులో పనిముట్ల వినియోగాన్ని పెంపొందించి పంట సాగును సులభతరం చేసేందుకు ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా అవకాశం కల్పిస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో 2025 - 26 సంవత్సరానికి గాను పథకం అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని మండలాలలో లబ్ధిదారుల ఎంపికకు కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు.మొక్కల సంరక్షణ, ట్రాక్టర్ సహాయ పరికరాలతో పాటు వివిధ రకాలైన పరికరాలను వినియోగించి జిల్లాలోని 3 వేల 458 హెక్టార్లలో పంట సాగు కొరకు 2 కోట్ల 35 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు.ఈ పథకంలో ఎస్.సి., ఎస్.టి.,మహిళా రైతులు,చిన్న కమతాల రైతులకు 50 శాతం రాయితీ, పెద్ద కమతాలు,మిగతా రైతులకు 40 శాతం రాయితీతో పరికరాలు అందించడం జరుగుతుందని తెలిపారు. జాతీయ ఆహార భద్రత, పోషణ పథకం క్రింద 2025 - 26 సంవత్సరానికి గాను వానాకాలం 2025,యాసంగి 2025-26 గాను 4 వేల 432 హెక్టార్లలో వరి ధాన్యం, పప్పు ధాన్యాలు,పత్తి పంటలు సాగు చేసేందుకు 57 లక్షల రూపాయలతో లక్ష్యాలను ఆమోదించడం జరిగిందని తెలిపారు.ఈ పథకం క్రింద వానాకాలం 2025 కు గాను 100 శాతం రాయితీతో 24 క్వింటాళ్ల వరి (డెమో),50 శాతం రాయితీతో 66.8 క్వింటాళ్ల వరి (సాధారణ) విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలోని అన్ని మండలాలలో ఈ పథకం అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వరి విత్తనాలతో పాటు సేంద్రియ ఎరువులు,పి.పి.కెమికల్స్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో వ్యవసాయ సాగు విస్తీర్ణం పెంపొందించే దిశగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భుక్యా ఛాత్రు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనిత సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వరసిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలులో పాల్గొన్న.. మహేందర్ గౌడ్ దంపతులు



**కూకట్ పల్లి( ప్రజాబలం ) సెప్టెంబర్ 02:** ఎన్టీఆర్ నగర్‌లో శ్రీ వరసిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సీనియర్ రిపోర్టర్ బుర్ర మహేందర్ గౌడ్ కుటుంబ సభ్యులు పాల్గొని వినాయకునికి మకరందార్చన చేసి, గణనాథుని ఆశీర్వాదంతో సమాజం సుఖసంతోషాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు. గణనాథుడిని ప్రతి బస్తీలో ప్రతిష్ఠించడం వల్ల ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుంది. సమాజం ఐక్యతతో ముందుకు సాగుతుంది అని ఆయన పేర్కొన్నారు.వినాయక మండప ప్రాంగణంలో యూత్ అసోసియేషన్ సభ్యులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, చిన్నారులు వినాయక భజనలు, శ్లోకాలతో భక్తులను అలరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా వందలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులు, కాలనీ పెద్దలు, మహిళలు, యువతీయువకులు పాల్గొని గణనాథుడి పూజలో భాగమయ్యారు.

# మహానేతకు ఘన నివాళి
## వైయస్ వర్ధంతి కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఇల్లందు ప్రతినిధి సెప్టెంబర్ 2 (ప్రజాబలం)** దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రజా హృదయ నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమాలు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా బస్టాండ్ లో ప్రతిష్టించబడిన వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలించిన కాలమును స్వర్ణ యుగము లాగా పరిపాలించారు. ఆ మహానుభావుడు ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ 108 పథకం వలన ఎంతోమంది జీవితాలు ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డారు. ఫీజు రియంబర్స్మెంట్ పథకం వలన కొన్ని లక్షల మంది పేద విద్యార్థులు ఇప్పటివరకు ఇంజనీరింగ్, డాక్టర్లు కాగలిగారు. నాడు కిలో బియ్యం రూపాయి పథకం ప్రవేశపెట్టి పేదవారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు చిరస్మరణీయంగా నిలిచిపోయిన ఆ పథకాలు దేశవ్యాప్తంగా అమలవుతున్నాయని మల్లి బాబు యాదవ్ తెలిపారు. సెప్టెంబర్ 2, 2009 మంగళవారం నాడు అంటే ఇదే రోజున ప్రజా కార్యక్రమాల కొరకు రచ్చబండ కార్యక్రమానికి బయలుదేరినప్పుడు జరిగిన దుర్ఘటనలో మరణించినప్పుడు ఈ దేశంలో ఎవరికీ లేని విధంగా కొన్ని లక్షల మంది అన్నం తినకుండా, ఆర్తితో బాధతో తమ దగ్గర కుటుంబ సభ్యులు చనిపోతే ఎలా వేదనపడ్డారో, అలా బాధపడ్డారని, కొన్ని లక్షల కుటుంబాలలో ఈనాటికి ఆ మహానుభావుని చిత్రపటాలను పెట్టుకొని ఉన్నవాళ్లు ఎందరో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరం పేదల కోసం పాటుపడిన ఆ మహానుభావుని ఆదర్శంగా తీసుకొని రాజకీయ నాయకులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవడానికి ప్రయత్నం చేయాలని, వారి ఆశయాలను సాధించుకోవడానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, భూక్య నాగేంద్రబాబు,శీలం పుల్లయ్య,, దొడ్డ శ్రీను, జక్కంపూడి వెంకటేశ్వర్లు జక్కంపూడి కోటయ్య, కాంపాటి రామ్మూర్తి సురభి మంగయ్య, నాగండ్ల జగ్గయ్య, జొన్నలగడ్డ వెంకటాచారి సాయి తదితరులు పాల్గొన్నారు

# వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 2** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో కొద్ది రోజుల్లో నిర్వహించనున్న వినాయక నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనానికి అవసరమగు జేసీబీలు, క్రేన్లు, బ్లేడ్ ట్రాక్టర్ లు అవసరమగు చోట ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ సిబ్బంది పలువురు అధికారులకు సూచనలు చేశారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అడ్డంకులు లేకుండా నిమజ్జనం నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం, ఈఈ శ్రీకాంత్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఓటు చోరీ కాదు రాహుల్ గాంధీ బ్రెయిన్ చోరీ

**బీజేపీ గెలిస్తే ఓటు చోరీ, కాంగ్రెస్ గెలిస్తే మాత్రం కాదా? ఇదేంటి తీరు?**

**కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసం రజాకార్ల వారసుల కాళ్లు పట్టుకుని దాసోహం అవుతోంది**

**కాంగ్రెస్‌కి మెజారిటీ లేకపోయినా, తెలంగాణా బిల్లు ఆమోదం పొందింది బీజేపీ మద్దతుతోనే.**

**సుష్మా స్వరాజ్, రాజ్‌నాథ్ సింగ్ వంటి నాయకుల కృషి వల్లే తెలంగాణా సాధ్యమైంది**

**గతంలో నిజాం రాజు గొప్పోడు అని కేసీఆర్ పొగిడారు.**

**తెలంగాణ ప్రజలపై నరమేధం చేసిన నిజాం ఎలా గొప్ప పాలకుడు?**

**బీఆర్ఎస్ సమాధానం చెప్పాలి బిజెపి తెలంగాణ అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు డిమాండ్**




**హైదరాబాద్ (నల్గొండ) సెప్టెంబర్ 2 (ప్రజాబలం న్యూస్ )**బీసెప్టెంబర్ 17వ తేదీ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నల్గొండ జిల్లా గుండ్రాంపల్లిలో బిజెపి తెలంగాణ అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడి ప్రాణ త్యాగం చేసిన అమరవీరులకు నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు మాట్లాడుతూ నిజాం నిరంకుశత్వ పాలనలో గుండ్రాంపల్లిలో 26 మందిని రజాకార్లు దారుణంగా హతమార్చి బావిలో పడేసిన ఘటన మనకు మరిచిపోలేని విషాద ఘట్టం. ఆ అమరవీరుల, త్యాగధనుల కుటుంబాలకు పాదాభివందనం చేస్తున్నానన్నారు. గుండ్రాంపల్లి గ్రామం సాహస చరిత్రకు ప్రతీక. ఇక్కడికి రావడం నాకు ఎంతో ప్రోత్సాహాన్నిచ్చింది.హైదరాబాద్ స్టేట్‌కు సెప్టెంబర్ 17న స్వాతంత్ర్యం వచ్చింది.1947 ఆగస్టు 15న భారత్‌లో ఎక్కడైనా త్రివర్ణ పతాకం ఎగురుతుంటే, నిజాం పాలనలో ఉన్న హైదరాబాద్ రాష్ట్రంలో మాత్రం ఎక్కడా భారత జెండా ఎగరలేదు. తెలంగాణ సహా మహారాష్ట్ర, కర్నాటక జిల్లాలతో కూడిన హైదరాబాద్ సంస్థానాన్ని నిజాం స్వతంత్ర ఇస్లామిక్ దేశంగా ఉంచాలని చూశాడు. కుదరని పక్షంలో పాకిస్తాన్‌తో కలుపుకోవాలని ప్రయత్నించాడు.నిజాం నిరంకుశత్వాన్ని ప్రజలు ధైర్యంగా ఎదుర్కొన్నారన్నారు.. సర్దార్ వల్లభభాయ్ పటేల్ నేతృత్వంలో 'ఆపరేషన్ పోలో' ద్వారా భారత సైన్యం హైదరాబాద్‌ను భారతదేశంలో విలీనం చేసింది. సెప్టెంబరు 17, 1948న తెలంగాణకు స్వాతంత్ర్యం లభించింది.ప్రజల ధైర్యం, సర్దార్ వల్లభభాయ్ పటేల్ కఠిన నిర్ణయం, 'ఆపరేషన్ పోలో'లో భారత సైన్యం వీరోచిత పోరాటం వల్లే 1948 సెప్టెంబర్ 17న నిజాం లొంగిపోయాడు. తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చింది.ఈరోజు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి కృషి కారణమే. వారికి మనమంతా రుణపడి ఉన్నాం.సెప్టెంబర్ 17ను అధికారికంగా విమోచన దినోత్సవంగా జరపాలనే డిమాండ్ మొదట సీహెచ్. విద్యాసాగర్ రావు లేవనెత్తారు. ఆనాడు ఆయన సూచనతోనే అన్ని పార్టీ కార్యాలయాలకు ((కాంగ్రెస్, కమ్యూనిస్టు, తెలుగుదేశం, ఆ తదనంతరం టీఆర్ఎస్) వెళ్లి ఈ చరిత్రను వివరించాను.నేడు ఆ కార్యాలయాల్లో మూడు రంగుల జెండా ఎగురవేసి "జనగణమన" పాడుతున్నామంటే అది విద్యాసాగర్ రావు గారి కృషి ఫలితం అని అన్నారు.. అందులో నేను భాగస్వామి కావడం గర్వకారణంగా ఉంది.కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు సెప్టెంబర్ 17ను అధికారికంగా విముక్తి దినోత్సవంగా జరుపుతున్నాయి. కానీ సంతుష్టీకరణ రాజకీయాల కారణంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలకులు, తరువాత టీఆర్ఎస్%-%కాంగ్రెస్ ప్రభుత్వాలు వెనకడుగు వేశాయి.ఉద్యమ సమయంలో కేసీఆర్ సెప్టెంబర్ 17 అధికారికంగా జరుపుతానని చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక వాగ్దానం నిలబెట్టుకోలేదు. ప్రజల ఆకాంక్షను వమ్ము చేశారు.బీజేపీ మాత్రమే ఇచ్చిన మాట నిలబెట్టుకుంది. కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుతోంది.తెలంగాణ రాష్ట్రంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు అధికారికంగా జరగాలంటే.. 2028లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాల్సిందే నన్నారు.. అది ఖాయం.నిజాం వ్యతిరేక పోరాటంలో భైరాన్‌పల్లి బురుజు, పరకాల అమరధామం, నిజామాబాద్ జైలు, నిర్మల్ సహా అనేక ప్రదేశాలు కీలక ఘట్టాలకు సాక్ష్యాలుగా నిలిచాయి.విమోచన దినోత్సవ చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం మజ్లిస్ భయంతో పెట్టడం లేదు. ఖాసీం రజ్వీ, రజాకార్ల వారసులకు కాంగ్రెస్%-%బీఆర్ఎస్ పార్టీలు కవలపిల్లలవంటివి.నిజాం పాలనలో జరిగిన అకృత్యాలు మరువలేనివి. రజాకార్లు గుండ్రాంపల్లిపై దాడి చేసి ప్రజలను నీరు లేని బావిలో పడేసి సామూహిక దహనం చేశారు.తెలంగాణ మహిళలను వివస్త్రాలను చేసి బతుకమ్మ ఆడించారు. ఆడబిడ్డలపై అత్యాచారాలు జరిగాయి. ఒకేరోజు 96 మందిని హతమార్చారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటుంది కానీ కాంగ్రెస్ ఆలస్యం వల్ల వందలాది మంది విద్యార్థులు ప్రాణత్యాగం చేశారన్నారు..తెలంగాణ ఇచ్చింది సోనియమ్మ కాదు. సోనియమ్మ వందలాది యువకులను బలితీసుకుంది. తెలంగాణ ఇచ్చామని చెప్పుకునే నైతిక హక్కు కాంగ్రెస్ కు లేదు.బీఆర్ఎస్ పార్టీ కూడా తెలంగాణ తెచ్చామని చెబుతోంది. కానీ పార్లమెంటులో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు వారి ఎంపీలు హాజరే కాలేదు.కాంగ్రెస్‌కి మెజారిటీ లేకపోయినా, బిల్లు ఆమోదం పొందింది బీజేపీ మద్దతుతోనే. సుష్మా స్వరాజ్, రాజ్‌నాథ్ సింగ్ వంటి నాయకుల కృషి వల్లే సాధ్యమైంది.గతంలో నిజాం రాజు గొప్పోడు అని కేసీఆర్ పొగిడారు. కానీ తెలంగాణ ప్రజలపై నరమేధం చేసిన నిజాం ఎలా గొప్ప పాలకుడు? బీఆర్ఎస్ సమాధానం చెప్పాలి.కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసింది. ఇప్పుడు కూడా కాంగ్రెస్ పాలన నిజాం తరహాలోనే నడుస్తోంది.కాంగ్రెస్ 42% ఇవ్వాల్సిన బీసీ రిజర్వేషన్లలో 10% ముస్లింలకు కట్టబెట్టాలని చూస్తోంది. ఎందుకంటే వారికి ఓవైసీల మద్దతు ముఖ్యం.తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు, యువత చేసిన పోరాటాన్ని మరచిపోతున్నారు.తెలంగాణ సంపదను దోచుకున్నది బీఆర్ఎస్. అదే మాట స్వయంగా కేసీఆర్ కుటుంబ సభ్యురాలే చెబుతున్నారు. తెలంగాణ సొమ్మును దోచుకున్న డబ్బును సరిగ్గా పంచుకోలేకపోవడంతో ఈరోజు ఆ కుటుంబంలో గొడవలు అవుతున్నాయి. తెలంగాణ ప్రజల సంపదను దోచుకుని పాలనను విస్మరించిన పార్టీ బీఆర్ఎస్.నేడు కాంగ్రెస్ కూడా అదే దారిలో నడుస్తోంది. ఆ పార్టీ ఎమ్మెల్యేలు కలెక్టర్లను బెదిరించి భూకబ్జాలు చేస్తున్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు నిజంగా తెలంగాణ ప్రజల శ్రేయస్సుపై చిత్తశుద్ధి ఉంటే, భారతదేశంపై గౌరవం ఉంటే సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా జరపాలి. లేకుంటే ఆ అర్హత మీకు లేదు.ఓటు దొంగతనం జరిగిందని, అందుకే కాంగ్రెస్ ఓడిపోయిందని రాహుల్ గాంధీ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కానీ అసలు విషయం ఓటు చోరీ కాదు%ౌ% రాహుల్ గాంధీ బ్రెయిన్ చోరీ. బీజేపీ గెలిస్తే ఓటు చోరీ, కాంగ్రెస్ గెలిస్తే మాత్రం కాదా? ఇదేంటి తీరు?కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసం రజాకార్ల వారసుల కాళ్లు పట్టుకుని దాసోహం అవుతోంది.త్వరలో జూబ్లీహిల్స్ ఎన్నికలు రాబోతున్నాయి. అక్కడ మజ్లిస్ పార్టీకి చెందిన ఇండ్లలో ఒక్కో ఇంటిలో 60 నుండి వందల దొంగ ఓట్లు ఉన్నాయని వాస్తవం.మజ్లిస్ గెలిచే 7 నియోజకవర్గాల్లో ఒక్కో ఇంట్లో వందల దొంగ ఓట్లు ఉన్నాయి. రోహింగ్యాలు కూడా ఓటర్ల జాబితాలో ఉన్నారు. ఇది అసలు ఓటు చోరీ.రాహుల్ గాంధీ ఓటు చోరీ అంటూ అబద్ధ ప్రచారం చేస్తున్నారు. అసలు ఓటు చోరీ కాదు, రాహుల్ గాంధీ బ్రెయిన్ చోరీ.హిందువులకు అన్యాయం జరిగితే కాంగ్రెస్ పార్టీ కళ్ళు మూసుకుంటుంది. కానీ ముస్లింలకు మాత్రం విద్య, ఉద్యోగాల్లోనే కాకుండా రాజకీయ, మతపరమైన రిజర్వేషన్లు ఇవ్వాలనుకుంటోంది.సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా జరిపి త్రివర్ణ పతాకం ఎగురవేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని మేము డిమాండ్ చేస్తున్నాం.తెలంగాణ విముక్తి చెంది భారతదేశంలో భాగమై, స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామంటే దాని వెనుక అనేక మంది వీరుల త్యాగాలు ఉన్నాయి.అందుకే సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి బీజేపీ కృషి చేసింది, ఉద్యమించింది. తెలంగాణ విమోచన దినోత్సవం వల్లే తెలంగాణ ఉద్యమం కూడా బలపడింది.భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను రాష్ట్రంలోని అన్ని మండలాల స్థాయిలో ఘనంగా జరుపుతోంది. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని నేను కోరుతున్నాను.

## రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగం, యువత వీరోచిత పోరాటం

**కాసిం రీజ్వీ రజాకార్ సైన్యం గుండ్రంపల్లి, వీరభైరానపల్లి, పర్కల, గొరాట వంటి గ్రామాలపై దాడి చేసి వందలాది అమాయకులను ఊచకోత కోసింది**

**తెలంగాణ చరిత్రలోనే అతి పెద్ద మరణకాండలలో గుండ్రంపల్లి ఒకటిగా నిలిచింది**

**గుండ్రంపల్లి అమరవీరులకు మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ఘన నివాళ్ళు**




**హైదరాబాద్ సెప్టెంబర్ 2 (నల్గొండ-గుండ్రంపల్లి) (ప్రజాబలం న్యూస్ )**ప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలలో భాగంగా నల్గొండ జిల్లా గుండ్రంపల్లి గ్రామంలో రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి వీరమరణం పొందిన 300 మందికి పైగా అమరవీరులకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు , మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గారు నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సభలో డాక్టర్ నర్సయ్య గౌడ్ ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగం, యువత వీరోచిత పోరాటం చేసింది. కాసిం రీజ్వీ రజాకార్ సైన్యం గుండ్రంపల్లి, వీరభైరానపల్లి, పర్కల, గొరాట వంటి గ్రామాలపై దాడి చేసి వందలాది అమాయకులను ఊచకోత కోసింది. తెలంగాణ చరిత్రలోనే అతి పెద్ద మరణకాండలలో గుండ్రంపల్లి ఒకటిగా నిలిచింది" అని తెలిపారు.వీరభైరానపల్లి ఘటనలో 200 మంది, గుండ్రంపల్లిలో 350 మందికి పైగా, పర్కలలో 22 మంది (150 మంది గాయాలు), గొరాట గ్రామంలో 200 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని ఆయన గుర్తు చేశారు.అలాగే రజాకార్ల నేత ఖాసీం రీజ్వీని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక విమానంలో పాకిస్తాన్‌కు పంపడం చరిత్రలో మరక అని వ్యాఖ్యానించారు. "సెప్టెంబర్ 17న సర్దార్ వల్లభభాయ్ పటేల్ జోక్యంతో తెలంగాణ విముక్తి సాధ్యమైంది. అదే రోజు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి జన్మదినం కూడా ఉండటం యాదృచ్ఛికం" అని అన్నారు.నల్గొండ జిల్లా రైతాంగ సాయుధ పోరాటానికి కేంద్రబిందువుగా నిలిచిందని గుర్తు చేస్తూ, "ఈ ప్రాంతంలోని పోరాట స్ఫూర్తిని ప్రతిబింబించే విధంగా గుండ్రంపల్లిలో జాతీయ స్థాయిలో అమర వీరుల స్ఫూర్తి చిహ్నం నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. అలాగే సెప్టెంబర్ 17ను అధికారికంగా 'తెలంగాణ విమోచన దినోత్సవం'గా జరపాలి" అని ఆయన స్పష్టం చేశారు.బీజేపీ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తరువాత అమర వీరులు ప్రాణత్యాగం చేసిన ఈ నాలుగు ప్రాంతాల్లో అధికారికంగా స్మారక స్థూపాలు నిర్మించి, రాష్ట్ర స్థాయిలో విమోచన దినోత్సవాన్ని జరిపే కట్టుబాటు ఉందని ఈ సందర్భంగా తెలిపారు.

## వైఎస్సార్ కు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య నివాళి



**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 2 (ప్రజాబలం న్యూస్)**బీ:డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆ దివంగత నేతకు ఘనంగా నివాళులు అర్పించారు. అభివృద్ధి , సంక్షేమం పై దృష్టి పెట్టి జన నేతగా ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన కొనియాడారు.హైదరాబాద్ బంజారాహిల్స్ లోని తన అధికార నివాస గృహంలో రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలు సాధించాలన్నారు. పేద ప్రజలకు మేలు చేయాలనే తపన.. మాటకు కట్టుబడే మనస్తత్వం.. ఆప్యాయత.. కలబోసిన దరహాసం వైఎస్సార్ సొంతమన్నారు. ఆ మహానేత, దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ప్రతి ఒక్కరు ఆయన ఆశయ సాధనకు కృషి చేయడమే నిజమైన నివాళి అని అన్నారు

## భక్తి భావంతో పాటు ప్రజా నాయకులుగా రాణించాలి

## యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించుకోవాలి

## టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ



**నాగర్ కర్నూల్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** సాంప్రదాయబద్ధంగా గణేష్ చతుర్థి ఉత్సవాలను నిర్వహిస్తున్న శ్రీ శ్రీ గంగా భవాని అసోసియేషన్ 30వ వార్షికోత్సవాన్ని కొనసాగించడం ప్రశంసనీయం నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ లో శ్రీ శ్రీ గంగా భవాని యూత్ అసోసియేషన్ 30వ వార్షికోత్సవాన్ని సందర్భంగా వారి ఆహ్వానం మేరకు టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ జిల్లా అధ్యక్షులు ఎస్ రామచంద్రయ్య తాలూకా అధ్యక్షులు జలకం మద్దిలేటి కార్యదర్శి బచ్చల కూర కుర్మయ్య ఉపాధ్యక్షులు ఎస్పీ మల్లికార్జున సాగర్ కారంగి గోవిందు స్వాములు సిపి నాయుడు రమణ భాను ప్రకాష్ కేశవులు శివ మల్లేష్ తరుణ్ సురేందర్ రాము సీనియర్ రిపోర్టర్ గద్దె వెంకట రాములు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు శ్రీ శ్రీ గంగా భవాని కమిటీ సభ్యులు ఉరి హరికృష్ణ తోపాటు సభ్యులు కలిసి టిడబ్ల్యూజేఎఫ్ నాయకులకు విలేకరులకు శాలువాలతో సత్కరించారు



అనంతరం ఈ సందర్భంగా టిడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ జిల్లా తాలూకా నాయకులు విలేకరులు మాట్లాడుతూ

శ్రీశ్రీ గంగాభవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేటికీ 30 వా గణేష్ చతుర్థి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ఏడు రోజులుగా తెలుగు వీధి కాలనీవాసులతోపాటు పట్టణంలోని ప్రజలకు మహిళలకు భక్తి భావం పెంపొందిస్తూ పలు సూచనలతో చైతన్యం కల్పిస్తూ వస్తున్నారు గణేశుని మండపం లో సత్యనారాయణ వ్రతాలు పట్టణ ప్రజలకు నిత్య అన్నదాన ప్రసాదాలు రంగవల్లికలతో పాటు దీపోత్సవాలు మహిళల చేత చేపట్టిస్తూ చేస్తుండడాన్ని ప్రశంసించారు

శ్రీశ్రీ గంగాభవాని యూత్ అసోసియేషన్ వారు పట్టణంలోని యువతను ఉద్యోగ ఉపాధి అవకాశాలలో చైతన్యం కల్పించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు ఉత్సాహవంతులైన వారిని ప్రజా ప్రయోజనాల కోసం ప్రజా నాయకులుగా రాణించాలన్నారు

మన సంస్కృతి సాంప్రదాయాలను మహిళలకు ప్రజలకు ప్రతిబింబించేలా యూత్ అసోసియేషన్ వారు

ఎన్నో ప్రయాసలతో కూడుకున్న ఆర్థికపరమైన సమస్యలను అధిగమిస్తూ తమ శక్తిని యుక్తిని కూడగట్టుకుని చందాలు వసూలు చేసి పదిమంది కడుపు నిండా అన్నం పెడుతూ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు మీరు చేపడుతున్న మంచి కార్యక్రమాలకు మా వంతుగా గంగాభవాని కమిటీకి అన్నివేళలా మేము అండగా ఉంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ గంగాభవాని యూత్ అసోసియేషన్ వారు గాజుల ఆంజనేయులు పిట్టల ఖాదర్ జింకల శివ రమణ ముని రవి విశ్వనాథ్ పిట్టల రమేష్ పిట్టల సురేష్ ప్రకాష్ పిట్టల శివ విశాల్ అంజనేయులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# రేవంత్ రెడ్డికి పాలన చేతకాకనే, కెసిఆర్ పై కక్ష సాధింపుకు దిగుతున్నారు.

### సిరిసిల్ల జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు.
### ఇల్లంతకుంట లో పిసి గోష్ కమిషన్ ప్రతుల దహనం.
### సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం.
### బి ఆర్ ఎస్ నాయకులు, పోలీసుల మధ్య తోపులాట.





**ఇల్లంతకుంట, ( ప్రజాబలం ),** కాళేశ్వరం ప్రాజెక్టు పై సిబిఐ విచారణకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశించినందుకు నిరసనగా మంగళవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు ఆధ్వర్యంలో కాళేశ్వరం కమిషన్ పిసి గోష్ కమిషన్ ప్రతులను దహనం చేయడం జరిగింది. అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిద్ధం వేణు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయలేక కేసీఆర్ పై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చర్యలతో తెలంగాణ ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారని తెలిపారు. కెసిఆర్ పై కక్షతో కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఎన్ని కమిషన్లు వేసిన, సిబిఐ దర్యాప్తు జరిపిన కేసీఆర్ కడిగిన ముత్యం లాంటి వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు హామలు చేయలేక డైవర్షన్ డ్రామాలు చేస్తున్నాడు రేవంత్ రెడ్డి అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల కెసిఆర్ కు పేరు వస్తుందని బురద రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.

సమైక్యాంధ్ర పాలనలో తెలంగాణ రైతులు వలసలు పోతుంటే, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక రైతులు వలసలు పోవద్దని కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి కోటి ఎకరాలకు సాగునీళ్లు ఇచ్చారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

కెసిఆర్ చేసిన తప్పేంటి అని ప్రజలు కాంగ్రెస్ పై దుమ్మెత్తి పోస్తున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సాగు నీళ్లు ఇచ్చిన కేసీఆర్ పై సిపిఐ కేసులు పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచనలు చేయడం సిగ్గు చేటు అన్నారు.

తెలంగాణ ప్రజల్లో ప్రభుత్వానికి వస్తున్న వ్యతిరేకతను డైవర్షన్ చేసే అందుకే సీఎం రేవంత్ రెడ్డి కుటిల రాజకీయాలు చేస్తున్నాడని ఆయన తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి ఉండకుంటే తెలంగాణ రైతాంగం ఇప్పటికి వలసలు పోయే వారని అని తెలిపారు. కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి తెలంగాణ రైతుల బ్రతుకులు మార్చిన అపర భగీరథుడు అన్నారు.

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఆంధ్ర సీఎం చంద్రబాబు కలిసి కేసీఆర్ పై కక్ష సాధింపులకు దిగుతున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, చంద్రబాబు డైరెక్షన్లో పనిచేస్తున్నారని వ్యంగ్యంగా అన్నారు. కెసిఆర్ పై ఈగ వాలిన తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డిని తరిమి కొడతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కేతిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, ఉడతల వెంకన్న, గుడిసెల జితేందర్ గౌడ్, గుండ ముత్తన్న, బిళ్ళవేని పరుశురాం, కమటం రాములు, ఆరే కొమురయ్య, ఎండి సాదుల్, బొల్లం వెంకటేష్, వోల్లాల రవి గౌడ్, ఆకుల శ్రీనివాస్, శ్రావణపల్లి అనిల్ కుమార్, రేగటి రమేష్, ఎంద్రా చందన్, శ్రీధర్, బాబు, పండుకు భాస్కర్, చిలువేరు సంతోష్ రెడ్డి, కూనబోయిన రఘు, బుర్ర బాల కిషన్, వడియాల సురేందర్ రెడ్డి, బొప్ప శ్రీను, కుమార్ యాదవ్, పసుల బాలరాజ్, మూసుకు నరేష్, దయ్యాల మహేష్, సమీర్, కార్తీక్, దమ్మని మధు, కదురు శేఖర్, రాజేశం, బండారి మహేష్, గుంటి మధు, కొట్టే వెంకన్న, కుడుముల నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి, భేంద్రం తిరుపతిరెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ను అప్రతిష్ట పాలు చేస్తే ఊరుకోం.

### వేములవాడ అర్బన్ మాజీ జడ్పిటిసి మేకల రవి, పావని గౌడ్.
### కెసిఆర్ చిత్రపటానికి కాళేశ్వరం నీటితో జలాభిషేకం.









**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో కెసిఆర్ పై బురద జల్లే ప్రయత్నం చేస్తే ఊరుకోమని వేములవాడ అర్బన్ మాజీ జెడ్పిటిసి మేకల రవి అన్నారు. వేములవాడ అర్బన్ మండలం ఆరేపల్లి బ్రిడ్జిపై కెసిఆర్ చిత్రపటంతో నిరసన తెలుపుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మిడ్ మానేరు జలాశయంలోని కాళేశ్వరం నీటితో కేసిఆర్ చిత్రపటానికి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 30 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. రైతులకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టును దెబ్బతీసేలా వ్యాఖ్యానించడం సరైనది కాదని, ప్రాజెక్టులో లోపాలు ఉంటే మరమ్మతులు చేయాలి కానీ రాజకీయ లబ్ధి కోసం దాని వాడుకోవడం సరి అయింది కాదని, కాంగ్రెస్ తీరును ప్రజలు గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పావని గౌడ్, వేములవాడ అర్బన్ సెస్ డైరెక్టర్ రేగులపాటి హరిచరణ్ రావు, మాజీ వైస్ ఎంపీపీ ఆర్ సి రావు తో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో పలు విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఈవో.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** మంగళవారం రోజున వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కార్యనిర్వాహణాధికారి ఎల్. రమాదేవి రాజన్న ఆలయంలోని పలు విభాగాలు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా సెంట్రల్ గోదాం, లడ్డు ప్రసాద కౌంటర్, ప్రధాన బుకింగ్ కౌంటర్, కళ్యాణ కట్ట తో పాటు నూతనంగా ఏర్పాటు చేసిన స్వామివారి నిత్య కళ్యాణం, చండీ హెూమం, సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించే ప్రదేశాలను మరియు ఆలయ పరిశుభ్రతను జాగ్రత్తగా పరిశీలించారు.

గోదాంలోని రికార్డులు, వస్తువులను సమగ్రంగా పరిశీలించిన ఈవో రమాదేవి ఆలయ పరిపాలన సరళత, ఆస్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలను సిబ్బందికి అందించారు. ఈ సందర్భంగా ఈవో రమాదేవి మాట్లాడుతూ ఆలయ సేవలను మరింత సమర్థవంతంగా నిర్వర్తించి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బొట్టు పెట్టు, పది పట్టు.

### వేములవాడ రాజన్న ఆలయంలో సరికొత్త దగ.
### నిత్యం ఇదే తంతు కొనసాగుతున్న అడ్డుకొని ఆలయ అధికారులు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవాలయానికి నిత్యం వేలాది మంది భక్తులు, ఎన్నో వ్యయ ప్రయాసాలు కోర్చుకొని, ముల్లె, ముతా నెత్తిన ఎత్తుకొని రాజన్న ఆలయంలోని పవిత్ర ధర్మగుండంలో కుటుంబ సమేతంగా స్నానాలు ఆచరించి, తడి బట్టలతో కోడె మొక్కు చెల్లించి, అనంతరం మమ్మల్ని, మా కుటుంబాన్ని, మా పాడి పంటలను, సల్లంగా చూడు రాజన్న అని మొక్కుకొని వారి శక్తి కొలది ముడుపులు ఉండిలో వేయడం తరతరాలుగా వస్తున్నా ఆనవాయితీ, ఇలాంటి మహా పుణ్యక్షేత్రంలో చాలామంది స్నానం చేయరు, కనీసం ముఖానికి బొట్టు కూడా పెట్టుకోరు, అలాంటివారు రాజన్న, బద్ది పోచమ్మ, మరియు భీమేశ్వర ఆలయాలకు స్నానమాచరించి భక్తితో స్వామివారికి ముడుపులు చెల్లించటానికి వెళ్తున్న తరుణంలో వారిని ముట్టుకొని వద్దన్న వినకుండా రాజన్న బొట్టు పెడుతూ, ఒక్కొక్క భక్తుని వద్ద నుండి పది రూపాయల చొప్పున బలవంతంగా వసూలు చేస్తున్న, వారిని ఆపే ఆలయ అధికారి లేదు. ఈ విధంగా బొట్టు పెడుతూ, డబ్బులు వసూలు చేసే వ్యక్తులు ఈ మధ్యకాలంలో రాజన్న ఆలయంలో విపరీతంగా పెరిగినారు. ఇటువంటి వారిని కట్టడి చేయవలసిన బాధ్యత ఆలయ అధికారులపై, ఎస్పీఎఫ్ సిబ్బందిపై ఉందని రాజన్న భక్తులు పేర్కొంటున్నారు.

## కాలేశ్వరం పై కాంగ్రెస్ పార్టీ కుట్రలు మానుకోవాలి.

### వేములవాడలో బి ఆర్ ఎస్ శ్రేణుల ధర్నా.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని, అవినీతి జరిగిందని పీసీ గోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన ధర్నా పిలుపుమేరకు వేములవాడ పట్టణ మరియు మండల పార్టీ నాయకులు నిమ్మశెట్టి విజయ్, గోస్కుల రవి ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో ధర్నా, రాస్తారోకో, ర్యాలీ నిర్వహించి పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు.

ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అంటే కాళేశ్వరం ప్రాజెక్టు అని దానిని చిన్నగా చూపి ప్రజల చెవులలో కాంగ్రెస్ నాయకులు పూలు పెడుతున్నారని నిమ్మ శెట్టి విజయ్ అన్నారు. కాళేశ్వరం అంటే మూడు బ్యారేజీలు అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలు అని దానిలో 15 రిజర్వాయర్లు, 21 పంప్ హౌస్ లు, 19 సబ్ స్టేషన్లు, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాళ్ళు, 240 కిలోమీటర్ల టన్నెల్ సొరంగాలు. 540 మీటర్ల ఎత్తు రివర్స్ పంపింగ్ ద్వారా 40 లక్షల ఎకరాలకు గత ఆరు సంవత్సరాలుగా కేసీఆర్ ప్రభుత్వం సాగునీరు అందించింది అన్నారు. ఒకవైపు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అన్నపూర్ణ పంప్ హౌస్ నుండి పక్క నియోజకవర్గ ఎమ్మెల్యే లిఫ్ట్ ఆన్ చేసి మిడ్ మానేరు ద్వారా అనంతగిరి, కొండపోచమ్మ, మల్లన్న సాగర్ ద్వారా హైదరాబాద్కు నీళ్లు తీసుకుపోతూనే, ఇటు వేములవాడ ఎమ్మెల్యే ఫాజుల్ నగర్ రిజర్వాయర్ ద్వారా వేములవాడ నియోజకవర్గంలోని 40000 ఎకరాలకు పంపులను ఆన్ చేస్తూ గతంలో నీళ్లు ఇచ్చారని, ఇప్పుడేమో కాళేశ్వరం కూలింది అని ప్రచారం చేస్తూ ప్రజలను నమ్మిస్తున్నారని విమర్శించారు. ఇకనైనా కాళేశ్వరం పై కుట్ర



చేయడం మానుకోండి, ప్రజలు చైతన్యవంతులు అన్ని గమనిస్తున్నారని అన్నారు. గత ఎన్నికలలో తప్పుడు ప్రచారం, దొంగ హామీలతో అధికారంలోకి ఎలా వచ్చారో నేడు కూడా కాళేశ్వరంలో అవినీతి జరిగిందని కేసీఆర్ పై అవినీతి మచ్చ వేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందాలని కాంగ్రెస్ పార్టీ చూస్తుందని ఆయన మండిపడ్డారు.

కాళేశ్వరంపై సిబిఐకి అప్పజెప్పడం అంటే రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఉన్న స్వయం ప్రతిపత్తి గల ఎసిబి లకు కాకుండా కేంద్రంతో కుమ్మక్కై మోడీ, రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రగా నిమ్మ శెట్టి విజయ్ వర్ణించారు. కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసివేయడంలో భాగమే కుంగిన పిల్లర్లను మరమ్మతు చేయకుండా కూలింది అని కేసీఆర్ పై అవినీతి నెపం వేసి కేసిఆర్ ఆనవాళ్లను చెరిపేయాలని విఫల ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నాడని ఆయన ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం పైన కుట్ర చేస్తున్నదని, తెలంగాణకు వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టు శాశ్వతంగా మూసేసి నదీ జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని, బిజెపి, కాంగ్రెస్ కలిసి చేస్తున్న ఈ కుట్రలను ఎదుర్కోవాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంకు అయిన ఖర్చు 94000 వేల కోట్ల అయితే లక్ష కోట్ల అవినీతి జరిగిందని విష ప్రచారం చేస్తున్నారని నిమ్మశెట్టి విజయ్ అన్నారు. తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదు, తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి, కాళేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే ఇది జరుగుతుందన్నారు. సిబిఐ కి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసివేయడమేనని, నిన్నటిదాకా సిబిఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చారన్నారు. దీని వెనుక ఉన్న శక్తులు వాటి ఉద్దేశాలు ఏమిటో ప్రజలకు తెలియజెప్పాలి అన్నారు. ఇది కచ్చితంగా కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఆడుతున్న నాటకం, చేస్తున్న కుట్ర అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిబిఐకి ఇచ్చిన ఏ ఏజెన్సీకి ఇచ్చిన భయపడేది లేదన్నారు.

కేంద్రంతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ఎదుర్కొంటాం అన్నారు. బెదిరింపులు, కేసులు మా పార్టీకి కొత్త కాదు, తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్ని పోరాటాలైన, త్యాగాలైనా చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో రామతీర్థపు రాజు, మారం కుమార్, సిరిగిరి చందు, జోగిని శంకర్, గోలి మహేష్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, ప్రసాద్ రావు, కొండ కనకయ్య, మహమ్మద్ ఉమర్, వెంకట్ రెడ్డి, అంజద్ పాషా, నరాల దేవేందర్, వాసాల శ్రీనివాస్, సతీష్ రెడ్డి, అనిల్ కుమార్, సందీప్, హసద్, రాకేష్, రఫిక్, చిన్న శ్రీనివాస్, షాహిద్, పులి రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డి డబ్ల్యు ఓ. లక్ష్మీ రాజం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** మంగళవారం రోజున అంగన్వాడి సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా సంక్షేమ అధికారి పీ.లక్ష్మీ రాజం, వేములవాడ రూరల్ మండలంలోని లింగంపల్లి, బొల్లారం, హనుమాజీపేట, మల్లారం, జయవరం గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలను రాజన్న సిరిసిల్ల జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీరాజం ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. అంగన్వాడి కేంద్రాలలో అందించి ఆరోగ్య లక్ష్మీ స్కీం లో పౌష్టికాహారం, గర్భిణీ బాలింతలు, పిల్లలకు అందించే భోజనం నాణ్యతను ఆయన పరిశీలించారు. మరియు అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులను పలకరించి వారి అభివృద్ధి నైపుణ్యాలను పరిశీలించారు. చిన్నారులకు న్యాయమైన ఫ్రీ స్కూల్ విద్యను అందించుటకు అంగన్వాడి టీచర్లుకు పలు సూచనలు చేశారు.

# కెసిఆర్ పైకేసులు పెడితే ఊరుకోం

## మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 2 ( ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా: మర్పల్లి/రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి పై సిబిఐ కేసు నమోదు చేశారని మర్పల్లి మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మధుకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు మర్పల్లి మండల కేంద్రంలో న్యూ బస్టాండ్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు పూర్తిగా కక్ష సాధింపు రాజకీయాలు అని ఆరోపించారుసిబిఐ పేరిట కాళేశ్వరం ప్రాజెక్టును ఈ రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని అన్నారు

తన గురువు చంద్రబాబు నాయుడు మెప్పుకోసం కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిగా మూసివేసి మన గోదావరి జలాలను ఆంధ్ర ప్రాంతానికి తరలించే కుట్ర రేవంత్ రెడ్డి చేస్తున్నారని అన్నారు

కాళేశ్వరం ప్రాజెక్టును బీడు భూమిలో నీళ్ల పారేలా చేసిన అపర భగీరథుడు కేసీఆర్ నిరసనలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు:

- "సీఎం డౌన్ డౌన్" స్లొక న్స్ చెబుతూ
- "వాడెవడు వీడెవ్వడు %-% కేసీఆర్ కి



అడ్డెవడు" నినాదాలు చేస్తూ ర్యాలీ తీశారు

- కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని కుట్రపూరితంగా కేసీఆర్ మీద తప్పుడు ఆరోపణలు చేస్తోందని బిఆర్ఎస్ నాయకులు విమర్శించారు.

ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన కాళేశ్వరం ప్రాజెక్టుపై లేనిపోని కథలు సృష్టించి, కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని అన్నారు.

కాళేశ్వరం ద్వారా లక్షల ఎకరాలకు నీరందించిన ఘనత కేసీఆర్ ది అని కొనియాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం వేసింది పియు ఘోష్ కమిషన్ కాదు %-% పీసీసీ కమిషన్ అని ఎద్దేవా చేశారు.

కేసీఆర్ మీద ఎన్ని ఎంక్వైరీలు పెట్టినా చివరికి న్యాయమే గెలుస్తుంది అని అన్నారు

కెసిఆర్ బి ఆర్ఎస్ పార్టీ లేకుండా చేసి తెలంగాణపై తిరిగి తమ ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు మోడీ చంద్రబాబు నాయుడు కలిసి కుట్రలు పన్నుతున్నారని విమర్శించారుఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బట్టు లలిత రమేష్ మాజీ వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ మాజీ రైతుబంధు అధ్యక్షులు నాయబ్,గౌడ్ మండల యూత్ అధ్యక్షులు మధుకర్ మండల పార్టీ ఉపాధ్యక్షులు బి రాజయ్య దేవర దేశి,అశోక్, కో ఆప్షన్ సోహెల్ షరీఫ్ టౌన్ పార్టీ అధ్యక్షులు గఫార్ పి ఏ సి ఎస్ డైరెక్టర్ యాదయ్య ఏఎంసీ మాజీ డైరెక్టర్ రవి మైనార్టీ అధ్యక్షులు షఫీ మాజీ సర్పంచులు గోపాల్ రెడ్డి జైపాల్ రెడ్డి శేఖర్ పాండు పవన్ మాజీ ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు మల్లేష్ మాజీ ఉపసర్పంచ్ రాజు మొహిజ్ మాజీ వైస్ ఎంపీపీ అంజయ్య గౌడ్ మాజీ ఎంపీటీసీ రవీందర్ వెంకటేశ్ యాదవ్ నాయకులు వికాస్ దీపక్ రింకు బాలేష్ శ్రీనివాస్ రమేష్ రాజుయూనిస్ ఆకాష్ సుభాష్ నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు అని తెలిపారు

# విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం భవిష్యత్తుకు బలమైన పునాది

## ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు సత్యప్రకాష్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 2** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం ) ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.బి.రమేష్ అధ్యక్షతన మంగళవారం వ్యక్తిత్వ వికాసం పై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, గ్రాఫాలజిస్ట్ బొల్లంపల్లి.సత్యప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరై వ్యక్తిత్వ వికాసం అంటే కేవలం మాట్లాడటం కాదు, మన ఆలోచనలు, ప్రవర్తన, లక్ష్యాలపై స్పష్టత కల్గి ఉండటమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వాన్ని మెరుగు పరచడంలో కీలక పాత్ర, పోషిస్తాయని, అదే విధంగా ఉద్యోగ సాధనలో కూడా కీలక పాత్ర వహిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఓదేలుకుమార్, స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ గణేష్, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.రాజేంద్రం, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు లోఖండే. రవిందర్, డాక్టర్ ఎంజాది రవి, అధ్యాపకులు డాక్టర్ శ్యామల, డాక్టర్ మాధవి, ఉమాకిరణ్, రాజ్ కుమార్, కిరణ్ కుమార్, మమత, డాక్టర్ సుష్మ, డాక్టర్ రవిప్రకాష్, సాయి. రమేష్, విద్యార్థులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు



# గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డ్స్ పోస్టర్ ఆవిష్కరించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



**సికింద్రాబాద్ (ప్రజాబలం ప్రతినిధి నరేష్) సెప్టెంబర్ 2** :ఫిల్మ్, టెలివిజన్ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను గుర్తించి సత్కరించడానికి ఎఫ్ టీ పి సి -ఇండియా (ఫిల్మ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా) ప్రతి సంవత్సరం ప్రదానం చేస్తున్న గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డ్స్ 2025 ఈ నెల 19న బేగంపేట కంట్రీ క్లబ్‌లో వైభవంగా జరుగబోతున్నాయి.

ఈ అవార్డుల వేడుకకు సంబంధించిన పోస్టర్‌ను నేడు హైదరాబాద్ హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, "ఇలాంటి అవార్డులు సమాజానికి విశేష కృషి చేసిన వ్యక్తులను ప్రోత్సహించడమే కాకుండా, తదుపరి తరాలకు స్ఫూర్తినిచ్చే వేదికగా నిలుస్తాయి. ఎఫ్ టీ పి సి ఇండియా చేస్తున్న ఈ ప్రయత్నం అభినందనీయం" అని పేర్కొన్నారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎఫ్ టీ పి సి ఇండియా తెలంగాణ మీడియా చైర్మన్ కిరణ్ బెజాడి, మీడియా డైరెక్టర్ మున్నూరు చందు, బృంద సభ్యులు స్మిత, దీపిక, ఉమా మహేశ్వరి పాల్గొన్నారు. అవార్డుల ప్రదానోత్సవానికి సినీ, టెలివిజన్, మీడియా రంగ ప్రముఖులు, సామాజిక రంగంలో విశిష్టమైన సేవలందిస్తున్న పలువురు పాల్గొననున్నారని నిర్వాహకులు తెలిపారు.

ఎఫ్ టీ పి సి ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ అవార్డులు, హెల్త్, ఎడ్యుకేషన్, ఎన్విరాన్మెంట్, సోషియల్ సర్వీస్, బిజినెస్, మీడియా, ఫిల్మ్ %ఁ% టెలివిజన్ వంటి విభాగాల్లో ప్రతిభ కనబరుస్తున్న వ్యక్తులకు ప్రదానం చేయనున్నారు అని తెలిపారు

# మహిళల ఆర్థిక ఎదగడమే లక్ష్యం

## మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 2** మహిళలు ఆర్థికంగా అభివృద్ధే చెందాలని, రాష్ట్ర ప్రభుత్వం కోటి మహిళలను కోటీశ్వరులను చేయాలనే సదుద్దేశంతో మహిళలు ఆర్థిక లావాదేవీలను పెంచుకుంటూ వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని పెంచడానికి మహిళా సంఘాలు ముందుండి నడుస్తున్నాయని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. మంగళవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా పట్టణ సమాఖ్య మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, ఏడిఏంసి మల్లీశ్వరి, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు రాణి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారని, పట్టణ జనాభాలో మహిళలు మహిళ సంఘాలలో ఉన్నారని, వారు సొంత కాళ్లపై నిలవడానికి, వారు ఆర్థికంగా ఎదగడానికి సొంతంగా తీసుకున్న లోన్ లతో కొత్త వ్యాపారం చేసి, ఆర్థికంగా ఎదుగుతున్నారని, మహిళలు తయారు చేస్తున్న వస్తువులకు ఎలాంటి పబ్లిసిటీ లేకపోవడం వల్ల వెనుకబడుతున్నారని, ఇప్పుడు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్ లో మహిళలు తయారు చేసిన వస్తువులు, వారు వాడే వస్తువులను స్వయంగా అడిగి తెలుసుకున్నామని ఆయన తెలిపారు. మహిళ సంఘ సభ్యురాలుగా ఉన్న ప్రతి ఒక్కరు దానిని పబ్లిష్ చేయాలని అయన తెలిపారు. మహిళ సంఘ సభ్యురాలు తీసుకున్న లోన్ ను సద్వినియోగం చేసుకొని, కొత్త వ్యాపారాన్ని ప్రారంభించి, ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అంతకు ముందు 2024-25 ఆర్థిక లావాదేవీలను చదివి వినిపించారు. ముందుగా జీవితాన గెలుపొందిన ప్రార్థన గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజి రెడ్డి, పట్టణ సమాఖ్య కార్యదర్శి మౌనిక, కోశాధికారి గీతా, సి.ఎల్.అర్పిలు జ్యోతి, మంజుల, అర్పిలు, ఓబీలు, సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు



# మహానేతకు ఘన నివాళి



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం సెప్టెంబర్ 2** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పెద్ది కుమార్ మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వైద్యుడిగా సేవలు ప్రారంభించి ఎంతో గొప్ప పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఒక రూపాయికే వైద్యం అందించి పేద ప్రజలకు వైద్యం అందించిన గొప్ప వ్యక్తి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని 1978 లో రాజకీయాల్లో ప్రవేశించి ఎమ్మెల్యేగా, ఎంపీగా, ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట సీతారామచంద్ర స్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు,మార్కెట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి,గూడపు సారంగపాణి,కనుమల్ల సంపత్, ఎక్కేటి సంజీవరెడ్డి,కనుమల్ల రామకృష్ణ, వంగ రామకృష్ణ,పెద్ది శివకుమార్,తదితరులు పాల్గొన్నారు



# రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలు చేయాలి

## దళిత సంఘాల నాయకుడు సంటినోల్ల సంజీవయ్య



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 2 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** దళితులలో ఐక్యతను డాక్టర్ బాబాసాహెబ్ రచించిన రాజ్యాంగం సంపూర్ణంగా, అమలు చేయాలని నేటి రోజు అంటే మంగళవారం నాడు, జరిగిన ఒక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, అందోల్ మండలంలోని అన్ని గ్రామాల దళిత సంఘాల నాయకులతో, సంజీవయ్య మాట్లాడుతూ, బాబాసాహెబ్ రాసిన రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలు చేసి, దళితులకు రిజర్వేషన్ అమలు చేయాలని, ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, రాష్ట్రంలో దళితుల మీద జరుగుతున్న దాడులను, అంబేద్కర్ విగ్రహాలపై దాడులను, అరికట్టడం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని ఆయన కోరారు, అక్టోబర్లో అందోల్ నియోజకవర్గంలో బాబాసాహెబ్ అంబేద్కర్ వాదంపై జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు, బహిరంగ సభను నిర్వహించడం కోసం ఈ సన్నాహ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, కావున నియోజకవర్గంలోని మేధావులు,దళితులు, బీసీలు,మైనార్టీలు, అధిక సంఖ్యలో పాల్గొని ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో, దళిత సంఘాల నాయకులు, పి మొగులయ్య, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ఆందోల్ మల్లేశం, పద్మారావు, బాంధవ్, దుర్గయ్య, కుమార్, నర్సింలు,కృష్ణ,పెండగోపాల్, వీరన్న, రాజు,దిలీప్, కుమార్, తదితరులు పాల్గొన్నారు



# మర్పల్లి వినాయక పూజ నేడే

## తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 2 ( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి/ నేడే మర్పల్లి వినాయక పూజ కార్యక్రమంలో పాల్గొంటున్న వికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ స్వాగతం సుస్వాగతం అని వెల్కమ్ పలుకుతున్న మర్పల్లి మండల నాయకులు యువకులు భజన మండలి భక్తులు పెద్దలు అని తెలిపారు

# మణికొండలో బి.ఆర్.ఎస్ నిరసన కార్యక్రమం



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 2 సెప్టెంబర్ 2025.** 14 సంవత్సరాల నిరంతర పోరాటంతో స్వరాష్ట్రాన్ని సాధించి, తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు ప్రగతి పథంలో ముందుకు సాగించి, గత 2 సంవత్సరాలుగా ధీటైన ప్రధాన ప్రతిపక్షంగా ముఖ్య పాత్ర వహిస్తున్న భారత రాష్ట్ర సమితి నాయకులపై న్యాయ సమ్మతం కాని పి.సి ఘోష్ ఇచ్చిన నివేదిక చెల్లనే చెల్లదని, అట్టి విషయమై స్పందిస్తూ, ప్రతి పక్షాన్నీ నిర్వీర్యం చేయడానికి, అణచి వేయడానికి చేసే ప్రయత్నంగా సి.బి.ఐ ఎంక్వైరీ వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ పార్టీ పెద్దలూ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం రోజున మర్రిచెట్టు కూడలిలో మణికొండ స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ నేతృత్వంలో సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు అందరూ కలసి కట్టుగా చట్ట పరిధిలో పి సి ఘోష్ నివేదిక చెల్లదని, నీటి వనరులను కాపాడుకొంటామని, తెలంగాణ అభివృద్ధికి తోడ్పడతామని తది తర నినాదాలు ఇస్తూ, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలు కుతంత్రాలకు నిరసనగా కార్యక్రమం చేపట్టడం జరిగినది.

# నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందిస్తాం....

## రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 :** ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా జిల్లాలో పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండలం సుందర శాల గ్రామంలో కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వలన నష్టపోయిన పంట పొలాలను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి.ఎ.భాస్కర్,జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ భారీ వర్షాలు, వరదల కారణంగా పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కారణంగా గత 5 సంవత్సరాల నుండి రైతులు పంట నష్టపోతున్నారని, గత సంవత్సరం కూడా పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించడం జరిగిందని తెలిపారు. చెన్నూరు ప్రాంతంలో ప్రాజెక్టు లేని సమయంలో కూడా రైతులు సాధారణం కంటే 70 శాతం అధికంగా పంట దిగుబడి సాధించారని, ఇలాంటి సందర్భంలో ఈ సంవత్సరం పంట నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేసే విధంగా నష్టపరిహారం అందిస్తామని తెలిపారు.సుమారు 200 ఎకరాల మేర పంట నష్టం జరిగినట్లు రైతులు రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకురాగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో స్పష్టమైన నివేదికలు రూపొందించి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిహారం మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు. దుగ్నేపల్లి గ్రామపంచాయతీలోని పెద్దగూడెం,నారాయణపూర్ గ్రామాలలో పర్యటించి ప్రజలకు అందుతున్న ప్రభుత్వ పథకాలు, సౌకర్యాల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను మారుమూల గ్రామాల వరకు అమలు చేస్తుందని తెలిపారు.గ్రామంలో నీటి అవసరాలను తీర్చేందుకు బోర్ వెల్ లు,ఇతర సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచి ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించడం జరుగుతుందని, వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కోటపల్లి మండలం అన్నారం గ్రామంలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు.భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉంటూ అత్యవసర సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. లోతట్టు,వరద ప్రభావితం ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించడం జరిగిందని తెలిపారు.గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వర్షపు నీరు నిలువ ఉండకుండా అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలతో పాటు ప్రజా రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అంతకు ముందు చెన్నూర్ పట్టణంలోని శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో కొలువుదీరిన గణనాథుడికి రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా,సంతోషంగా ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ కు ఆర్థిక సహాయం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముద్దసాని వేణు





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 :** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ గ్రామంలోని సీనియర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దసాని వేణు 15000/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో గ్రామ యంగ్ %ు% డైనిమిక్ లీడర్ ముత్తే వెంకటేష్ గ్రామ సీనియర్ సిటిజెన్ కార్యక్రమం అధ్యక్షులు సేపూరి శంకర్ గౌడ్,ఉప అధ్యక్షుడు మోటాపలుకుల మల్లేష్,గ్రామ సీనియర్ సిటిజెన్ సభ్యులు వారిని శాలువా తో సన్మానం చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సీనియర్ సిటిజెన్ సభ్యులు సాయి రెడ్డి జనార్దన్ రెడ్డి, కారుకూరి బాలయ్య,లచ్చన్న కమ్మరి శంకరయ్య,చింతం లచ్చన్న, కొమురయ్య,ప్రతాప్ రెడ్డి,గుర్రాల నరసయ్య,చిలుకూరి భూమన్న, పీర్ మహమ్మద్,ముద్దసాని రామయ్య, కారుకూరి సాంబయ్య,జూదూరి బాపు,డాక్టర్ సత్తయ్య ఇంకా చాలు మంది సీనియార్ సిటిజెన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల అగ్రి ఎంప్లాయ్ అసోసియేషన్,ఫర్టిలైజర్ అసోసియేషన్ వినాయక మండపం వద్ద హిందూ ఉత్సవ కమిటీ జిల్లా అధ్యక్షుడు చుంచు రాజ్ కిరణ్




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02:** మంచిర్యాల అగ్రి ఎంప్లాయ్ అసియేషన్,ఫర్టిలైజర్ అసోసియేషన్ వినాయక మండపం వద్ద వినాయకుని దర్శించుకున్న మంచిర్యాల జిల్లా హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు చుంచు రాజ్ కిరణ్ మరియు జిల్లా కమిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మంచిర్యాల ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పాలకుర్తి నగేష్,ప్రధాన కార్యదర్శి రేణికుంట్ల శ్రీధర్,మరియు కమిటీ సభ్యులు,జిల్లాలోని ఫర్టిలైజర్ యజమాన్యులు,మంచిర్యాల అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు సదానందం,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ప్రోగ్రాం ఆర్గనైజేషన్ శ్రీధర్ వివిధ కంపెనీ ప్రతినిధిలు,అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు గత కొన్ని సంవత్సరాలుగా వినాయకుడు పెట్టడం జరుగుతుంది.ఎలా పెట్టడం వలన ఎంతో సమయం,శమ ఉంటుంది,కానీ ఆ దేవునికి ఈ చేయడం వల్ల మనకు చాలా మంచి జరుగుతుంది,ఈ సంవత్సరం వారికి విత్తనాలు,ఎరువులు,వల్ల మంచి లాభాలు కలగాలని వారు కోరారు.ఈ కార్యక్రమం లో హిందూ ఉత్సవ కమిటీ జిల్లా నాయకులు, కార్యకర్తలు,వివిధ కంపెని ప్రతినిధులు,జిల్లాలోని ఫర్టిలైజర్ యజమానులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు బీమా కంపెనీకు ధీటుగా జీవిత బీమా రంగంలో ఎల్ఐసీ అగ్రగామి నాంపల్లి శాఖలో ఎల్ఐసీ 69వ వ్యవస్థాపక దినోత్సవ సంబరాలు



**హైద్రాబాద్ సెప్టెంబర్ 2 ప్రజాబలం ప్రతినిధి:** జీవిత బీమా రంగంలో భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్బీసీ) ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందని ఎస్ఐబీసీ నాంపల్లి సిటీ బ్రాంచ్ 3 సీనియర్ బ్రాంచ్ మేనేజర్ (ఎస్ బి.ఎమ్) మహమ్మద్ అబ్దుల్అజీమ్ పేర్కొన్నారు ప్రపంచం ఎదుర్కొన్న విపత్కర పరిస్థితుల్లో కరోనా మహమ్మారికి బలైపోయిన వేలాది మంది పాలసీదారుల కుటుంబాలను ఆర్థికంగా అదుకుని అండగా నిలిచిన చరిత్ర ఒక్క ఎల్బీసీకే దక్కిందని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు ఎస్ఐబిసి ఆఫ్ ఇండియా 69వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను సోమవారం నాంపల్లిలోని సిటీ బ్రాంచ్- 3 కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఎస్బిఎమ్ మహమ్మద్ అబ్దుల్ అజీమ్ జ్యోతిప్రజ్వలనతో వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎల్ఐసీ ఆఫ్ ఇండియా గత 69 సంవత్సరాలుగా నమ్మకమే పునాదిగా జీవితాంతం. జీవితానంతరం కూడా పాలసీదారుల సేవలో.. అనే సిద్ధాంతంతో పాలసీదారులకు మెరుగైన సేవలందిస్తూ వస్తోందని అన్నారు. గత ఇరవై సంవత్సరాలుగా ప్రైవేటు బీమా కంపెనీలతో కూడా పోటీ పడుతూ ప్రతీయేటా అత్యధిక మార్కెట్ షేర్ను సాధిస్తూ తన నెంబర్వన్ స్థానపు ఉనికిని చాటుకుంటూ వస్తోందన్నారు. ఈ సందర్భంగా సీనియర్ అధికారులు, ఉద్యోగులతో పాటు ఉత్తమ ఏజెంట్లను, పాలసీదారులను ఆయన సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ (సేల్స్) శ్రీధర్ లైఫ్ ఇన్స్యూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా డివిజనల్ ప్రతినిధి బేజాడి భాస్కర్, డెవెలప్మెంట్ అధికారులు శ్రీనివాస్ రావు, మమత, అధికారులు తిరుమలకుమారి, సురేష్కుమార్, సుధ, చంద్రశేఖర్రావు, ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ (ఐసిఇయు) సీబీ-3 అధ్యక్షురాలు కె సరిత, కార్యదర్శి పి. ఎన్. దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు ఆర్ కరుణాకర్, కోశాధికారి ఎమ్ బాలరంగయ్య, సుమతి, ఈసీ సభ్యులు బషీరుద్దీనాఖాన్, ఉమెన్స్ సబ్ కమిటీ సభ్యురాలు ఆర్.కవిత, ఉద్యోగులు, పాలసీదారులు తదితరులు పాల్గొన్నారు

# కళలకు వెలుగు దిద్దిన తపశ్రీ చక్రాల లక్ష్మీకాంతం :డి ఎస్ వి శాస్త్రి



**హైదరాబాద్ సెప్టెంబర్ 2 (ప్రజాబలం న్యూస్)** బీసహస్ర చంద్ర నిత్య కృషివరుడు కళలకు వెలుగు దిద్దిన తపశ్రీ చక్రాల లక్ష్మీకాంతం అని ముఖ్యఅతిథి శాస్త్రి అన్నారు. శ్రీ మానస ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత దర్శకులు చక్రాల లక్ష్మీకాంత శర్మ రచించిన శ్రీరామ సుగ్రీవ మైత్రి పౌరాణిక నాటకాన్ని మానస ఆర్ట్ థియేటర్స్ 44వ వార్షికోత్సవ సందర్భంగా శ్రీ త్యాగరాయ గణ సభలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేంద్రీయ విశ్వవిద్యాలయం డీఎస్ వి శాస్త్రి హాజరై చక్రాల లక్ష్మీకాంత శర్మకు జీవన సాఫల్య పురస్కారాన్ని, పౌరాణిక నాటక కళా శిరోమణి బిరుదును ప్రధాన చేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రచన దర్శకత్వంలో నిబద్ధతలో తపస్వేగా రాణిస్తున్న చక్రాల వారి జీవిత జీవితం సార్థకం అని అన్నారు .వెంకట శివ ప్రసాద్, ముదిగొండ విశ్వేశ్వర శర్మ, జొన్నలగడ్డ జగన్మోహన్రావు, మల్లాది భాస్కర్ ,అంబల్ల జనార్ధన్, నేరెళ్ల ,మల్యాలద్రి , కళ్యాణ శ్రీ, ఉమ్మడి సింగ్ రాఘవరావు, నాగచంద్ర శేఖర్ తదితరులు ప్రసంగించారు, ఈ సందర్భంగా చక్రాల లక్ష్మీకాంత శర్మ రచించిన శ్రీరామ సుగ్రీవ మైత్రి నాటక ప్రదర్శన జరిగింది. పప్పుల శ్రీనివాస్ సంగీతాన్ని, పరమేశం ఆహార్యాన్ని అందించారు. కిషోర్ కుమార్(శ్రీరాముడు) దేవసేన( సీత) జీకే పని (ఆంజనేయుడు) రత్నాకర్ (సుగ్రీవుడు) తిరుమలంబి (సూర్పనక) భరద్వాజ్ (మారీచుడు ) జీఎస్ కుమార్ (అగస్త్యుడు) పాత్రలతో నాటకాన్ని రక్తికట్టించారు.మానస ఆర్ట్రఘు శ్రీ, ఆర్గనైజర్ నాగచంద్రశేఖర్, బి రామ్మూర్తి, కోకా భవాని సహాయకారం అందించారు

## ప్రభుత్వ విప్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రాజన్న ఆలయ నూతన ఈవో రమాదేవి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** మంగళవారం రోజున శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడకు కార్యనిర్వాహణాధికారిగా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన ఎల్. రమాదేవి, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు రాజరాజేశ్వర స్వామి కండువా, మరియు లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. నూతనంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ కార్య నిర్వహణ అధికారిగా బాధ్యతలు చేపట్టిన రమాదేవికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆలయ అభివృద్ధి మరియు వివిధ కార్యక్రమాలకు సంబంధించి భక్తుల సౌకర్యాలను మెరుగుపరచడానికి ఇరువురు చర్చించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేపట్టిన ఆలయ విస్తరణ మరియు అభివృద్ధి కార్యక్రమాల పట్ల తన చిత్త శుద్ధి వ్యక్తపరిచారు.

## 5 నెలల ఉచిత ఫౌండేషన్ శిక్షణా ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంగళవారం ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**అదిలాబాద్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** మంగళవారం బీసీ సంక్షేమ శాఖ , బీసీ స్టడి సర్కిల్ ఆద్వర్యం లో గ్రూప్ 1,2,3,4, RRB, SSC, బ్యాంకింగ్ ల పై 5 నెలల ఉచిత ఫౌండేషన్ శిక్షణా ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంగళవారం ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025 సంవత్సరంలో ఫిబ్రవరి నుండి జూన్ వరకు ఆరీఆర్బీ ఎస్ఎస్సీ బ్యాంకింగ్ ఉచిత శిక్షణ 100 మందికి ఇవ్వడం జరిగిందనీ, ఈ నెల సెప్టెంబర్

2025 సంవత్సరంలో గ్రూప్స్ 1,2,3,4 ఆర్ఆర్బి ఎస్ఎస్సి బ్యాంకింగ్ ఐదు నెలల ఉచిత శిక్షణ ఫౌండేషన్ కోర్స్ 100 మంది అభ్యర్థులతో ఈ రోజు నుండి ప్రారంభించడం జరిగినదని, వీరికి ప్రతి నెల 1000 రూపాయల స్టైపెండ్ ఇస్తున్నామని తెలిపారు.

2023 - 24, 2024 - 25 సంవత్సరంలలో దాదాపు 650 మంది శిక్షణ తీసుకోగ 178 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని,

అన్ని పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు మాసపత్రికలు న్యూస్ పేపర్లు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయన్నారు.

లైబ్రరీ , స్టడీ హాల్ ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నిర్వహించడం



జరుగుతుందన్నారు ఈ సందర్భంగా 250 మంది ప్రతిరోజు విద్యనభ్యసిస్తున్నారని, ప్రతిరోజు ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా 10 %ఖవ్ శీ 5జూఎ% రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి అధ్యాపకులు బోధిస్తున్నారని అన్నారు.

.పోటీ పరీక్షలలో ఎలా చదవాలి? ఏ విధంగా ఉద్యోగం సాదించాలి? మొదలైన అంశాలను తెలియజేయడం,

టెలిగ్రామ్ గ్రూప్ ద్వారా 15000 వేల మందికి విద్యా ఉద్యోగ సమాచారం అందించడం , వాట్సాప్ గ్రూప్ ద్వారా 10,000 మందికి విద్య ఉద్యోగ సమాచారం అందించడం, నిపుణులైన అధ్యాపకుల చేత ఉచిత శిక్షణ డైలీ, వారంతపు, పూర్తి పరీక్షలను నిర్వహించడం,

విద్యార్థులకు తమపై తమకు నమ్మకం పట్టుదల క్రమశిక్షణ తీవ్ర తపన కచ్చితంగా ఉద్యోగం సాధించే విధంగా వీలైనాన్ని ఎక్కువగా నమూనా పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు

ఈ ఐదు నెలల ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా శిక్షణా పూర్తి చేసుకొని ఉద్యోగాలు సాధించిన వారిని ఈ సందర్భంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి రాజలింగు, డైరెక్టర్, రిటైర్డ్ ప్రొఫెసర్, విజయబాబు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయమనైనది



**సెప్టెంబర్ 02, 2025- నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి::** -జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డి. భోజన్న, మంగళవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతన డిఈఓ కు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన విద్యాశాఖ అధికారిగా తన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించాలని, జిల్లాలో విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ ను కలిసిన వారిలో డిఈఓ తో పాటు విద్యాశాఖ అధికారులు ఉన్నారు.

## గిరిజనులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సమర్థవంతంగా చేరేలా అధికారులు కృషి చేయాలి

## అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**సెప్టెంబర్ 2, 2025 -నిర్మల్ ప్రజాబలం ప్రతినిది:-** గిరిజనులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సమర్థవంతంగా చేరేలా అధికారులు కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సూచించారు.

మంగళవారం పట్టణంలోని టీఎన్జీవో హాల్ లో ఆధికర్మయోగి పథకం పరిధిలో మూడు రోజులపాటు జరిగే బ్లాక్ మాస్టర్ శిక్షణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి గిరిజన కుటుంబానికి చేరేలా సంక్షేమ పథకాల లబ్ది చేకూరేలా అధికారులు కృషి చేయాలనీ ఆదేశించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు గిరిజనులకు అందినప్పుడే ఆర్థిక, సామాజిక ప్రగతి సాధ్యం




అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అంబాజీ, సిపిఓ జీవరత్నం, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## ఐడిఓసి కార్యాలయంలో వినాయక చవితి వేడుకలు





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యాలయంలో ఏర్పాటు చేసిన శ్రీ వినాయక స్వామి మట్టి విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, అందరికీ వినాయకుని ఆశీస్సులు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం మాట్లాడిన ఆయన పర్యావరణహిత గణేశులనే ప్రతిష్ఠించుకోవాలని, జిల్లా ప్రజల శుభకార్యాలు సదా సఫలమయ్యేలా గణనాయకుడి ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షించారు. గణేశుని దీవెనలతో అన్ని విఘ్నాలు తొలగి ప్రజలు సుఖ శాంతులు, సౌభాగ్యాలతో విరాజిల్లాలని, అభివృద్ధిలో జిల్లా రోల్ మోడల్ గా నిలవాలని ప్రత్యేకంగా పూజలు నిర్వహించినట్లు తెలిపారు.

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, సిపిఓ బాబూరావు, సి సెక్షన్ ఎఓ ఎన్ శ్రీనివాస్, ఈడీఎం శ్రీకాంత్, ఐడిఓసి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చరిత్ర తిరగరాసిన మహానాయకుడు వైయస్సార్

### జూబ్లీహిల్స్ హోటల్ దస్పల్ల కాన్ఫరెన్స్ హాల్లో టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** ఆనాడు యువతరం వైయస్సార్ బాటలో నడిచింది

2004 లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి దోహదపడిన నాయకుడు వైఎస్ఆర్

రైతే రాజు నినాదంతో అతి తక్కువ కాలంలో అద్భుత పథకాలను అందించిన మహానేత

ముఖ్యమంత్రిగా వైయస్సార్ ప్రవేశపెట్టిన పథకాలు పంచభూతాలు ఉన్నంతకాలం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి

వైయస్సార్ ప్రవేశపెట్టినం ఫీజు రీయింబర్స్మెంట్ పేదింటి బిడ్డల పాలిట వరంగా మారింది

ఫీజు రీయింబర్స్మెంట్ పథకంతో పేదింటి బిడ్డలు కార్పొరేట్ కళాశాలలో చదువుకునే అవకాశం లభించింది ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, 108 సేవలు, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి అనేక సంక్షేమ పథకాలు ఆయన విజినరీ నాయకత్వానికి నిదర్శనం పేదవాడి ఇంట్లో దీపం వెలగాలని, విద్యార్థుల కలలు నిజం కావాలని ఆయన కలగన్నారు

వైయస్సార్ లాంటి మహా నాయకుడుతో కలిసి పనిచేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా వైఎస్ఆర్ స్ఫూర్తితో వారి స్టైల్లో రాజకీయం చేసే అవకాశం దక్కిందని చెప్పడానికి గర్విస్తున్నా కొన్ని సందర్భాల్లో సీఎం రేవంత్ రెడ్డి దివంగత రాజశేఖర్ రెడ్డి గారిని గుర్తిస్తారు... మరిపిస్తారు నేడు ప్రజాపాలన లో సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా రెండు లక్షల రుణమాఫీ చేశాం

రైతు భరోసా కింద వేలకోట్లు ఇచ్చి రైతులను ఆదుకున్నాం గత పదేళ్లుగా ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం విద్యా వైద్యానికి పెద్దపీట వేస్తోంది

మహానేత వైఎస్ఆర్ మన మధ్య లేకపోవడం బాధాకరం. ఆయన ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకుపోవడానికి నిరంతరం కృషి చేస్తాం

## బండి సంజయ్ వ్యాఖ్యల పై మల్లు రవి కామెంట్స్




తెలంగాణ రాష్ట్రంలో నక్సలైట్ లు ఉన్నారని అంటున్నాడు
సీఎం రేవంత్ రెడ్డి నక్సలైట్ల సానుభూతి పరుడు జస్టిస్ సుదర్శన్ రెడ్డి ని ప్రోత్సహిస్తున్నాడని బండి సంజయ్ అంటుండు
నక్షలైట్లకు పిలాసపి ఉందని అని రేవంత్ రెడ్డి అన్నారు.. కాంగ్రెస్ కు, బీజేపీ కి ఎలాగైతే ఒక ఫిలాసఫీ ఉందొ అలాగే నక్సలైట్స్ కు ఒక ఫిలాసఫీ ఉంది.
భారత దేశంలో ఉన్న ప్రతి పౌరుడికి అభివృద్ధి ఫలాలు అందాలని నక్సల్స్ పిలాసపిని ముందుకు పెట్టుకున్నారు
అవసరమైతే తుపాకీ ఎక్కుపెట్టాలని నక్సల్స్ అనుకుంటారు.. దీనికి సీఎం రేవంత్ రెడ్డి వ్యతిరేకం .. ఆయన పేద ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందాలనే సిద్ధాంతానికి ఆయన అనుకూలం
అందులో భాగంగానే పేద ప్రజల పిల్లలకు ఆర్థికంగా, సామాజికంగా లాభం జరగాలని ప్రయత్నం చేస్తున్నాడు
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తున్నాడు
ఫిలాసఫీ ఉంది కాబట్టే రాజశేఖర్ రెడ్డి నక్సలైట్లతో చర్చలు జరిపాడు
ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా కులగణన జరగాలని చేస్తుండు
Bjp కి ధనవంతుల పార్టీ అని పేరు ఉంది, బిజినెస్ పార్టీ అని పేరు ఉంది
మనుషులను చంపితే నక్సలిజం పోదు. ఇది బండి సంజయ్ ఆలోచించాలి
ఎక్ట్రీమిజానికి, టెర్రరిజనికి తేడా తెలుసుకోవాలి.
ఛత్తీస్ ఘడ్ లో సల్వాజుడుం వాళ్ళు వాళ్ళను వాళ్లే చంపుకునే వ్యవస్థను సుదర్శన్ రెడ్డి వ్యతిరేకించారు
ప్రజల కోసం ఇచ్చిన స్టేట్మెంట్
14 సార్లు రివ్యూ చేసి అది పర్ఫెక్ట్ జడ్జిమెంట్ అని అందరూ ఒప్పుకున్నారు
బండి సంజయ్, అమిత్ శాలు రేవంత్ రెడ్డిని,సుదర్శన్ రెడ్డిని విమర్శలు చేయడం మానుకోవాలి
మీరు ఎంత విమర్శలు చేస్తే రేవంత్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి లకు అంత మద్దతు వస్తుంది

# ఆర్.పి.ఐ (ఏ)జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా రహమత్ ఖాన్, వెంకటస్వామి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 2:** రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆథవాలే )పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ నూతన అధ్యక్షునిగా మందమర్రి పట్టణంలోని యాపల్ ప్రాంతానికి చెందిన ఎం.డి రహమత్ ఖాన్, ప్రధాన కార్యదర్శిగా కాసిపేట మండలం కోమటి చేనుకు చెందిన దర్శనాల వెంకట స్వామిని నియమిస్తూ ఆర్ పి ఐ (ఏ) పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగపిండి రమేష్ నియామక పత్రాలను వారికీ అందించారు. మంగళవారం మందమర్రి పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగపిండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నాయకత్వం స్థానిక సమస్యలపై పోరాడుతూ ప్రజల పక్షాన ఉండాలని నాయకులకు సూచించారు. జిల్లాలోని ప్రతి మండలంలో గ్రామాల్లో కమిటీలు వేయాలని స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసేందుకు నాయకులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. స్థానిక సమస్యల పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నాయకులకు సూచించారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన ఎం.డి రహమత్ ఖాన్, దర్శనాల వెంకటస్వామి లు మాట్లాడుతూ మాపై



నమ్మకంతో మాకు జిల్లా అధ్యక్ష, కార్యదర్శి పదవులు ఇచ్చినందుకు రాష్ట్ర ఉపాధ్యక్షునికి వారు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నిర్మాణం కోసం గ్రామ మండల నియోజకవర్గ స్థాయి జిల్లా స్థాయిలో శక్తివంచన లేకుండా అహర్నిశలు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రగిరి చక్రపాణి, దుర్గం సతీష్, కన్నూరి కృష్ణ, రాధారపు శంకర్, భారతపు తిరుపతి, ఎం డి యాకూబ్, లక్కాకుల శ్రీనివాస్, పులిపాక శ్రీనివాస్, మామిడిపల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# అన్నదాతలకు సాగు కోసం నీరందించిన అపరాభగీరథుడు వైయస్ఆర్... కాంగ్రెస్ నాయకులు

## సంక్షేమం, అభివృద్ధి పనులతో ప్రజా రంజక పాలనా అందించిన గొప్పపరిపాలనాదక్షుడు వైయస్ఆర్..



**కూకట్పల్లి (ప్రజాబలం) సెప్టెంబర్ 02:** దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని కేపీహెచ్ టెంపుల్ బస్టాప్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి వైయస్ఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైయస్సార్ వర్ధంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన టీపీసీసీ సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన గొప్ప నాయకుడు వైయస్సార్ అని అన్నారు. 108,104 అంబులెన్స్, ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలకు వైద్యాన్ని చేరువ చేశారని కొనియాడారు. రైతులు ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ, ఉచిత కరెంట్ అందించి రైతు బాంధవుడు ఆయారని, విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాల కుటుంబాల్లో విద్య కుసుమాలు విరబూసేలా చేశారని అన్నారు. వైయస్సార్ చూపిన స్ఫూర్తిదాయక మార్గాలోనే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వపాలన కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల జస్వంత్ రావు, మేకల మైకేల్, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, రేష్మా, ఏఎంసివైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్ ఫణింద్ర, అప్పారావు, రంగస్వామి, వనజ, యమున, వాణి, ప్రణతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వైయస్ఆర్ అభిమానులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి..సత్యం శ్రీరంగం

## తల్లిదండ్రులే విశ్వరూపమని తెలియజేసిన ‘ వినాయకుడు..



**కూకట్పల్లి (ప్రజాబలం) సెప్టెంబర్ 02** గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి ఆహ్వానం మేరకు కేపీహెచ్ కాలనీలోని వి యం రంగా యూత్ వినాయక ఉత్సవ కమిటీ అంబటి రాంబాబు ఆహ్వానం మేరకు గౌతమ్ నగర్ లోని గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలని సందర్శించి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. వారిని కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయుల ముఖ్య పండుగలలో వినాయక చవితి ఒకటని తల్లి రక్షణకు ప్రాణమిచ్చి, మాతృ వాక్పరిపాలన కొడుకుగా నిలిచి, తల్లిదండ్రులే విశ్వరూపమని తెలియజేసిన ‘ వినాయకుడు ‘ పూజనీయుడు. వినాయకుని ఆశీస్సులుంటే ప్రతికార్యం విజయవంతం అవుతుందన్నారు. ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, గొట్టిముక్కల జస్వంత్ రావు, మేకల మైకేల్, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, మొయినుద్దీన్, రేష్మా, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్ ఫణింద్ర, అప్పారావు, రంగస్వామి, వనజ, యమున, వాణి, ప్రణతి, శంకర్ నాయక్, జగన్, గురు, శివకుమార్, ప్రశాంత్, నవదీప్, రామ్, నవీన్, కార్తీక్, పరం, శ్రవణ్, నందు, నిఖిల్ స్థానిక నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బస్వాపూర్ మాడల్ పాఠశాల విద్యార్థినుల ఇబ్బందులు అద్వానంగా పాఠశాల పట్టించుకోని అధికారులు విద్యార్థులు విష జ్వరాల పాలయ్యే అవకాశం



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 02 ( ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** పుల్కల్ మండల కేంద్రం పరిధిలోని బస్వాపూర్ శివారులో గల, తెలంగాణ మోడల్ స్కూల్, కాలేజీ ఆవరణ అంతా అపరిశుభ్రంగా దర్శనమిస్తుంది, ఇదంతా మురికి నీరు ఏమిటని సిబ్బందిని ప్రశ్నిస్తే, అది వర్షం నీరు అంటూ సమాధానం ఇస్తున్నారు, ఎక్కడైనా వర్షం నీరు ఆకుపచ్చ రంగులో నిల్వ ఉంటుందా అంటే దానికి సమాధానం చెప్పలేక దాటవేశారు, మోడల్ పాఠశాలకు సంబంధించిన హాస్టల్లో 150 మంది విద్యార్థులు చౌటకూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలకు సంబంధించి, మరో వంద మందికి పైగా విద్యార్థినిలు ఇక్కడ ఉంటున్నారు, వారికి సరిపడా వసతి గదులు ఉన్న, వ్యక్తిగత అవసరాలు తీర్చుకోవడానికి, మరుగుదొడ్లు,టాయిలెట్స్, లేకపోవడం వల్ల, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, మోడల్ హాస్టల్ భవనంకు ఆనుకొని ఉన్న, సెప్టిక్ ట్యాంక్ గోడ కూలిపోవడంతో, మురికి నీరు చేరి అందులో నిల్వ ఉంటుంది, ఫలితంగా దోమలు అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉంది, హాస్టల్ సిబ్బంది కానీ పాఠశాల సిబ్బంది కూడా దోమల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోలేకపోతున్నారు, నిజంగానే సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ



ఆధ్వర్యంలో, ముందస్తు ప్రణాళికలు రూపొందించి చర్యలు చేపట్టారు, కానీ అవి ఇక్కడ కనిపించడం లేదు, మోడల్ పాఠశాల తో పాటు, హాస్టల్ పరిసర ప్రాంతంలో ఎక్కడ చూసినా, మురికి నీరు నిల్వ ఉండడం దర్శనమిస్తుంది, పైగా బాత్రూంలో నుంచి వచ్చే నీరు, బహిరంగ ప్రదేశాలలో పారడంతో, కలరా, టైఫాయిడ్,వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది, విష జ్వరాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో, దాని పక్కనే సింగూర్ గురుకుల పాఠశాలలో 150, మంది విద్యార్థులు అస్వస్థకు గురై న విషయం తెలిసిందే, అదే పరిస్థితి మోడల్ స్కూల్ అండ్ హాస్టల్లో ఎక్కడికి అక్కడ మురికి నీరు నిల్వ ఉండడంతో, అలాంటి పరిస్థితి వస్తే, విద్యార్థులు ఏమి చేయాలో తెలియని పరిస్థితి, ఇప్పటికైనా పాఠశాలతో పాటు హాస్టల్ పరిసర ప్రాంతంలో, నిల్వ ఉన్న మురికి నీటితో పాటు లీకేజ్ అయిన డ్రైనేజీ పైపులకు మరమ్మతులు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.....

# తెగిన చెరువు కట్టను పరిశీలిస్తున్న ఆర్డీవో



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 2 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** అందోల్ నియోజకవర్గం పరిధిలో గల అల్లాదుర్గం మండల కేంద్రంలో బట్టికుంట చెరువు కట్ట ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, నిండుకుండలా మారి చెరువు కట్ట తెగిపోవడంతో అటుగా సాగవుతున్న పంటలు నీటిపాలయ్యాయి , దాంతో పాటు బీటీ రోడ్డు తెగిపోయిన విషయం పాఠకులకు విదితమే అల్లాదుర్గం బట్టికుంట చెరువు కట్ట తెగిపోయిన విషయం తెలుసుకున్న మెదక్ ఆర్డీవో రమాదేవి, తెగిన చెరువు కట్టను పరిశీలించి, కట్ట మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు, చెరువు కట్ట మరమ్మతులకు ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బలరాం, నాయకులు బేతాయ, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు....


## వేపాకు సారంపై వ్యవసాయ విద్యార్థుల ప్రదర్శన.



**ఇల్లంతకుంట, ( ప్రజాబలం ),** మంగళవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం కందికట్కూరు గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే వ్యవసాయ కళాశాల కరీంనగర్ కు చెందిన విద్యార్థులు వేపాకు సారం తయారీపై అద్భుతమైన ప్రదర్శన నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు తాజా వేపాకులను నీటిలో రాత్రంతా ముంచి, తరువాత దాన్ని వడకట్టి, రెండు రోజులపాటు పాకేలా ఉంచి, అందులో సబ్బు ద్రావణాన్ని కలిపి పత్తి మరియు వరి పొలాల్లో పిచికారి చేసే విధానాన్ని విద్యార్థులు ప్రదర్శించారు. సబ్బు ద్రావణం ఇది బాగా కలిసేలా చేసే సర్ఫ క్టైంట్ గా పనిచేస్తుంది. ఈ వేపాకు సారం బయో ఫెస్టిసైడ్ జైవ కీటక ఎరువుగా పనిచేస్తుంది. దీనిలోని ఆజాడిరాక్టిన్ అనే పదార్థం, పురుగుల అభివృద్ధిని అడ్డుకుంటుంది. ఇది యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు కలిగి ఉంది. ఈ ప్రదర్శనలో విద్యార్థులు నాగ శృతి, హాప్రజ్, స్నేహిత సంతోషి, ఆకాంక్ష, శరణ్య, సాయి ప్రియ, రైతు జంగిటి గంగయ్య, రాచకొండ రాకేష్, జంగిటి అజయ్ పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత రోడ్లపై పాలకులకు పట్టింపు లేదు. అభివృద్ధి పట్టణాలకే పరిమితమా పల్లెలను పట్టించుకోరా



**బోయినపల్లి, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం దేశాయిపల్లి గ్రామం నుండి విలాసాగర్ గ్రామం వెళ్లే మట్టి రహదారిని పాలకులు పూర్తిగా నిర్లక్ష్యానికి వదిలేశారు.

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన నుంచి ఇప్పటివరకు కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం గానీ, ప్రస్తుతమున్న కాంగ్రెస్ ప్రభుత్వంగాని గ్రామీణ ప్రాంత రోడ్లపై దృష్టి పెట్టకపోవడం వలన గ్రామీణ ప్రాంత రైతాంగానికి, సామాన్య ప్రజానీకానికి శాపంగా మారింది.

ప్రభుత్వాలు ప్రతి అసెంబ్లీ సమావేశంలో బడ్జెట్ సందర్భంలో గ్రామీణ ప్రాంత రోడ్ల కొరకు వేలకోట్ల రూపాయలు కేటాయిస్తుందని చెప్తున్నా అది అంకెల బడ్జెట్ గానే కనిపిస్తుంది తప్ప క్షేత్రస్థాయిలో, గ్రామీణ ప్రాంత రోడ్లను నిర్మాణం చేపట్టడంలో ఆచరణలో ఎక్కడ కనబడడం లేదు. పల్లె సీమలే దేశానికి పట్టు కొమ్మలని చెప్పుకుంటున్న ఈ పాలకులు మరి స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు కావస్తున్నా కూడా మారుమూల గ్రామీణ ప్రాంత రోడ్లు ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. ఇప్పటికైనా పాలకులు ఒకరి మీద ఒకరు అబద్రత రాజకీయాలు మానుకొని, విమర్శలు మానుకొని అభివృద్ధిపై దృష్టి పెట్టి దేశాయి పల్లె నుండి విలాసాగర్ గ్రామానికి వెళ్లే మట్టి రోడ్డును మెటల్ రోడ్డుగా నిర్మాణం చేపట్టి ప్రజల కష్టాలు తీర్చాలని పత్రికా ముఖంగా మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com